


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com
ఆదివారం | 25 ఫిబ్రవరి 2024 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 122
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - శిశిర ఋతువు, మాఘ మాసం బ పాడ్యమి రా.7.16, పుబ్బ రా.12.20 వ్యర్జం ఉ.6.36 నుంచి 8.22 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు, దుర్ముహూర్తం సా.4.26 నుంచి 5.12 వరకు

## నేడు మంగళగిరి ఎయిమ్స్

# జాతికి అంకితం

● వర్చువల్‌గా ఆరంభించనున్న ప్రధాని మోడీ ● విశాఖలో నిర్మించిన ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌తో పాటు, మొబైల్ ఫుడ్ ల్యాబ్‌లు ప్రారంభోత్సవం ● మరింత మెరుగైన సేవలు అందిస్తామన్న ఎయిమ్స్ డైరెక్టర్

రాష్ట్ర విభజన చట్టంలో భాగంగా ఏపీ కి కేటాయించిన ప్రతిష్టాత్మకమైన అఖిల భారత వైద్య విద్యా సంస్థ ఎయిమ్స్ ప్రారంభానికి సర్వం సిద్ధమైంది. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ఈ ఆధునిక వైద్య దేవాలయాన్ని రేపు ప్రధాని నరేంద్రమోదీ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించనున్నారు.
మంగళగిరితోపాటు రాజ్ కోట, భటిండా, రాయబరేలి, కల్యాణి ఎయిమ్స్ ను సైతం మోదీ జాతికి అంకితం చేయనున్నారు.


6 లో

## 5 రాష్ట్రాల్లో ఆప్-కాంగ్రెస్ సీట్ డీల్...

# బీజేపీకి చెక్ పెట్టేనా?


6 లో

● ఆప్ నాలుగు స్థానాల్లో పోటీ ● కాంగ్రెస్ మూడు స్థానాల్లో పోటీ ● హర్యానా (కురు క్షేత్ర)లో ఒక స్థానానికి పోటీ ● గుజరాత్‌లో (భరూచ్, భావనగర్) రెండు స్థానాల్లో ఆప్ పోటీ ● ఇరు పార్టీల మధ్య కుదిరిన సయోధ్య

## పోటెత్తిన జనం-హోరెత్తిన వనం


3 లో

● వన ప్రవేశం చేసిన సమ్మక్క
● కన్నెపల్లికి చేరిన సారలమ్మ
● పూనుగొండ్లకు పగిడిద్దరాజు
● కొండాయికి గోవింద రాజులు
● ముగిసిన మేడారం జాతర

## గురుకులాలను విలీన ప్రతిపాదన ఆపాలి


3 లో

● బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో చర్చలు ● ఎస్సీ/ఎస్టీ/బీసీ గురుకులాలను విలీనం చేయాలనే ప్రతిపాదన ఆపాలి ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

## మూడేళ్లు సర్వీసు దాటిన అధికారులపై ఈసీ బదిలీ వేటు

● అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఈసీఐ సంచలన నిర్ణయం ● ఎన్నికల నిబంధనల్లో భాగంగా నిర్ణయమని ప్రకటన ● పోస్టింగ్‌లు ఒకే పార్లమెంటు పరిధిలో ఉండకూడదని ఆదేశాలు

6 లో

# ధరణికి మోక్షం


3 లో

● పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం
● ధరణి కమిటీ చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకోండి
● అవసరమైన విధి విధానాలను రూపొందించాలని దిశా నిర్దేశం
● ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ ● ధరణిపై సీఎం సమీక్ష

## 24 సీట్లతో యుద్ధం

# చేస్తావా పవన్?


● పవన్ అభిమానులను చూస్తే జాలేస్తోంది ● ఆ 24 కూడా బాబే డిసైడ్ చేస్తాడేమో ● ఈమాత్రానికి జన సేన పార్టీ ఎందుకు ● టీడీపీ ఉపాధ్యక్ష పదవి తీసుకుంటే పోలా ● తానెక్కడ పోటీ చేస్తాడో కూడా చెప్పుకోలేని దుస్థితిలో పవన్ ● టీడీపీకి పవన్ కల్యాణ్ మద్దతా? ● వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి


2 లో

## 99 మందితో టీడీపీ అభ్యర్థుల తొలి జాబితా

# 24 చోట్ల జనసేన పోటీ

● తొలి జాబితా విడుదలలో భాగంగా 94 మంది టీడీపీ అభ్యర్థులను ప్రకటించిన చంద్రబాబు ● జనసేన పోటీ చేసే 24 సీట్లకు గాను 5 చోట్ల అభ్యర్థులను ప్రకటించిన పవన్ కళ్యాణ్ ● టీడీపీ-జనసేన మధ్య ఓట్ల బదిలీ జరగాలి ● రాష్ట్ర భవిష్యత్తు కోసమే టీడీపీ-జనసేన కలిసి పోటీ: నారా చంద్రబాబు నాయుడు ● నేడు చారిత్రాత్మకరోజు...మంచి ప్రయత్నంలో తొలి అడుగు ● బీజేపీ కలిసి వస్తే తగిన నిర్ణయం తీసుకుంటాం ●ఎక్కువ స్థానాలు తీసుకుని ప్రయోగం చేయలేం: పవన్ కళ్యాణ్


2 లో

అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశామని, విద్యావంతులకు, యువతకు ప్రాధా న్యం ఇచ్చామని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## మంగళగిరిలో

# ఖాళీ అవుతున్న వైసిపి


2 లో

● లోకేష్ సమక్షంలో పెద్దఎత్తున టిడిపిలోకి చేరికలు ● కండువా కప్పి ఆహ్వానించిన యువనేత లోకేష్ ● వైసిపికి షాకిచ్చిన సిమ్స్ భరత్ రెడ్డి దంపతులు ● అనుచరులతో లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిక

## సిద్ధం సభలకు అనూహ్య

# ప్రజాదరణ


7 లో

● రెట్టింపు ఉత్సాహంతో పార్టీ నేతలు, కార్యకర్తలు ● అద్దంకి వద్ద పచ్చికలగుడిపాడు సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు,అభిమానులు హాజరు ● అద్దంకి సిద్ధం సభను విజయవతం చేస్తాం ● మీడియా సమావేశంలో రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి

## మూడోసారి

# ప్రధాని మోడీయే


3 లో

● ప్రపంచంలో అతి శక్తివంతమైన నాయకుడు మన ప్రధాని
● బాల రాముడు విగ్రహ ప్రతిష్ఠతో పెరిగిన గౌరవం
● తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేసింది
● చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం ఖాయం
● బిజెపి శాసనసభ పక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి

# సంఘ అభ్యున్నతికి కృషి చేయండి

● ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు
● ఏపి జెఏసి అమరావతి యన్‌టిఆర్ జిల్లా చైర్మన్‌గా బత్తిన రామకృష్ణ



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఇప్పటి వరకూ ఏపీ జేఏసీ అమరావతి యన్ టి ఆర్ జిల్లా చైర్మన్ గా ఉన్న డి. ఈశ్వర్ రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నిక కావడంతో ఖాళీ అయిన ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ పదవి, వైస్ చైర్మన్ గా ఉన్న కె. రమాదేవి పదోన్నతి పై వేరే జిల్లా కు బదిలీపై వెళ్లడంతో ఖాళీ అయిన వైస్ చైర్మన్ పదవి, ఖాళీగా ఉన్న రెండు వైస్ చైర్మన్ పదవులను కో ఆప్షన్ ద్వారా ఎన్నుకునేందుకు విజయ వాడ రెవిన్యూ భవన్ లో శనివారం ఏపీ జేఏసీ అమరావతి ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యవర్గ సమావేశములో బత్తిన రామకృష్ణ ఏపీ జేఏసీ అమరావతి, ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ గా సి హెచ్ కోటేశ్వరి వైస్ చైర్మన్ 1 గా, యం. శ్యాం సురేంద్ర వైస్ చైర్మన్ - 4 గా, టి. రాజేష్ వైస్ చైర్మన్ - 5 గా కో ఆప్షన్ ద్వారా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు హాజరై నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు శుభాకాంక్షలు తెలువుతూ సంఘ అభ్యున్నతికి, సంఘానికి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ జేఏసీ అమరావతి ఎన్టీఆర్ జిల్లా అసోసియేట్ చైర్మన్ డి. శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ వై శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# 99 మందితో టీడీపీ-జనసేన అభ్యర్థుల తొలి జాబితా

## పొత్తులో భాగంగా 24 చోట్ల పోటీ చేయనున్న జనసేన

● తొలి జాబితా విడుదలలో భాగంగా 94 మంది టీడీపీ అభ్యర్థులను ప్రకటించిన చంద్రబాబు ● జనసేన పోటీ చేసే 24 సీట్లకు గాను 5 చోట్ల అభ్యర్థులను ప్రకటించిన పవన్ కళ్యాణ్ ● టీడీపీ జాబితాలో 23 మంది కొత్తవారికి అవకాశం-సామాజిక న్యాయానికి పెద్దపీట ● 1.3 కోట్ల మంది నుంచి అభిప్రాయాలు సేకరించి అభ్యర్థుల ఎంపిక ● రాష్ట్ర భవిష్యత్తు కోసమే టీడీపీ-జనసేన కలిసి పోటీ : నారా చంద్రబాబు నాయుడు ● నేడు చారిత్రాత్మకరోజు... మంచి ప్రయత్నంలో తొలి అడుగు ● బీజేపీ కలిసి వస్తే తగిన నిర్ణయం తీసుకుంటాం ●ఎక్కువ స్థానాలు తీసుకుని ప్రయోగం చేయలేం : పవన్ కళ్యాణ్ ● రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకునే 24 సీట్లలో పోటీ ● టీడీపీ-జనసేన మధ్య ఓట్ల బదిలీ జరగాలి ● త్వరలో మిగిలిన స్థానాల్లో అభ్యర్థులను ప్రకటిస్తామన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశామని, విద్యావంతులకు, యువతకు ప్రాధాన్యం ఇచ్చామని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మహిళలకు అవకాశం కల్పించడంతో పాటు ప్రజల మధ్యే ఉండి ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కునే వారిని అభ్యర్థులుగా ప్రకటించామని వివరించారు. టీడీపీ-జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థుల తొలి జాబితాను టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కలిసి శనివారం ప్రకటించారు. 94 సీట్లలో టీడీపీ అభ్యర్థులను తొలి జాబితాలో ప్రకటించారు. జనసేన పోటీ చేసే 24 స్థానాల్లో ఐదుగురు అభ్యర్థులను పవన్ కళ్యాణ్ ప్రకటించారు. అభ్యర్థుల ప్రకటన అనంతరం ఇద్దరు నేతలు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ....రాష్ట్ర భవిష్యత్తు కోసం టీడీపీ-జనసేన కలిసి పోటీ చేస్తున్నాయి. వ్యక్తులు, పార్టీ ప్రయోజన కోసం టీడీపీ-జనసేన కలవ లేదు. 5 కోట్లమంది ప్రజల ప్రయోజనాల కోసం టీడీపీ-జనసేన కలిసి పనిచేయాలని నిర్ణయించాయి. నేడు రాష్ట్రానికి చారిత్రాత్మక రోజు. మంచి ప్రయత్నానికి ఇది తొలి అడుగు. విభజన వల్ల రాష్ట్రం నష్ట పోయింది. నష్టపోయిన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టడానికి ప్రయత్నిం చాం. రాష్ట్రం విడిపోవడం వల్ల ఏపీకి జరిగిన నష్టం కంటే జగన్ సీఎం అయ్యాక ఎక్కువ నష్టం. రాష్ట్రాన్ని అన్ని విధాలా కోలుకోలేని దెబ్బ తీశారు. ఇది నాకు, పవన్ కళ్యాణ్ కు జరిగిన నష్టం కాదు..5 కోట్ల ప్రజలకు జరిగిన నష్టం. ఏపీ బ్రాండ్ ను పూర్తిగా దెబ్బతీశారు. ఒక వ్యక్తి బయటకు వచ్చి అన్యాయం జరిగిందని చెప్పుకోలేని పరిస్థితి రాష్ట్రంలో ఉంది. ప్రతి ఒక్కరినీ అవమానించారు. ఈ అవమానాలు ప్రజలు, కార్యకర్తలు, మేము కూడా భరించాం. పవన్ ఒక మంచి ఉద్దేశ్యంతో వెళ్తే ఇప్పటం గ్రామ ఘటన నుండి విశాఖలో రోడ్ షోను కూడా అడ్డుకున్నారు.

**టీడీపీ-జనసేన శ్రేణులు క్షేత్రస్థాయిలో సహకరించుకోవాలి :** టీడీపీ-జనసేన శ్రేణులు క్షేత్రస్థాయిలోనూ మనస్ఫూర్తిగా సహకరించుకుని ముందుకు నడవాలి. అధికారంలోకి రాగానే జగన్ ప్రజావేదిక విధ్వంసం చేశారు...కనీసం శిథిలాలు కూడా తొలగించలేదు. జగన్ ప్రవర్తన ఎలా ఉండబోతోందో అదొక ఉదాహరణగా చూపించారు. రాష్ట్రాన్ని జగన్ నుండి విముక్తి చేయడానికి రాష్ట్ర భవిష్యత్తు కోసం మేం పని చేస్తాం. జనసేన నుండి మంచి అభ్యర్థులను పవన్ ప్రకటించారు..మేము కూడా సమర్థులను ప్రకటించాం. అభ్యర్థుల ఎంపికపై నా రాజకీయ జీవితంలో చేయనంత ఎక్సర్ సైజ్ చేశా. దాదావు 1.30 కోట్ల మంది అభిప్రాయాలు తీసుకున్నాం. ప్రజలు, కార్యకర్తల నమ్మకాన్ని, అభిప్రాయాన్ని తీసుకున్నాం. అన్ని కోణాల్లో విశ్లేషించాకే అభ్యర్థులను ఎంపిక చేశాం. ప్రజల మధ్య ఉండే వారిని, ప్రజల ఆమోదం పొందేవారిని, సమర్థవంతంగా ఎన్నికలు ఎదుర్కొనే వారిని అభ్యర్థులుగా ప్రకటించాం.

**23 మంది కొత్త అభ్యర్థులకు అవకాశం :** టీడీపీ-జనసేన ఉమ్మడి తొలి జాబితాలో 99 మంది అభ్యర్థులను ఎంపిక చేశాం. ఇందులో టీడీపీ నుండి 94 మందిని ప్రకటించాం. టీడీపీ జాబితాలో మొదటిసారి పోటీ చేసేవారికి 23 మందికి అవకాశం కల్పించాం. డాక్టర్లు, ఐఏఎస్, గ్రాడ్యుయేట్లకు అవకాశం ఇచ్చాం. కానీ వైసీపీ నేతలు ఎర్రచందనం స్మగ్లర్లు, రౌడీలు, గూండాలను అభ్యర్థులుగా పెట్టారు. ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండే వారినే టీడీపీ-జనసేన అభ్యర్థులుగా ప్రకటించాం. వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉంది..భయం కూడా ఉంది. మీడియాపైనా దాడులు చేశారు. కానీ ప్రతిఘటించలేని స్థితిలో మీడియా ప్రతినిధులు ఉన్నారు. మనోధైర్యాన్ని కూడా మీడియా ప్రతినిధులు కోల్పోయారు. రాష్ట్రంలో కార్యనిర్వాహక, శాసన, న్యాయ, ఫోర్త్ ఎస్టేట్ ను నిర్వీర్యం చేసే విధంగా ఈ ప్రభుత్వం ప్రవర్తించింది. ఒక ఐఏఎస్ అధికారి కూడా మాట్లాడే పరిస్థితి లేదు. జీవో తెచ్చి మీడియాను నియంత్రించే ప్రయత్నం చేశారు. ప్రజాధనంతో కక్ష తీర్చుకోవడానికి న్యాయవ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు. ఒక్కో అడ్వకేట్ కు కోట్లలో ప్రజాధనం ఖర్చు చేస్తున్నారు. ఈసారి జరిగే ఎన్నికలు అత్యంత కీలకమైనవి.

**టీడీపీ-జనసేన అభ్యర్థులను ప్రజలు గెలిపించాలి :** రాగద్వేషాలకు అతీతంగా టీడీపీ-జనసేన శ్రేణులు పనిచేసి ప్రజల్లో బలమైన నమ్మకం కలిగించాలి. టీడీపీ-జనసేన పొత్తు ప్రకటించిన రోజే మనం గెలిచాం..ఆనాడే వైసీపీ కాడిపడేసింది. కానీ రౌడీయిజం, దొంగఓట్లు చేర్చి గెలవాలని చూస్తున్నారు. అవినీతి డబ్బులతో ఓట్లు కొనే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యం..ఒక వ్యక్తికి అధికారం శాశ్వతం కాదు. ప్రజాస్వామ్యానికి ముప్పు వచ్చింది...దాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిది. మా దగ్గర డబ్బులు లేకపోవచ్చు...కానీ ప్రజాబలం ఉంది. విలువలతో కూడిన రాజకీయాలు చేశాం. ప్రజలే ముందుకు వచ్చి టీడీపీ-జనసేన అభ్యర్థులను గెలిపించుకోవాలి. 5 కోట్లమంది ప్రజలు ఒకపక్క...రౌడీయిజం, అక్రమ సొమ్ము, ధనబలం, పెత్తందారులు ఉన్న వైసీపీ మరోపక్క ఉంది. మాఘపౌర్ణమి లాంటి శుభ దినాన టీడీపీజనసేన అభ్యర్థులను ప్రకటించాం. రాష్ట్రానికి మంచి జరుగుతుందని ఆశిస్తున్నాం. రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం కలిసి వెళ్లాలని నిర్ణయించాం. ఈ సీట్ల విషయంలో చాలాసార్లు చర్చలు జరిపాం. 24 అసెంబ్లీ, 3 పార్లమెంటు సీట్లలో జనసేన పోటీ చేస్తుంది. మిగిలిన సీట్లలో తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తుంది. బీజేపీ కూడా కలిసి వస్తే తగిన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటాం అని చంద్రబాబు నాయుడు వివరించారు.

**రాష్ట్రాన్ని దారిలోపెట్టడమే లక్ష్యం :** పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఎక్కువ స్థానాలు తీసుకుని ప్రయోగం చేసేకంటే తక్కువ స్థానాలు తీసుకుని రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడేలా ముందుకెళ్తున్నాం. రాష్ట్రాన్ని దారిలోపెట్టడమే లక్ష్యం. పార్టీ, వ్యక్తి ప్రయోజనాలు దాటి రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకున్నాం. 2019 నుండి మనం అరాచకపాలనలో నలుగుతున్నాం. ఇలాంటి సమయంలో బాధ్యతతో ఆలోచించాం. కొందరు 45 కావాలి..75 కావాలన్నారు...వారితో అప్పుడే చెప్పా...2019లో 10 స్థానాలన్నా గెలిచి ఉంటే నేడు ఎక్కువ స్థానాలు అడగడానికి అవకాశం ఉండేది. అందుకే తక్కువ స్థానాల్లో గట్టి పోటీ ఇవ్వాలని 24 స్థానాల్లో పోటీ చేస్తున్నాం. జనసేనకు కేటాయించిన 24 స్థానాలే కనబడుతున్నాయి. కానీ 3 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేస్తే 21 స్థానాలు జనసేనలో భాగమవుతాయి. పార్లమెంట్ స్థానాల పరిధిని కలుపుకుంటే 40 స్థానాల్లో పోటీ చేస్తున్నట్లే లెక్క. టీడీపీ-జనసేన పొత్తు బలంగా ఉండాలని బీజేపీని దృష్టిలో పెట్టుకున్నాం. నాయకులందరూ వ్యక్తి ప్రయోజనాలు పక్కనబెట్టి రాష్ట్ర ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లాలి. ప్రభుత్వం స్థాపించగానే త్యాగాలు చేసిన వారికి ప్రతిభను బట్టి ప్రతిఫలం భవిష్యత్తులో ఉంటుంది. జనసైనికులు, వీరమహిళలు మన ఓటు టీడీపీకి ఓటు వెళ్లడం ఎంత ముఖ్యముఖ్యమో...టీడీపీ ఓటు జనసేనకు వెళ్లడమూ అంతే ముఖ్యం. తప్పకుండా టీడీపీకి జనసేన ఓటు బదిలీ అవ్వాలి. రాష్ట్రం అద్భుతంగా ఉంటుంది. పొరపత్యాలు రాకూడదు. వైసీపీ పన్నాగాలు సృష్టిస్తే కలిసికట్టుగా ఎదుర్కొంటాం. ఆయన సిద్ధం అంటున్నాడు...మేము యుద్ధం చేస్తాం. మనం గెలుస్తున్నాం...మన ప్రభుత్వం రాబోతుందని పవన్ కళ్యాణ్ ధీమా వ్యక్తం చేశారు.

# మంగళగిరిలో ఖాళీ అవుతున్న వైసిపి

● లోకేష్ సమక్షంలో పెద్దఎత్తున టిడిపిలోకి చేరికలు ● కండువా కప్పి ఆహ్వానించిన యువనేత లోకేష్ ● వైసిపికి షాకిచ్చిన సిమ్స్ భరత్ రెడ్డి దంపతులు ● అనుచరులతో లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిక



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : మంగళగిరి నియోజకవర్గంలో వైసిపికి రోజుకో షాక్ తగులుతోంది. ఎన్నికల సమయానికి ఎవరు ఆ పార్టీలో ఉంటారో, ఎవరు వెళ్లిపోతారో తెలియని పరిస్థితి నెలకొంది. వైసీపీ మునిగిపోతున్న నావ అని గమనించిన పలువురు ప్రముఖులు ఆ రాజీనామా చేసి టీడీపీలో చేరుతున్నారు. తాజాగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 180 కుటుంబాలు శనివారం యువనేత లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఉండవల్లిలోని చంద్రబాబునాయుడు నివాసంలో లోకేష్ పార్టీలోకి కొత్తగా వచ్చిన వారిని సాదరంగా కండువాకప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ మంగళగిరి అభివృ‌ఎద్ధి కోసం తమ వెంట వస్తున్న నేతలను అభినందించారు. పార్టీలోకి వచ్చిన వారిని ఇప్పటికే పనిచేస్తున్న నేతలు కలుపుకొని ముందుకుసాగాలని సూచించారు. తాడేపల్లి పట్టణానికి చెందిన పల్లెపోగు అరుణ్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు, చింకా శ్రీనివాస్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు, 11వ వార్డుకు చెందిన 30 కుటుంబాలు, మంగళగిరి పట్టణానికి చెందిన అవ్వారు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 50 కుటుంబాలు, చిర్రావూరుకు చెందిన రెడ్డి విజయ్, మేడూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 30 కుటుంబాలు పార్టీలో చేరాయి. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపికి షాకిచ్చిన సిమ్స్ భరత్ రెడ్డి దంపతులు : అధికార వైసీపీకి గుంటూరు జిల్లాలో భారీ షాక్ తగిలింది. గుంటూరుకు చెందిన సిమ్స్ విద్యాసంస్థల డైరెక్టర్ భీమనాథం భరత్ రెడ్డి, కరస్పాండెంట్ శిరీష శనివారం యువనేత నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఉండవల్లిలోని నివాసంలో భరత్ రెడ్డి, ఆయన సతీమణి శిరీషలకు లోకేష్ పసువుకండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైసిపి, కాంగ్రెస్ పార్టీల్లో వివిధ పదవుల్లో ఉన్న వారి అనుచరులు కూడా యువనేత సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనుచరులు శంకర్ రెడ్డి, సిద్ధార్థ, అరవింద్, షోయబ్, దినేష్ రెడ్డి, నవీన్ రెడ్డి, హరీష్ రెడ్డి, మన్సూర్, మన్సూర్ గయాజ్, బేగ్, కృ‌ఎష్ణ, బుజ్జి. వెంకటేశ్వరరావు, నరేష్, వెంకటేశ్వరరావు, బాలయ్య, సుబ్బారావుతో పాటు పలువురు పార్టీలో చేరారు. వీరిని లోకేష్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భరత్ రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్రంలో టీడీపీ ఘనవిజయం సాధించడం తథ్యమని అన్నారు. టీడీపీ అభ్యర్థుల తొలి జాబితా అద్భుతంగా ఉందని, టీడీపీ విజయానికి శక్తివంచన లేకుండా పని చేస్తామని భరత్ రెడ్డి తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రం అభివృ‌ఎద్ధి దిశగా పయనించాలంటే విజనరీ లీడర్ చంద్రబాబుతోనే సాధ్యమని పేర్కొన్నారు.

# 24 సీట్లతో యుద్ధం చేస్తావా పవన్ ?

● పవన్ అభిమానులను చూస్తే జాలేస్తోంది ● ఆ 24 కూడా బాబే డిసైడ్ చేస్తాడేమో ● ఈమాత్రానికి జన సేన పార్టీ ఎందుకు ● టీడీపీ ఉపాధ్యక్ష పదవి తీసుకుంటే పోలా ● తానెక్కడ పోటీ చేస్తాడో కూడా చెప్పుకోలేని దుస్థితిలో పవన్ ● టీడీపీకి పవన్ కల్యాణ్ మద్దతా? ● వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : జనసేన అధినేత పవన్ కల్యాణ్ను చూస్తే జాలేస్తోందని వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృ‌ఎష్ణారెడ్డి. జనసేన అభ్యర్థులను కూడా చంద్రబాబు డిసైడ్ చేస్తారా?. అలాగే, ఎన్నికల్లో చంద్రబాబు పడేసే సీట్లు తీసుకునే స్థితికి పవన్ దిగజారిపోయారన్నారు. టీడీపీ-జనసేన కూటమి అభ్యర్థుల తొలి జాబితాపై సజ్జల స్పందించారు. ఈ క్రమంలో సజ్జల మీడియాతో మాట్లాడుతూ పొలిటికల్ పార్టీ నడిపే లక్షణాలు పవన్కు లేవు. అత్యంత దయనీయ స్థితిలో పవన్ ఉన్నారు. జనసేన అభ్యర్థులను కూడా చంద్రబాబు డిసైడ్ చేస్తారా?. సొంతంగా బలం లేదని పవన్ ఒప్పుకుంటున్నారు. పవన్ కంటే ఆయన అభిమానులను చూస్తే జాలేస్తోంది. చంద్రబాబుకు ఎందుకు సపోర్టు చేస్తున్నాడో పవన్ చెప్పలేకపోతున్నాడు. తాను పోటీ చేసే స్థానంపైన కూడా పవన్కు క్లారిటీ లేదని సజ్జల విమర్శించారు.

**ఆ 24 కూడా బాబే ఇస్తాడేమో :** పవన్ కల్యాణ్ వందకు 100 శాతం తెలుగుదేశం పార్టీకి అనుబంధంగా నడుస్తున్నారనేది మరోసారి తేటతెల్లమైంది. వాళ్లు ఎన్ని జిమ్మిక్కులు చేసినా 87 శాతం జగన్ సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయి. రాష్ట్రంలో అన్ని సీట్లు గెలుచుకుంటూ కుప్పంలో కూడా విజయం వైపు మేం అడుగులు వేస్తున్నాం. ఒక రాజకీయ పార్టీగా పేరు పెట్టుకుని, తన సామాజిక వర్గాన్ని, అభిమానుల్ని ఇలా మోసం చేయడం దారుణం. ఆయనపై జాలి కంటే ఆయన్ను అభిమానించే వారిని చూస్తే జాలి కలుగుతుంది. అసలు ఒక పార్టీలా కూడా వ్యవహరించలేని పరిస్థితి పవన్ కళ్యాణ్ది. జనసేన ఎన్ని సీట్లలో పోటీ చేస్తుందో కూడా చంద్రబాబే చెప్తున్నారు. 24 సీట్లు ఇస్తామని చెప్పారు. ఆ 24 మందిలో కూడా అంతా చంద్రబాబు పెట్టే అభ్యర్థులే ఉంటారు. బహుశా బీజేపీకి కూడా ఆ 24లోనే ఇస్తాడేమో కూడా తెలియదు. చంద్రబాబు ఓ పక్క బీజేపీతో పొత్తు పెట్టుకోవాలని ఆత్రం పడటం, మరో వైవు పవన్ కల్యాణ్ను పూర్తిగా మింగేశాడు. పవన్ కల్యాణ్ సొంత పార్టీని వదిలేసి టీడీపీ ఉపాధ్యక్షుడో, రాష్ట్ర అధ్యక్షుడో తీసుకుని ఉంటే సరిపోయేది అనిపిస్తోంది. అలా చేస్తే చంద్రబాబును నమ్మి పవన్ కల్యాణ్ వెనుకున్న ఓట్లు రావేమోనని జనసేనను అలానే పెట్టి ఈ డ్రామా అడుతున్నారన్నారు.

**24 సీట్లతో పవన్ కల్యాణ్ ఎవరి మీద యుద్ధం చేస్తాడు :** 24 మందిని పెట్టుకుని పవన్ కల్యాణ్ ఎవరి మీద యుద్ధం చేస్తాడు.? ఆ 24 మంది అభ్యర్థులు ఎవరో తెలియకుండా ఆయన ఎవరిపై యుద్ధం చేస్తాడు?. నువ్వు యుద్ధం అనడానికి 175 నియోజకవర్గాల్లో నీ మనుషులు ఎవరైనా ఉన్నారా?. ఈ 24 స్థానాలకైనా పవన్ కల్యాణ్ అభ్యర్థులను ప్రకటన చేయగలుగుతున్నాడా?. కేవలం పవన్ కల్యాణ్ చంద్రబాబు పలికిస్తున్న చిలకపలుకులు పలుకుతున్నాడు. రాష్ట్రంలో ఏదో ఘోరాలు జరిగిపోతున్నాయని వాళ్ల మీడియా ఆ చిలకపలుకులు రాసుకోడానికి తప్ప దేనికీ పనికిరాదన్నారు.

**తానెక్కడ పోటీ చేస్తాడో కూడా చెప్పుకోలేని దుస్థితి పవన్ది :** అసలు పవన్ కల్యాణ్ తాను ఎక్కడ పోటీ చేస్తాడో కూడా చెప్పుకోలేని పరిస్థితి. చంద్రబాబు కుప్పం అయినా తన సీటు తాను ఎనౌన్స్ చేసుకున్నాడు. ఇతను అయితే తన సీటు తాను కూడా ప్రకటించుకునే పరిస్థితి లేదు. ఇప్పుడు ప్రకటించిన జనసేన 5 సీట్లు మినహా మిగిలిన సీట్లన్నీ చంద్రబాబే డిసైడ్ చేయాలి. ఒక రాజకీయ పార్టీకి విశ్వసనీయత కలిగిన నాయకుడు ఉంటే ఆ పార్టీ నిర్మాణం ఎలా ఉంటుందో జగన్ని చూసి నేర్చుకోవచ్చు. ఒక రాజకీయ పార్టీ ఎలా ఉండాలో జగన్మోహన్రెడ్డి చూపిస్తుంటే ఒక రాజకీయ పార్టీ ఇంత దరిద్రంగా ఉంటుందా అనేది చూడాలంటే పవన్ కల్యాణ్ పార్టీను చూస్తే సరిపోతుంది. వారి పార్టీ నిర్మాణం, నియోజకవర్గాల్లో ఇంఛార్జిలను పెట్టుకునే ప్రయత్నం, కింది స్థాయి కమిటీలు కూడా వేయలేని దుస్థితి. వలం జనసేన పార్టీ పేరు, గాజు గ్లాసు గుర్తు మాత్రం పెట్టుకుని తిరుగుతున్నాడు. ఇక ఆలోచించుకోవాల్సింది పవన్పై ఆశలు పెట్టుకున్న వారు వారికి వారు ఆలోచించుకుని రియలైజ్ కావాలన్నారు.

**ఎత్తిపోయిన టీడీపీకి పవన్ మద్దతా..? :** 175 మంది అభ్యర్థులను ప్రకటించుకోలేని దుస్థితి చంద్రబాబుది. జనసేనకు 24 స్థానాలు ఇవ్వడం, ఆ 24 మంది కూడా ఎవరో చెప్పలేని దుస్థితి వారికి ఉంది. బీజేపీతో కూడా పొత్తుకుదిరితే తన అభ్యర్థులనే పంపిస్తాడామో?. మాస్టర్ ప్లానింగ్ అంతా చంద్రబాబే చేస్తాడు. బీజేపీతో పొత్తు అర్జంటుగా పెట్టుకోవాలనే ఉద్దేశం, కాంగ్రెస్కు ఫైనాన్స్ చేయించి పరోక్షంగా వైఎస్సార్సీపీ ఓట్లు చీల్చాలని చూస్తున్నాడు. జగన్ కి ఉన్న పాజిటివిటీని కొద్దిగైనా తగ్గించాలని చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నాడు. రాష్ట్రానికి ఇది చేయగలనని కానీ, 201419 మధ్య ఇది చేశానని చెప్పుకోలేని దౌర్భాగ్యం చంద్రబాబుది. అలాంటి ఎత్తిపోయిన కేసుకు మద్దతుగా పవన్ వెళ్లడం ఆయన బలహీనత, దరిద్రం అన్నారు.

**బీజేపీతో పొత్తు కోసం దింవుడు కల్లం ఆశ :** బీజేపీతో పొత్తు పెట్టుకోవాలని ఆత్రంపడుతున్నారు. నిన్న చార్టర్ ఫ్లైట్ ..ఇదిగో పొత్తు అన్నారు. పవన్ కల్యాణ్ వెళ్తున్నాడన్నారు. పొత్తు పెట్టుకుంటారో లేదో అది వారి నిర్ణయం. కానీ పొత్తు పెట్టుకోడానికి వెంపర్లాడుతూ తద్వారా ఓట్లు పొందాలని చూస్తున్నాడు. సకల శక్తులు కూడగట్టుకుని మమ్మల్ని ఢీకొట్టాలని చూస్తున్నారు. దింవుడుకల్లం ఆశలా ప్రయత్నం చేస్తున్నారు. బీజేపీలో ఉన్న ఈయన ఏజెంట్ల ద్వారా ప్రయత్నాలు చేస్తున్నారు. రౌడీలు ఎవరో, ప్రజల సంక్షేమాన్ని అందించేంది ఎవరో ప్రజలకు తెలుసు. జనం గొర్రెల్లా నమ్ముతారు అనుకుని ఏదైనా మాట్లాడతాడు. కానీ ప్రజలు వారి పరిపాలన చూశారు. జగన్ పరిపాలన కూడా చూశారు. మాకు వస్తున్న సంకేతాల ప్రకారం ప్రజలు జగన్‌ని గతం కంటే అధిక స్థానాలు ఇచ్చి గెలిపించబోతున్నారని స్పష్టం చేశారు.

# సంక్షేమం...అభివృద్ధికి ప్రాధాన్యత

● తణుకు నియోజకవర్గ అభివృద్ధికి రూ. 3300కోట్లు
● సంక్షేమం, అభివృద్ధి రావాలంటే సీఎంగా మళ్ళీ జగనే రావాలి
● రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు



తణుకు, సూర్య బ్యూరో ప్రతినిధి : కులం, మతం, ప్రాంత భేదాల్లేకుండా అందరికీ సంక్షేమం, అన్ని ప్రాంతాల్లోను అభివృ‌ఎద్ధి జరగాలంటే మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలుపించుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారులు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పిలువునిచ్చారు. తణుకు మునిసిపాలిటీ పరిధిలో ఇటీవల పూర్తిచేసిన సీసీరోడ్లు, ఎస్సీ, యాదవ సంఘ కమ్యూనిటీ హాల్సు, డ్రెయినేజీల అభివృ‌ఎద్ధి పనులను శనివారం మంత్రి కారుమూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తణుకు నియోజవర్గాన్ని గతంలో తానే అభివృ‌ఎద్ధి చేశానని, ఇప్పుడు మరలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో అభివృ‌ఎద్ధి పనులు పూర్తిచేసినట్లు స్పష్టం చేశారు. 14వ వార్షిక నిధులు, గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిధులు కలిపి సుమారుగా రూ.3 కోట్లు పనులను ప్రారంభించామని, నియోజకవర్గంలో తమ ప్రభుత్వం ఏర్పడిన 4ఏళ్ల తొమ్మిది మాసాల్లో ఇప్పటివరకు రూ.3,300 కోట్లుతో సంక్షేమ, అభివృ‌ఎద్ధి అందించిన ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. జగన్ ప్రభుత్వం ప్రజాసౌకర్యార్థం ఖర్చుచేసిన ప్రతి రూపాయికి లెక్క ఉందని, వివిధ పథకాల రూపంలో అంతా పారదర్శకంగానే మహిళల బ్యాంకు ఖాతాలకే చేరిందని అన్నారు. ముఖ్యంగా ఇరగవరం రోడ్డులో రూ. 75 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాలు భవనాన్ని నిర్మాణం చేసి ప్రారంభించామని, ప్రస్తుతం పైఅంతస్తు భవనం కూడా నిర్మాణంలో ఉందని రూ. 2కోట్లు మునిసిపల్ నిధులు వెచ్చించినట్లు చెప్పారు. రూ. 75 లక్షల మునిసిపల్ నిధులతో యాదవ సంఘ కమ్యూనిటీ హాలును కూడా ప్రారంభించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉంటేనే అవినీతికి తావులేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాలు, అభివృ‌ఎద్ధి జరుగుతుందనే విషయాన్ని ప్రజలంతా గుర్తుంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు. వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, ఏఎంసీ చైర్మన్ సత్తా కృ‌ఎష్ణవేణి, వైసీపీ నాయకులు మారిశెట్టి శివశంకర్, పట్టణ మహిళాధ్యక్షురాలు నూకల కనకదుర్గ, సప్పా బలరామకృ‌ఎష్ణ, డీజే అమూల్యారావు, కొత్తపల్లి రామచంద్రావు, గెద్దాడ శ్రీకాంత్, సామంతుల అప్పారావు, గుబ్బల సూర్యచంద్రరావు, గారపాటి సత్యనారాయణ, పోట్ల సురేష్, కుడుపూడి చంద్రరావు, బొల్లాడ శ్రీ నివాస్. వై. రామకృ‌ఎష్ణ. యడ్లపల్లి సురేంద్ర, ఎస్వీ జాకబ్బాబు, కర్రి గంగా ధర అప్పారావు, పొడుగు రామాచారి, వన్నెంరెడ్డి మురళికృ‌ఎష్ణ, షేక్ సలీం, గోడి నాగబాబు, షేక్ బాజీ, డోలా సింహాద్రి పాల్గొన్నారు.

# మొదటి జాబితాలోనే ఎస్సీలకు అగ్ర తాంబూలం

## టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలుగుదేశం జాతీయ పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు తొలి జాబితాలో ఎస్సీ వర్గానికి సముచిత ప్రాతినిధ్యం కల్పించారని టీడీపీ పొలిట్బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. మొదటి జాబితాలోనే 20 సీట్లు ఎస్సీలైన మాల, మాదిగలకు కేటాయించడం చరిత్రాత్మకం అని, ఇది ప్రతీ దళితుడు గర్వంగా చెప్పుకోవాల్సిన విషయమన్నారు. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలకు చెందిన పార్టీ అని మరోసారి రుజువయ్యిందని, జగన్ రెడ్డి గత ఐదేళ్లుగా ఎస్సీలను అణిచివేశారని విమర్శించారు. జగన్ రెడ్డి ఎస్సీలను కేవలం ఓటు బ్యాంక్గా ఉపయోగించుకుంటూ వారికి రావాల్సిన రాజ్యాంగబద్ధ హక్కులను కాలరాస్తున్నారని, తన స్వార్థపూరిత ప్రయోజనాల కోసం దళితులను బలిపెడుతున్నాడని ఆరోపించారు. జగన్ చేసే దళిత వ్యతిరేక చర్యలపై, అక్రమాలపై పోరాడేందుకు రాబోయే ఎన్నికల్లో దళితులంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# తుది జాబితాతో వైసీపీ మైండ్ బ్లాంక్ తప్పదు



ఆమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీ-జనసేన 118 స్థానాలు ఒకేసారి ప్రకటించిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. అంతా సాఫీగా జరిగిందని, వైసీపీ లాగా కుదుపులేమీ లేవని, 80 సీట్లు ప్రకటించడానికే వైసీపీ కల్లోలమైందన్నారు. అనేక మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు వైసీపీ నుంచి జారిపోవడంతో జగన్ ఫ్రస్టేషన్ లో ఉన్నారన్నారు. టీడీపీ-జనసేన అభ్యర్థుల ప్రకటనతో వైసీపీ అగ్రనేతలకు ప్యాంట్లు తడిశాయని, దీంతో సజ్జల తెరమీదకు వచ్చి అవాకులు చవాకులు పేలారన్నారు. పవన్ కల్యాణ్ సీటు ప్రకటించలేదన్న సజ్జల జగన్ రెడ్డి ఏ సీటు నుంచి పోటీ చేస్తారో ఇంకా ఎందుకు ప్రకటించలేదో ముందు చెప్పాలన్నారు. మా పొత్తులు, మా సీట్ల గురించి ఓవర్ గా రియాక్ట్ అవుతున్నారంటే మీరు భయపడుతున్నట్టే కదా? అన్నారు. ఎగిరెగిరి పడుతున్న అంబటి రాంబాబుకు అసలు సీటు ఉందో లేదో చెప్పాలి. ఆయన సీటుకే గ్యారెంటీ లేదు. మళ్లీ టీడీపీ-జనసేన పొత్తుపై మాట్లాడతారా? జగన్ ను నమ్మి ఎక్కువ నోరు పారేసుకోకండి. తాను చేసిన తప్పులకు బదిలీలు అని ఇప్పటికే 77 మందిని బలి చేశారు. మళ్లీ మళ్లీ మారుస్తారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ-జనసేన ఘనవిజయం సాధించి జగన్ దోపిడీ పాలనకు, ప్రజా పీడనకు స్వస్తి పలకడం ఖాయమని స్పష్టం చేశారు.

# 2024 ఎన్నికల్లో మా మద్దతు టీడీపీకే

## మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫారూఖ్ షుబ్లీ



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి: చంద్రబాబు పాలనలో ఎక్కడా ముస్లింల ఆత్మగౌరవానికి భంగం కలగలేదని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫారూఖ్ షుబ్లీ అన్నారు. శనివారం మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముస్లింలు, మైనార్టీ వర్గాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాయి. ముస్లింలపై జరుగుతున్న దాడులు, మైనార్టీల అభివృ‌ఎద్ధిపై నాయకులు చర్చించారు. 2024 ఎన్నికల్లో టీడీపీకు సహరించాలని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఫరూక్ షిబ్లి మాట్లాడుతూ సెక్యూలర్కు మారు పేరు చంద్రబాబు అని చెప్పారు. గత 5 ఏళ్లలో టీడీపీ, బీజేపీతో పొత్తులో ఉన్నా కూడా ముస్లింల అభివృ‌ఎద్ధిని ఎక్కడా విస్మరించలేదన్నారు. తాము బీజేపీతో లేమని అంటునే ముఖ్యమంత్రి జగన్ అంతర్గతంగా ఆ పార్టీకు మోకరిల్లుతున్నారని విమర్శించారు. వైసీపీ పాలనలో ఏపీ వ్యాప్తంగా ఇప్పటి వరకు ముస్లింలపై 107 దాడులు జరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు చేస్తున్న దాడులను తాము ప్రశ్నిస్తుంటే అక్రమ కేసులు పెడుతున్నారని విరుచుకుపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్ఆర్సీ, సీఏఏ బిల్లులకు చంద్రబాబు వ్యతిరేకంగా గళం విప్పాలని కోరారు. తమ హక్కుల సాధన, అభివృ‌ఎద్ధి కోసమే టీడీపీకు మద్దతు ఇస్తున్నామని ఫారూఖ్ షుబ్లీ స్పష్టం చేశారు.



# అంబేద్కర్ స్ఫూర్తి ఈశ్వరీబాయి కీర్తి

**వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: సమకాలీన రాజకీయ సేవా ప్రస్థానంలో ఈశ్వరీ బాయిది ప్రత్యేకమైన ముద్ర అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తనదైన శైలిలో రాజకీయాల్లో రాణిస్తూ ఎంతోమందికి ఆదర్శప్రాయంగా నిలిచారని చెప్పారు. ఆమె ఆశయాల సాధన మనందరి ముందు ఉన్న తక్షణ కర్తవ్యమని పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్లో జరిగిన ఈశ్వరీబాయి వర్ధంతి సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ రోజుల్లోనే అంబేద్కర్ స్ఫూర్తిగా రాజకీయాల్లో ఈశ్వరీబాయి తనదైన ముద్ర వేశారు. రాజకీయాల్లో రాణిస్తూనే గీతారెడ్డి ని డాక్టర్ చదివించారు. ప్రతీ వ్యవస్థలో విజయం వెనకాల ఒక మహిళ ఉన్నట్లు, గీతక్క ప్రతీ విజయంలో డాక్టర్ సహకారం ఉంది. ఈ కార్యక్రమానికి హాజరు కావడం నేను బాధ్యతగా భావించా. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా గీతారెడ్డి క్రియాశీలకంగా పనిచేశారు. ఆరోగ్య సమస్యలను పక్కనపెట్టి పార్టీ కార్యక్రమాల్లో యాక్టివ్ గా పనిచేశారు. అందుకే గీతక్క ఇంచార్జిగా ఉన్న నల్లగొండ జిల్లాలో అత్యధిక సీట్లు గెలిచాం. గీతక్క లాంటి వారు మంత్రివర్గంలో లేకపోవడం ఒక లోటు. మంచికి, చెడుకు ఎప్పటికీ మాకు అండగా ఉండే అక్క గీతక్క. ఏ అవకాశం ఉన్నా వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందిఅని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర రెవిన్యూ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు కూడా పాల్గొన్నారు.

# ధరణికి మోక్షం

**● పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం ● ధరణి కమిటీ చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకోండి ● అవసరమైన విధి విధానాలను రూపొందించాలని దిశా నిర్దేశం ● ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ ● ధరణిపై సి.ఎం. సమీక్ష**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. మార్చి మొదటి వారంలోనే అన్ని మండల తహసీల్దార్ ఆఫీసుల్లో వీటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని చెప్పారు. ధరణి కమిటీ చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన విధి విధానాలను రూపొందించాలని రెవిన్యూ శాఖను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ధరణిలో 2.45 లక్షల పెండింగ్ కేసులున్నాయి. మొదటి విడతగా వీటిని వెంటనే పరిష్కరించేందుకు ఏమేం మార్గాలున్నాయని ముఖ్యమంత్రి అధికారులతో చర్చించారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే వీటిని పరిష్కరించేందుకు అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని, మార్చి మొదటి వారంలోనే అందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. శనివారం సచివాలయంలో ధరణి కమిటీతో .రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ధరణి కమిటీ సభ్యులు ఎం. కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ రేమండ్ పీటర్, అడ్వకేట్ సునీల్, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ కలెక్టర్ బి.మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శేషాద్రి, సీసీఎల్ఏ అధికారి లచ్చిరెడ్డి, ఉన్నతాధికారులు సమావేశంలో ఉన్నారు. 2020లో అమల్లోకి వచ్చిన ఆర్వో ఆర్ చట్టంలోనే లోపాలున్నాయని ధరణి కమిటీ ముఖ్యమంత్రికి నివేదించింది. అప్పుడు కేవలం మూడు నెలల్లో హడావుడిగా చేపట్టిన భూ సమగ్ర సర్వేతోనే కొత్త చిక్కులు వచ్చాయని చెప్పారు. ఆ రికార్డులనే ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకోవటంతో భూముల సమస్యలు, భూముల రికార్డుల వివాదాలు ఎక్కువయ్యాయని అన్నారు. దీంతో లక్షలాది సమస్యలు ఉత్పన్నమయ్యాయని, కనీసం పేర్లలో చిన్న అక్షర దోషాలున్నా సరిదిద్దుకునేందుకు జిల్లా కలెక్టర్ దాకా వెళ్లాల్సి వస్తుందని వివరించారు. దాదాపు 35 మాడ్యుల్స్ ద్వారా ధరణి డేటాలో ఉన్న తప్పులను సవరించుకునేందుకు రెవిన్యూ శాఖ అవకాశం ఇచ్చిందని, కానీ ఏ మాడ్యుల్లో దేనికి దరఖాస్తు చేసుకోవాలనే అవగాహన లేకపోవటంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని కమిటీ సీఎం దృష్టికి తీసుకెళ్లింది. లక్షలాది దరఖాస్తులు ఇప్పటికే తిరస్కరణకు గురయ్యాయని, ఒక్కో తప్పును సవరించుకోవాలంటే వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉండటం రైతులకు భారంగా మారిందని తెలిపారు.

అటు రిజిస్ట్రేషన్ల శాఖ, ఇటు రెవిన్యూ శాఖల మధ్య సమన్వయం లోపంతో నిషేధిత జాబితాలో ఉన్న భూముల క్రయ విక్రయాలు కూడా జరుగుతున్నాయని చర్చ జరిగింది. ధరణి డేటాను వ్యవసాయ శాఖ ప్రామాణికంగా తీసుకొని రైతు బంధు ఖాతాలో జమ చేయటంతో ఇప్పటికే కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగమైందని చర్చ జరిగింది. ఇప్పుడున్న ధరణి లోపాలను సవరించాలంటే చట్ట సవరణ చేయటం లేదా కొత్త ఆర్ వో ఆర్ చట్టం చేయటం తప్ప గత్యంతరం లేదని కమిటీ సభ్యులు ముఖ్యమంత్రికి నివేదించారు. కమిటీ ఇచ్చే తుది నివేదిక ఆధారంగా శాశ్వత పరిష్కారానికి నిర్ణయం తీసుకుందామని సీఎం చెప్పారు. సమస్యలను మరింత లోతుగా అధ్యయనం చేయాలని, ఎలాంటి భూవివాదాలు, కొత్త చిక్కులు లేకుండా భూముల రికార్డుల ప్రక్షాళన చేపట్టాల్సిన అవసరముందని సీఎం అన్నారు. భూముల రికార్డులపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలతో ఇప్పుడున్న లోపాలకు చెక్ పెట్టడంతో పాటు కొత్త సమస్యలు రాకుండా ఉండాలని సీఎం కమిటీ సభ్యులను అప్రమత్తం చేశారు. కమిటీ ఇచ్చే తుది నివేదిక ఆధారంగా శాశ్వత పరిష్కారానికి నిర్ణయం తీసుకుందామని చెప్పారు. అప్పటివరకు తక్షణం పరిష్కరించాల్సిన సమస్యలపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు.

# అమృత్ భారత్ స్టేషన్ పథకం

**● దేశవ్యాప్తంగా పలు రైల్వే స్టేషన్ల అభివృద్ధి**
**● రేవంత్ రెడ్డికి నరేంద్రమోడీ గుడ్ న్యూస్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా పలు రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోన్న విషయం తెలిసిందే. అత్యాధునిక సౌకర్యాల కల్పనతో ప్రయాణికులకు మధుంమైన అనుభూతులను పంచాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం ఈ పథకం కింద హైదరాబాద్ నగరంలోని కొన్ని రైల్వేస్టేషన్ల రూపురేఖలు మారిపోనున్నాయి. మలక్పేట్, ఉప్పుగూడ, మల్కాజిగిరి, హైటెక్సిటీ, హఫీజ్పేట్, హైదరాబాద్ రైల్వేస్టేషన్లలో ఇప్పటికే పనులు జరుగుతున్నాయి. తాజాగా ఈ జాబితాలో బేగంపేట రైల్వేస్టేషన్ కూడా చేరింది.బేగంపేట రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.26.55 కోట్లు కేటాయించారు. ప్రతిరోజు 16,648మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. దీన్ని విమానాశ్రయం తరహాలో అభివృద్ధి చేయనున్నారు.

హైదరాబాద్ రైల్వే స్టేషన్కు రూ.309 కోట్లు కేటాయించగా, ఎంఎంటీఎస్ స్టేషన్లకు రూ.144.06 కోట్లు కేటాయించారు. అమృత్ భారత్ కింద ఈ స్టేషన్లలో అత్యాధునిక మరుగుదొడ్లు, 12 మీటర్ల వెడల్పు ర్యాంపుతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి, 2 లిఫ్టులు, ఎస్కలేటర్లు, ప్లాట్ఫామ్ మొత్తానికి షెడ్డు వేయడం, స్టేషన్ బయట పచ్చదనం, నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ నిర్దేశాలకు అనుగుణంగా మురుగునీటి శుద్ధికి ప్లాంటు ఏర్పాటు చేయడంలాంటి పనులు జరుగుతున్నాయి.దూర ప్రాంతాలకు రాకపోకలు సాగించే ఎక్స్ప్రెస్ ట్రైన్లు ఎంఎంటీఎస్ స్టేషన్లలో ఆగేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే ప్లాట్ఫామ్ల పొడవు పెంచారు. వాటికి మరిన్ని హంగులు జోడించనున్నారు. 24 బోగీల రైలు ఆగే ప్లాట్ఫామ్ మొత్తం పైకప్పు వస్తుంది. ఎంఎంటీఎస్ స్టేషన్లకు రెండువైపుల నుంచి ప్రధాన రోడ్లకు చేరుకునేలా 6 మీటర్ల వెడల్పుతో కొత్త వంతెనలు, లిఫ్టులు వస్తున్నాయి. ప్రయాణికుల విశ్రాంతి గదులు, డిజిటల్ సైన్బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు.

# మూడోసారి ప్రధాని మోడీయే

**● ప్రపంచంలో అతి శక్తివంతమైన నాయకుడు మన ప్రధాని ● బాల రాముడు విగ్రహ ప్రతిష్ఠతో పెరిగిన గౌరవం ● తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేసింది ● చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం ఖాయం ● బిజెపి శాసనసభ పక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశానికి మూడోసారి ఎన్ డి ఏ అధికారంలోకి వచ్చి ప్రధాని పదవి మోడీ చేపట్టడం ఖాయమని భారతీయ జనతా పార్టీ శాసనసభ పక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ తలపెట్టిన విజయసంకల్ప యాత్రలో భాగంగా శనివారం చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం లోని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి రైల్వేలలో దేశం ఘననీయమైన పురోగతి సాధిస్తూ వస్తోంది. కొత్త రైల్వేలైన్లతో పాటు, రద్దీ ఎక్కువగా ఉన్న మార్గాలలో డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రప్లింగ్ లైన్ల నిర్మాణం అత్యంత వేగంగా సాగుతోంది. అంతేకాకుండా, రైల్వేలలో 100 శాతం విద్యుద్దీకరన సాధన లక్ష్యంగా పని చేస్తున్న భారతీయ రైల్వే ఆ దిశగా చేపట్టిన పనులు పెద్దఎత్తున పురోగతి సాధించాయి. నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఇంతవరకూ రైల్వే సౌకర్యం లేని అనేక ప్రాంతాలకు కొత్తగా రైల్వే ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాయి. రైల్వే ప్రమాదాలను నివారించడానికి గార్డు లేని రైల్వే క్రాస్ లను పూర్తిగా తొలగించింది. వీటితోపాటుగా రైల్వే క్రాస్ ల వద్ద రద్దీని నివారించడానికి వీలుగా అవసరాన్ని బట్టి రైల్ ఫ్లై ఓవర్లను, రైల్ అండర్ పాస్ లను నిర్మిస్తూ వస్తోంది.

అంతేకాకుండా, స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన కవచ్ వ్యవస్థను దేశవ్యాప్తంగా అన్ని రైల్వే జోన్ లలో అమలు చేసే పనులు వేగంగా సాగుతున్నాయి. దేశవ్యాప్తంగా అనేక రైళ్ల గమ్యస్థానాలను పొడిగించడమే కాకుండా, వందేభారత్, అమృత్ భారత్ వంటి ఆధునిక కాలపు రైళ్లను కూడా ప్రవేశపెట్టడం జరిగింది. రైళ్లు, రైల్వే లైన్ల విస్తరణ మీద మాత్రమే కాకుండా రైల్వేస్టేషన్లను ఆధునీకరించి, అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రయాణికులకు అత్యాధునిక సౌకర్యాలను కల్పించాలని మోదీ ప్రభుత్వం సంకల్పం తీసుకుంది. అందులో భాగంగా అమృత్ భారత్ స్టేషన్ల పేరిట నూతన పథకాన్ని ప్రారంభించిన భారతీయ రైల్వే దేశవ్యాప్తంగా ఉన్న అనేక రైల్వేస్టేషన్లను ఆధునీకరించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. తెలంగాణలో కూడా 40 రైల్వేస్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్లుగా అభివృద్ధి చేయాలని భావించిన రైల్వేశాఖ మొత్తం రూ. 2,245 కోట్ల నిధులను కేటాయించింది. ఈ 40 అమృత్ భారత్ రైల్వేస్టేషన్లకు గాను, గత ఆగస్టు నెలలో 21 అమృత్ భారత్ స్టేషన్లలో రూ. 894 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన అభివృద్ధి పనులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ శంకుస్థాపన చేయడం జరిగింది. ఇప్పుడు మరో 15 అమృత్ భారత్ స్టేషన్లలో రూ. 230 కోట్లకు పైగా నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఈ నెల 26 న ప్రధానమంత్రి నరేంద్రమోదీ శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో కృషి చేశారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమ, బిజెపి నాయకులు మారబోయిన రవికుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు, మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో**

# ప్రజలను మోసం చేస్తుంది

**● సీఎం రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మ సాక్షిగా అబద్ధాలు మాట్లాడారు**
**● కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారం 30 మంది ఆటో డ్రైవర్లు చనిపోయారు**
**● హామీలు ఇచ్చినంత ఈజీగా అమలు చేయడంలో వెనుకబడ్డారు**
**● బీఆర్ఎస్ అధికార ప్రతినిధి డాక్టర్ దాసోజు శ్రావణ్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయక ప్రజలను మోసం చేస్తున్నారని భారత రాష్ట్ర సమితి అధికార ప్రతి దాసోజు శ్రవణ్ ఆరోపించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 27 వ తేదీ నాడు కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధి రెండు గ్యారంటీలు ప్రారంభిస్తారని చెబుతున్నారని, ప్రజలు తమతో మోసగించబడాలనుకుంటారు అని సీఎం రేవంత్ రెడ్డి గతం లో చెప్పారన్నారు. రేవంత్ రెడ్డి తీరు ఇవుడు అలానే ఉంది ఇది దుర్మార్గం అని అన్నారు.కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఇచ్చింది ..అందులో 13 హామీలున్నాయని, రూ 500 కు సిలిండర్ ,200 యూనిట్ల లోవు విద్యుత్ వాడే వారికి ఉచిత విద్యుత్ అన్నారు. రాష్ట్రం లో కోటి 24 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని,90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. ప్రస్తుతం 40 లక్షల మందికే ఉచిత 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామంటున్నారన్నారు. ప్రజా పాలన కింద ఎంత మంది 500 కే సిలిండర్ సదుపాయం కోసం దరఖాస్తు చేసుకున్నారో చెప్పడం లేదని, తెల్ల రేషన్ కార్డుల కోసం కొత్తగా ఎంత మంది దరఖాస్తు చేసుకున్నారో చెప్పడం లేదన్నారు.

90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉంటె 40 లక్షల మందికే ఈ పథకం వర్తిస్తుంది అంటున్నారని, అందరికీ ఇస్తామని ఇవుడే కొందరికే ఇస్తామంటున్నారన్నారు. సంవత్సరానికి 3 నుంచి 5 సిలిండర్లు ఇస్తామంటున్నారు ఇది దగా మోసం కాదా అని ప్రశ్నించారు. .మసివూసి మారేడు కాయ చేస్తున్నారని, ఎక్కడికక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను నిలదీయాలన్నారు. కొండను తవ్వి ఎలుక పట్టినట్టు ఉందని, గ్యాస్ కనెక్షన్ లు ఉన్న వారందరికీ పథకం వర్తింప జేయాలన్నారు. ముందు డబ్బులు వినియోగ దారుడు కట్టాలి తర్వాత సబ్సిడీ ఇస్తామనేది సరి కాదని, రాష్ట్రం లో కోటి 34 లక్షల 48 వేల గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయన్నారు. కోటి ఐదు లక్షల మంది 200 యూనిట్ల లోపే విద్యుత్ వాడుతున్నారన్నారు. అందరికీ 200 యూనిట్ల లోవు వాడే విద్యుత్ ను ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.డొంక తిరుగుడు నిబంధనలు పెట్టడం సరికాదని, సమ్మక్క సారక్క సాక్షిగా సీఎం రేవంత్ అబద్ధమాడారు 60 రోజుల్లోనే 25 వేల ఉద్యోగాలు ఇచ్చామని సీఎం రేవంత్ పచ్చి అబద్దం చెప్పారన్నారు.సమ్మక్క సారక్క సాక్షిగా సీఎం రేవంత్ నయవంచన కు పాల్పడ్డారని, అయిపోయిన పెళ్ళికి బాజా కొట్టినట్టు సీఎం రేవంత్ తీరు ఉందన్నారు. కేసీఆర్ హాయం లో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లు రేవంత్ తనవిగా ఎలా చెప్పుకుంటారు ? 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి కేసీఆర్ హాయం లో ఇచ్చిన నోటిఫికేషన్లు కలిపితే ఎలా ? అమ్మ వారి సాక్షిగా అబద్దాలాడినందుకు సీఎం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పల్లె రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల విలీన ప్రతిపాదన ఆపాలి

**● బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్తో చర్చలు ● ఎస్సీ/ఎస్టీ/బీసీ గురుకులాలను విలీనం చేయాలనే ప్రతిపాదన ఆపాలి ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎస్సీ/ఎస్టీ/బీసీ గురుకులాలను విలీనం చేయాలనే ప్రతిపాదన ఆపాలని బి.సి సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్తో జాతీయ బి.సి సంక్షేమ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య చర్చలు జరిపారు. ఈ చర్చలలో బి.సి నేతలు గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, రాజేందర్, నందగోపాల్, వేముల వెంకటేష్, రఘుపతి, వేముల వెంకటేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మంత్రి పొన్నం ప్రభాకర్ తో చర్చిస్తూ రాష్ట్రంలోని ఆయా సంబంధిత శాఖల ఆధ్వర్యంలో ఎస్సీ గురుకులాలు, ఎస్టీ గురుకులాలు, బీసీ గురుకుల పాఠశాలలు నిర్వహించడం జరుగుతుంది. ఇవి చాలా బ్రహ్మాండంగా నడుస్తున్నాయి. వీటిని విలీనం చేయాలని ఏ సంఘం అడగలేదు, ఏ పార్టీ అడగలేదు, ఏ కమిటీ రిపోర్ట్ ఇవ్వలేదు. వీటిని అన్నింటిని కలిపి సమగ్ర గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేస్తామని ప్రకటించడం అన్యాయం. విలీనం చేయడం వలన ఈ కులాలకు అన్యాయం జరుగుతుంది. ఈ పాఠశాలలు ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం నాయకత్వంలో 1982లో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించగా అప్పటి ముఖ్యమంత్రి విజయ భాస్కర్ రెడ్డి మొట్టమొదట 46 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు మంజూరు చేసి కొత్త స్కీము ప్రవేశపెట్టారు.

మొదట ప్రారంభించినప్పుడు ఎస్సీ 59% శాతం సీట్లు, బీసీలకు 30% సీట్లు, క్రిస్టియన్స్ కు 11% సీట్లు, ఎస్టీలకు 10% సీట్లు, ఇతరులకు 10 శాతం సీట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ 1986లో బీసీలకు, 1984లో ఎస్టీలకు ప్రత్యేక పాఠశాలలు పెట్టించడం జరిగింది. అంత వరకు బీసీ/ఎస్టీల కోట తగ్గించడం జరిగింది. ఇప్పుడు ఎస్సీ/ఎస్టీ/బీసీ గురుకులాలను ప్రత్యేకంగా కలపడం వలన అనేక సమస్యలు ఏర్పడతాయి. ఎస్సీ/ఎస్టీ గురుకులాలకు కేంద్రం 60 శాతం నిధులు గ్రాంటు ఇస్తుంది. అలాగే మైనారిటీలు భవన నిర్మాణాలకు 80 శాతం, ఇతర ఖర్చులకు 40 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వ గ్రాంటు ఇస్తుంది. బీసీలకు ఎలాంటి సహాయం గ్రాంటు ఉండదు. ఇలాంటి పరిస్థితులు ఎలా కలువుతారని ప్రశ్నించారు. గతంలో 1994లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎస్సీ/ఎస్టీ/బీసీ.లకు 300 హాస్టళ్ళను కలిసి 100 ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ళగా మార్చారు. కానీ విద్యార్థుల అడ్మిషన్ల సందర్భంగా బడ్జెట్ కేటాయింపులలో అనేక అవరోధాలు జరిగాయి. ఈ సందర్భంగా అనేక సమస్యలు ఏర్పడాయి. సూపర్ వెజన్ కూడ ఇబ్బందిగా తయారయ్యాయి. ఈ సమస్యలను ప్రాక్టికల్ గా చూసిన తర్వాత ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ళ ప్రతిపాదన విరమించుకున్నారు. ప్రస్తుతం గురుకుల పాఠశాలల పరిపాలన సజావుగా సాగుతుంది. మంచి విద్య ప్రమాణాలతో కొనసాగుతున్నాయి. మంచి ఫలితాలు వస్తున్నాయి. బీసీ గురుకుల పాఠశాలలో ఫలితాలలో స్టేట్ ఫస్ట్ ర్యాంకులు వస్తున్నాయి. హైయెస్ట్ ర్యాంకులు - పర్సంటేజ్ వస్తున్నాయి. వేలాదిమంది డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్, ఐపీఎస్, ఇతర గ్రూపు-1 ఆఫీసర్లు అయ్యారు. ఇంకా ఇతర ఉన్నతాధికారులుగా సెలక్ట్ అయ్యారు. ఒకే ప్రాంగణంలో మూడు పాఠశాలలు కలిపితే ఎక్కువ సంఖ్య పెరిగి విద్యా ప్రమాణాలు, వాతావరణం కాలుష్యం, విద్యార్థులు అనారోగ్యం పాలై పరిస్థితిలో ఏర్పడతాయి. ఈ కులాల శాఖలు వేరు - మంత్రులు వేరు - బడ్జెట్ వేరు. అధికారుల ప్రత్యేక పర్యవేక్షణతో బాగా నడుస్తున్నాయి. కలిపితే విద్యా ప్రమాణాలు విద్యార్థుల ఆరోగ్యం దెబ్బ తింటాయి. కావున ఎస్సీ/ఎస్టీ/బీసీ/మైనారిటీ గురుకుల పాఠశాలలను కలపాలనే ప్రతిపాదనను విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# గృహలక్ష్మి నిబంధనలు ఖరారు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణ ప్రభుత్వం గ్యారెంటీల అమలు పై వేగంగా నిర్ణయాలు తీసుకుంటోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే రెండు అమలు చేస్తోంది. మరో రెండు అమలు కోసం ముహూర్తం ఖరారు చేసింది. ఆరు గ్యారెంటీల్లోని రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఒక్కో కుటుంబానికి రూ.200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పథకాలను 27న ప్రారంభిస్తామని సీఎం రేవంత్ ప్రకటించారు. అందులో గృహలక్ష్మి అమలు నిబంధనలు ఖరారయ్యాయి.మరో రెండు గ్యారంటీల అమలు: తెలంగాణ ప్రభుత్వం హామీ ఇచ్చిన గ్యారంటీల్లో గృహలక్ష్మి పథకం కీలకమైనది. ఈ పథకం అమలులో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెల్ల రేషన్కార్డు ఉండి, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని పౌర సరఫరాల శాఖ స్పష్టం చేసింది. దీనికి నిబంధనలతో కూడిన మార్గదర్శకాలను ఖరారు చేసింది. దీని ఆధారంగా లబ్ధిదారు లను గుర్తిస్తారు. అర్హత గల కుటుంబం గత మూడేళ్లలో వినియోగించిన సిలిండర్ల సంఖ్యను పరిగణనలోకి తీసుకుంటారు. దాని ఆధారంగానే లెక్క కట్టి ఆ మేరకు సబ్సిడీ ఇస్తారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులు, తెల్లరేషన్కార్డుల ఆధారంగా ప్రభుత్వం 40 లక్షల మంది లబ్ధిదారులను గుర్తించింది.గృహలక్ష్మి విధి విధానాలు: ఇదే సమయంలో గత మూడేళ్ల కాలంలో లబ్ధిదారులు వినియోగించిన సిలిండర్ల సగటు ఆధారంగా ఏటా మూడు నుంచి ఐదు సిలిండర్లకు ఈ పథకం వర్తించనుంది.

# పోటెత్తిన జనం-హోరెత్తిన వనం

**● వన ప్రవేశం చేసిన సమ్మక్క ● కన్నెపల్లికి చేరిన సారలమ్మ ● పూనుగొండ్లకు పగిడిద్దరాజు ● కొండాయికి గోవింద రాజులు ● ముగిసిన మేడారం జాతర**

మేడారం, మేజర్ న్యూస్ : వరాల తల్లి సమ్మక్క వన ప్రవేశంతో మేడారం జాతర ముగిసింది. శనివారం సాయంత్రం పూజారులు గద్దెల వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం సమ్మక్క ను చిలుకల గుట్టకు, సారలమ్మ ను కన్నెపల్లికి , పగిడిద్ద రాజు ను పూనుగొండ్ల కు,, గోవింద రాజు ను ఏటూరు నాగారం మండలం కొండాయి కి తీసుకెళ్లారు. నిన్నటి వరకు భక్తుల దర్శనానికి జనం మధ్య కొలువు దీరిన అదివాసీల ఆరాధ్య దైవాలు .... వరాల తల్లులు సమ్మక్క సారలమ్మ భక్తులకు అశీస్సులు అందచేస్తూ వీడ్కోలు చెబుతూ శనివారం వన ప్రవేశం చేశారు. జాతర ప్రారంభం నుంచి ముగిసే వరకు తమ చెంతకు వచ్చిన భక్తులకు గద్దెల పై కొలువు దీరిన అదిపరాశక్తులు దీవెనలను అందించారు. భక్తుల కోర్కెలను గుండెల నిండా నింపుకొని భారంగా వెళ్తున్నామంటూ వన దేవతలు జనం నుంచి వనంలోకి పయనమయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి తల్లులను దర్శించుకున్నారు. పూజారులు సాయంత్రం గద్దెల వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం సమ్మక్క ను చిలుకల గుట్ట కు తీసుక పోగా సారలమ్మ ను కన్నెపల్లికి , పడిగిద్ద రాజు ను పూనుగొండ్ల కు , గోవింద రాజును ఏటూరు నాగారం మండలం కొండాయికి తీసుకెళ్లారు. తల్లుల వన ప్రవేశంతో మహా జాతర ఘట్టం ముగిసింది.



**రోజు రోజుకు పెరగిన భక్తులు...**

అసియాలో అతి పెద్ద అది వాసీ ఉత్సవంగా ప్రసిద్ధి గాంచిన మేడారం జాతర ఈనెల 21 న మొదలు కాగా అంత కు నెల ముందు నుంచే భక్తులు వచ్చి మేడారం గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకోవడం మొదలైంది. రోజు రోజు కూ సంఖ్య పెరుగుతూ వచ్చింది. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చే భక్తులతో మేడారం క్యూ లైన్లు కిక్కిరిసి పోయాయి. సాధారణ భక్తులతో పాటు వీవీఐపి, వీఐపిల క్యూ లైన్లు కిట కిటలాడింది. సమ్మక్క సారలమ్మ , గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెల పై ఉన్న రోజే దర్శించుకోవాలని పెద్ద సంఖ్య లో భక్తులు మేడారానికి తరలి వచ్చారు.

**తెలంగాణ ప్రభుత్వం**
**సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం, యంబి సర్కిల్, మిషన్ భగీరథ డిపార్ట్మెంట్, కరీంనగర్**
**ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన**
**నెం. 01/SE/MB/KNR/2023-24,** **తేది: 24-02-2024, 1వ పిలుపు**
CFL నుండి స్లడ్జ్ వెల్ వరకు పైప్లైన్ నిర్మాణం మరియు ఛాంబర్కు స్లడ్జ్ బావి మరియు 12 MLD ముడి నీటికి అల్ట్రాసోనిక్ ఫ్లో మీటర్ & ఎల్లండల్ WTP మరియు ఇంటెక్ వెల్ వద్ద ట్రాన్స్ఫార్మర్ యార్డ్ నిర్మాణం. అంచనా వ్యయం (రూ. లక్షలలో): 29.17 లక్షలు. టెండర్ డాక్యుమెంట్స్ 27-02-2024 నుండి 05-03-2024 మ॥ 2.00 గం॥ల మధ్య లభించును. టెండర్ల 27-02-2023 నుండి 05-03-2024మ॥ 3.00 గం॥ల మధ్య ఆమోదించబడును. టెక్నికల్ బిడ్ తెరచు తేది: 05-03-2024 మ॥ 4.00 గం॥లు. ఫైనాన్షియల్ బిడ్ తెరచు తేది:07-03-2024 మ॥ 4.00 గం॥లు. సంబంధిత అధికారి: సూపరింటెండింగ్ ఇంజనీర్, యంబి సర్కిల్, కరీంనగర్, సెల్:+919100122215, +9100121928. బిడ్డర్లు తమ అనుభవాన్ని మరియు ఇతర వివరాలను జిప్ ఫార్మాట్లో అందించవలసిందిగా అభ్యర్థించారు. మరిన్ని వివరాలను https://tender.telangana.gov.inలో ఇ-ప్రొక్యూర్మెంట్ మార్కెట్ ప్లేస్ నుండి పొందవచ్చు.
**DIPR.RO.No.2804-DP/CL/Advt/1/2023-24, Dt : 24-02 -2024** సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, యంబి సర్కిల్, కరీంనగర్

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
**నిట్ నెం.33/GHMC/MPT/EE2023-24,** **తేది: 24-02-2024**
**పని పేరు:** సివిల్ పనులు. **అంచనా వ్యయం : 19.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 27-02-2024 మ॥ 1.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది మరియు సమయం:** 02-03-2024 ఉ॥ 11.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ పి. సత్య నారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, GHMC, మూసాపేట్ సర్కిల్ - 23, సెల్: 9989930362. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్మెంట్ అనగా www.tender.eprocurement.gov.in/ వద్ద చూడవచ్చును
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మూసాపేట్ డివిజన్ - 23, GHMC
**DIPR.RO.No.10887-PP/CL/Advt/1/2023-24 , Dt : 24-02-2024**

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
ఎల్.బి.నగర్ సర్కిల్ - 4,
సంక్షిప్త టెండరు ప్రకటన
**నిట్ నెం.25/EEC-4/LBNR/GHMC/2023-24,** **తేది: 24-02-2024**
**పని పేరు:** మెయింటెనెన్స్ పనుల సంఖ్య 1. **అంచనా వ్యయం: 2.90 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 25-02-2024 మ॥ 3.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 26-02-2024 మ॥ 3.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** డి. కోటేశ్వర రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్.బి. నగర్, సర్కిల్ - 4, GHMC, సెల్: 9989094468. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్మెంట్ అనగా https://tender.telangana.gov.in/ వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్.బి. నగర్ సర్కిల్-4, GHMC
**DIPR.RO.No.10867-PP/CL/Advt/1/2023-24 , Dt : 24-02-2024**

సూర్య
హైదరాబాద్
ఆదివారం
25 ఫిబ్రవరి 2024


సంపాదకీయం

editpage@suryaa.com

కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలకు నిధుల కేటాయింపులో సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నదని ఆయా రాష్ట్రాల నాయకులు పార్లమెంట్ సాక్షిగా గళం ఎత్తడం చూస్తున్నాం. దేశంలో ఉత్తర, దక్షిణ భారతాలంటూ కొత్త కొత్త విభేదాలు సృష్టించవద్దని, ఈ భావన దేశ సమగ్రతకు తీవ్ర విఘా తంగా మారుతుందని, దేశ విభజనకు దారి తీసే కుటిల రాజకీయాలకు ఇప్పటికైనా స్వస్తి పలకాలని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటన చేసే స్థాయికి ఈ సమస్య చేరడం విచారకరం. దేశం ఒక భూభాగం మాత్రమే కాదని, అది ఒక ఆరోగ్యకర శరీరం లాంటిదని, శరీరంలో ఏ అవయవం పని చేయకపోయినా ఆరోగ్యం దెబ్బ తింటుందని, అలాగే ఏ రాష్ట్రం వెనుకబడినా దేశాభివృద్ధి కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేయడం చూస్తున్నాం. విభిన్న కులమతాలు, వైవిధ్యభరిత జీవనశైలి, అనేక సాంస్కృతిక వార సత్వ సంపదలు, వందల వేల భాషలు/యాసలు కలిగిన సువిశాల భారతం భిన్నత్వంలో ఏకత్వ వేదిక అంటూ అనాదిగా ప్రస్తుతిస్తున్నాం. 140 కోట్లకు పైగా జనాభా కలిగిన భారతంలో 06 ముఖ్య మతాలు, 3,000ల కు పైగా కులాలు, 25,000 ఉపకులాలు, 22 అధికార భాషలతో పాటు 780 భాషలు, దాదావు 19,000ల యాసలకు నెలవైన వుణ్య భూమిగా భరతమాత పేరుగాంచింది. వింధ్యకు దక్షిణ, ఉత్తర రాష్ట్రాలను ఉత్తర/దక్షిణ రాష్ట్రాలుగా, హిందీ బెల్ట్లో యూపీ, ఎంపీ, ఝార్ఖండ్, బీహార్, చత్తీసఘ్డ్, రాజస్థాన్, ఢిల్లీ, పంజాబ్, హర్యానా రాష్ట్రాలను ఉత్తర భారతంగా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, కేరళాఐదు రాష్ట్రాలను

### ఉత్తర, దక్షిణ భారతాల మధ్య పెరుగుతున్న అగాధం

దక్షిణ భారతంగా వర్గీకరిస్తున్నాం. ఉత్తర, దక్షిణ భారతాల మధ్య రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, సాంఘీక, భౌగోళిక, ప్రాంతీయ విభేధాలు సుస్పష్టంగా కనిపిస్తున్నాయి, విభేదాలు క్రమంగా పెరుగుతున్నాయి.

ఆధునిక భారతం 28 రాష్ట్రాలు, 08 కేంద్రపాలిత ప్రాంతాలు(యూటీ)గా విస్తరించింది. ఈ నేలలో వైవిధ్యభరిత జీవనశైలి ప్రదర్శించబడుతూ, ఏకత్వానికి సాక్షిగా జాతీయ సమైక్యతను చాటుతున్నది. దేశంలోనే కొన్ని ప్రాంతాల్లో అప్పుడప్పుడు కుల మత వర్ణ వర్గ సంఘర్షణలు కూడా బయట పడడం చూస్తున్నాం. దేశవాసుల జాతీయ భాషగా హిందీని ఉత్తర భారత రాష్ట్రాల అధిక జనులు మాట్లాడుతున్నారు. దక్షిణ భారతంలో రాష్ట్రాన్ని బట్టి ప్రాంతీయ భాషలు, యాసలు మాట్లాడే ప్రజలు సహజీవనం గడువుతున్నారు. ఉత్తరాదితో పాటు మధ్య భారత రాష్ట్రాల్లో హిందీని మాట్లాడడం, దక్షిణ భారతంలో తెలుగు, తమిళం, కన్నడ, మళయాళం లాంటి ఆయా రాష్ట్రాల ప్రాంతీయ భాషలను మాట్లాడడం గమనిస్తున్నాం. హిందీ ప్రభావం స్వల్పంగా ఉన్న దక్షిణాది రాష్ట్రాల్లో బిజెపికి దూరంగా కాంగ్రెస్ లేదా ప్రాంతీయ పార్టీల హవా కొనసాగుతున్నది. దక్షిణాది 06 రాష్ట్రాలు (వింధ్యా దిగువన ఉన్న ఆంధ్ర, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, కేరళ) అధిక పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, కేంద్ర నిధులు సరిసమానంగా తిరిగి రావడం లేదు. యూపీ నుంచి ఒక్క రూపాయి పన్ను ఆదాయం వచ్చినప్పటికీ తిరిగి రూ: 1.79 నిధుల రూపంలో వస్తున్నాయి. కర్నాటక నుంచి ఒక్క రూపాయి ఆదాయం వస్తున్నప్పటికీ తిరిగి రూ: 0.47 మాత్రమే తిరిగి కేటాయించబడుతున్నది. దక్షిణ భారతం నుంచి పన్నుల రూపంలో అధిక ఆదాయం వచ్చినప్పటికీ దేశ రాజకీయ యవనికపై వారి ప్రాధాన్యం చాలా తక్కువగా కనిపిస్తున్నది. రానున్న రోజుల్లో ధనిక దక్షిణంగా, పేద ఉత్తర భారతంగా దేశం విభజించబడనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉత్తర భారతంలో ఉపాధి కొరతతో లక్షల్లో జనాభా దక్షిణ భారత రాష్ట్రాలకు వలసలు రావడం గమనిస్తున్నాం. హిందీ భాషను భారత జాతీయ భాషగా సహితం తమిళనాడు అంగీకరించడం లేదు. హిందీ మాట్లాడని దక్షిణాది రాష్ట్రాలు ఇంగ్లీష్ భాషను అధికంగా వాడడం జరుగుతోంది. భారతంలో తీరప్రాంతాలు అభివృద్ధిలో ముందంజలో ఉండగా, నదీపరీవాహక ప్రాంత రాష్ట్రాలు కొంత వెనుకబడి ఉండడం కూడా గమనిస్తున్నాం.

ఉత్తర భారతంలో 60 శాతం అక్షరాస్యత, దక్షిణ భారతంలో 80 శాతం అక్షరాస్యత నమోదు అవుతున్నది. దేశంలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో సగానికి పైగా, వైద్య కళాశాలల్లో 63 శాతం దక్షిణాది రాష్ట్రాల్లోనే ఉన్నాయి. దేశంలోని 100 అత్యుత్తమ ఉన్నత విద్యాసంస్థల్లో దక్షిణాదిలో 43 ఉండగా, ఉత్తర భారత రాష్ట్రాల్లో 37 మాత్రమే ఉన్నాయి. ఐటి, సాఫ్ట్వేర్, మాన్యుఫ్యాక్చరింగ్, టెక్స్టైల్స్, టూరిజం రంగాల్లో దక్షిణ భారతం ముందంజలో ఉన్నది. దేశంలోని 30 ఎసిజెడ్లలో 12 దక్షిణ భారత రాష్ట్రాల్లో నడుస్తున్నాయి. హాస్పటల్స్లో 1,825 ఉత్తర భారతంలో, 5,982 దక్షిణాదిలో ఉండడం విశేషం. ఉత్తర భారతంలో 30 శాతం పంది దారిద్ర్యరేఖ దిగువన ఉండగా, దక్షిణ భారతంలో 8 శాతం మాత్రమే ఉన్నాయి. ఐదు దక్షిణాది రాష్ట్రాలు 25 శాతం వరకు పన్నులు దేశానికి అందిస్తున్నాయి.

ఉత్తర భారత హిందీ రాష్ట్రాల్లో అధికంగా బిజెపి ప్రభావం కనిపిస్తున్నది. దక్షిణ భారత ప్రజలు బిజెపి పార్టీని ఆదరించడంలో వెనకడుగు వేస్తున్నారు. దక్షిణాది ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్నాటక లాంటి రాష్ట్రాలతో పాటు తూర్పు తీరప్రాంత రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్, ఒడిసా రాష్ట్రాల్లో బిజెపి ప్రభావం స్వల్పంగా కనిపిస్తున్నది. పశ్చిమ తీర ప్రాంత రాష్ట్రాలైన గోవా, గుజరాత్, బిజెపి, మహారాష్ట్రలో సంకీర్ణ ప్రభుత్వం, కేరళలో కమ్యూనిస్టులు, కర్నాటక/తెలంగాణల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు వెలిసాయి. మధ్య, ఉత్తర భారత హిందీ ప్రాంత రాష్ట్రాలు/యూటీల్లో బిజెపి ప్రభావం, మోడీ హవా రెపరెపలాడుతున్నది. కేరళ నుంచి కాశ్మీర్ వరకు సువిశాల భారతంలో గతంలో కాంగ్రెస్ చూపినంత ప్రభావం నేడు బిజెపి చూపకపోవడం గమనిస్తున్నాం. 1971లో ఇందిరాగాంధీ పొందిన 370 ఎంపీ సీట్లతో పాటు 1984లో రాజీవ్గాంధీ పొందిన 414 ఎంపీ సీట్ల రికార్డును బిజెపి ఇప్పటికీ చేరుకోలేక పోయింది. 2019లో బిజెపి పార్టీ తరువాత మోడీ-షా ద్వయం హిందీ రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, గుజరాత్, కర్నాటకల్లో కూడా ప్రభావాన్ని చూపుతూ 303 ఎంపీ సీట్లు మాత్రమే పొందగలిగారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి 350 ఎంపీ సీట్లను గెలవాలనే సవాళ్లను స్వీకరించి పావులు కదుపుతున్నది. పేదరికం అధికంగా ఉంటున్న ఉత్తర మధ్య ప్రాంత హిందీ రాష్ట్రాల్లో అధిక విద్య, పేదరికం రాజ్యమేలినప్పటికీ వారు మోడీ పాలన వైపు మొగ్గుచూపుతూ బిజెపికి అధిక సీట్లు కట్టబెడుతున్నారని అర్థం అవుతున్నది.

# ఓటమితో బిఆర్ఎస్ విగ్రహ రాజకీయం

● గతంలో అసెంబ్లీలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు ప్రస్తుతం మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ ● ఇందుకోసం రాష్ట్ర పర్యటనలకు రౌండ్ టేబుల్ సమావేశాలు ● అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కొన్నాళ్లు సైలెంట్ గా ఉన్న కవిత ● తాజాగా పూలే విగ్రహం పేరుతో బీసీ నినాదం అందుకుని సరికొత్త రాజకీయం ● మేధావుల విమర్శలకు ధీటైన జవాబులు వినిపిస్తూ ముందుకు




విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో,
9391618181

తెలంగాణ రాష్ట్రంలో అధికారం మార్పిడి జరిగి భారత రాష్ట్ర సమితి రాజ్యం పోలు కావడంతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విగ్రహ రాజకీయం ఎత్తుకుంది. గత ప్రభుత్వం అవినీతి పాల్పడిందని దానికి తాజా ఉదాహరణ మేడిగడ్డ ప్రాజెక్టు కొంగుబాటేనంటూ ప్రభుత్వ అధికారం అవినీతి వెలుగుచూడడంతో భారత రాష్ట్ర సమితి పరిపాలన మసకబారింది. దిద్దుబాటు చేసుకోవడంలో భాగమా? ప్రభుత్వ విమర్శలను తిప్పికొట్టే వ్యూహమా? అన్న విధంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీలకు అన్యాయం జరిగింది బీసీల ఆరాధ్య దైవం మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని అసెంబ్లీ ప్రాంగణంలో ప్రతిష్టించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర పర్యటనలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా పలు జిల్లాలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం అసెంబ్లీ ప్రాంగణంలో ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు.

ఇప్పుడు బీఆర్ఎస్ తరవున కవిత మాత్రమే కనిపించే రోజులొచ్చాయి. ఇక మళ్లీ ఆమె ఫైర్ బ్రాండ్ అయ్యే రోజులొస్తున్నాయి. ఇటీవల శాసనమండలిలో సోషల్ మీడియాలో కవిత యాక్టివ్ అయ్యారు. దాదావుగా రోజూ ఆమె పత్రికా విలేఖరుల సమావేశాలు నిర్వహిస్తున్నారు. గత పదేళ్లలో ఒక్క సారి కూడా ప్రస్తావించకపోయినా జ్యోతిబా వూలే విగ్రహం అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు వూలే విగ్రహం వెంటనే ఏర్పాటు చేయాలని ఉద్యమం ప్రారంభించారు. దీనికోసం గ్రామస్థాయి నుంచి ఉద్యమం నిర్వహిస్తామని, మహాధర్నా చేపడతామని హెచ్చరించారు. ఏప్రిల్ 11లోగా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరుతూ భారత జాగృతి ఆధ్వర్యంలో హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్లో రౌండ్టేబుల్ సమావేశం నిర్వహించారు. వూలే విగ్రహం ఏర్పాటు చేసే దాకా ప్రతి జిల్లాలో, యూనివర్సిటీల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు,ఇందిరాపార్క్ వేదికగా మహాధర్నా నిర్వహిస్తామని, ప్రతి గ్రామం నుంచి 10-15 పోస్టు కార్డులు పంపిస్తామని కవిత చెప్పారు.వూలేకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని, వూలే దంపతుల జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని ఆమె కోరారు. ఓబీసీ జనగణన చేపట్టి, మహిళా బిల్లులో ఓబీసీ కోటాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇలా కవిత అన్నీ తానై వ్యవహరిస్తూ విమర్శల ధాటిని పెంచారు. ఇతర బీఆర్ఎస్ నేతల కంటే కవితనే ఎక్కువగా ఫోకస్ అవుతున్నారు. ఇప్పుడు ఆమె పార్లమెంట్ ఎన్నికల్లో కూడా పోటీ చేయడం లేదు. వూర్తి స్థాయిలో రాష్ట్ర రాజకీయాలకు పరిమితం కానున్నారు. దీంతో ప్రతిపక్ష నేతగా మరింత ఎక్కువగా ఫోకస్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ రాష్ట్ర రాజకీయాల్లో, కవిత జాతీయ రాజకీయాల్లో ఉండేవారు. ఎంపీగా ఉన్నప్పుడు ఓడిపోయిన తర్వాత బీఆర్ఎస్ ను జాతీయ రాజకీయాల్లోకి తీసుకెళ్లాలనుకున్నప్పుడూ కవితే కీలకంగా వ్యవహరించారు. అయితే ఇప్పుడు ఆమె కేటీఆర్ కన్నా ఎక్కువగా రాష్ట్ర రాజకీయాల్లో చురుకుగా ఉంటున్నారు. కాంగ్రెస్ పై తరచూ ఆరోపణలు, విమర్శలు చేస్తూ హైలెట్ అవుతున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో శాసనమండలిలోనూ ప్రభుత్వాన్ని అనేక అంశాలపై నిలదీశారు. కల్వకుంట్ల కవిత లోక్ సభ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత చాలా కాలం రాజకీయాల్లో లేకుండా కనుమరుగయ్యారు. తర్వాత ఎమ్మెల్సీ అయ్యారు కాని, ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఆమె వెంటపడింది. దీనితో మళ్లీ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించడం కష్టమయింది. ఆపైన మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో బాగానే తిరిగినా పార్టీ ఓటమి పాలయింది. ఆమె క్యాంప్ వేసి ప్రచారం చేసిన నిజామాబాద్ అర్బన్ బిజెపి గెలుపొందడమే కాకుండా బిఆర్ఎస్ మూడో స్థానంలోకి పడిపోయింది. ఇలా ఆమెకు రాజకీయ పరిస్థితిలు ఎవుడు అనుకూలంగా లేవు. ప్రభుత్వంలో ఏ పదవి లేకపోవడంతో కూడా ఆమె వెనకబడిపోయారు. వ్యవహారాలు ఎక్కువగా కేటీఆర్, హరీష్ రావు చేతుల మీదుగా నడిచేవి. ఇవుడు పరిస్థితి మారిపోయింది. పార్టీ ప్రతిపక్షంలోకి రావడంతో ఆమెకు ఎలాంటి ఆంక్షలు ప్రతిబంధకాలు లేకుండా పోయాయి. దీంతో తన సహజసిద్ధమైన రాజకీయంతో కాంగ్రెస్ పై విరుచుకుపడుతున్నారు. తెలంగాణ నీటిపారుదల శాఖపై కాంగ్రెస్ సర్కారు విడుదల చేసిన శ్వేత పత్రం, కాగ్ రిపోర్టు, విజిలెన్స్ రిపోర్టులపై సర్కారు వైఖరిని కవిత తిప్పి కొట్టారు. దీంతోపాటు పలు సమస్యలను శాసనమండలిలో కవిత వినిపించారు. గతంలో అధికారంలో ఉన్నవుడు మాట్లాడని కవిత ప్రతిపక్షంలోకి రాగానే తన విమర్శల దాడిని పెంచారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన కుల గణన తీర్మానం పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. కులగణన కోసం ప్రభుత్వం తీర్మానం పెట్టడాన్ని స్వాగతిస్తున్నామని చెవుతూనే, ఎప్పుడు కుల జన గణన చేస్తారు. ప్రాసెస్ ఎలా ఉంటుందో చెప్పలేదని కవిత ప్రశ్నించారు. ఇదిలా ఉండగా సచివాలయ ప్రాంగణంలో రాజీవ్గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలన్న నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం వునరాలోచన చేయాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై శాసనమండలిలో లేవనెత్తేందుకు చైర్మన్ అనుమతిని కోరారు. ఆరు గ్యారెంటీల అమలుకు ఈ బడ్జెట్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేయలేదని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. సీఎం రేవంతడ్డి ప్రజావాణిని వినడం లేదు..ఢిల్లీవాణినే వింటున్నారని, ప్రజావాణికి ఒక్క రోజే హాజరైన సీఎం వారానికి రెండు సార్లు ఢిల్లీకి పయనమవుతున్నారని ఎద్దేవా చేశారు. కౌన్సిల్ ప్రతిష్టను, మర్యాదలను భంగపరిచే విధంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్రకు తెలంగాణ బస్సును పంపించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఖర్చు కోసం తెలంగాణ ఏటీఎంగా మారిందని ఆరోపించారు. గతంలో సైతం కల్వకుంట్ల కవిత అసెంబ్లీ ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో అసెంబ్లీ ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలన్న ఉద్దేశంతోనే కల్వకుంట్ల కవిత అసెంబ్లీ ప్రాంగణంలో మహాత్మ జ్యోతిబా వూలే విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ తెరపైకి తీసుకొచ్చారని కొన్ని వర్గాలు విమర్శిస్తున్నాయి. మరోవైవు కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ లో కీలకంగా వ్యవహరించడం ఆమె తండ్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మహాత్మ జ్యోతిబా విగ్రహం ఎందుకు ప్రతిష్టించలేదని కొన్ని వర్గాల వారు ప్రశ్నిస్తున్నారు. అధికారం కోల్పోయిన మహాత్మ జ్యోతిబావూలే విగ్రహం గుర్తుకు వచ్చిందా అన్న కోణంలో అధికార పార్టీకి చెందిన కొందరు ప్రశ్నిస్తున్నారు. అయితే మేధావుల్లో ప్రముఖుడైన ప్రొఫెసర్ కంచె ఐలయ్య సైతం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తనను ఆహ్వానించిన సందర్భాన్ని విమర్శించారు. కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ ప్రజలకు అన్యాయం చేసిందని అధికారం కోల్పోగానే మహాత్మ జ్యోతిబావూలే గుర్తుకు వచ్చారా అంటూ ప్రశ్నించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశానికి ఫోన్ చేసి తనను ఆహ్వానించారని అయితే తాను ఆ సమావేశానికి వెళ్ల దలుచుకోలేదని తేల్చి చెప్పారు. ప్రొఫెసర్ కంచే ఐలయ్య ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై చేసిన వ్యాఖ్యలను సోషల్ మీడియాలో రకరకాలుగా విమర్శలు చేస్తూ వైరల్ అయ్యాయి. కల్వకుంట్ల కవిత మహాత్మా జ్యోతీబా వూలే విగ్రహం ఏర్పాటు చేయాలని చేస్తున్న డిమాండ్ రకరకాల వాదనలు తెరపైకి వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శలు కూడా ఎదుర్కొంటుంది. మరోవైవు ముంచుకొస్తున్న పార్లమెంట్ ఎన్నికలు భవిష్యత్తులో టిఆర్ఎస్ రాజకీయ భవితవ్యాన్ని నిర్ణయించే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మహాత్మ జ్యోతిబావూలే విగ్రహ ఏర్పాటు రాజకీయం ఎంతవరకు ఫలితాలు ఇస్తుందో తేలాలంటే మరికొన్ని నెలలు గడవాల్సిందే.

# దిక్కు తోచక మీడియాపై దాడులు!

● పదే పదే విచక్షణా జ్ఞానం కోల్పోతున్న పాలకవర్గాలు ● రాష్ట్ర చరిత్రలో లేని విదంగా జర్నలిస్టుల పై, పత్రికల పై దాడులు ● చేస్తున్న విధ్వంసాలు ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం ● .ప్రశ్నించడం ప్రజాస్వామ్య హక్కు, జర్నలిస్టుల విధి,వాళ్ళ బాధ్యత ● మీడియా గొంతు నులిమెందుకు జీఓ 2340 జారీ



నీరుకొండ ప్రసాద్
9849625610

విచక్షణా జ్ఞానం కోల్పోవడం రెండు సందర్భాల్లో మాత్రమే జరుగుతుంటుంది. ఒకటి ఎదుటివారిని ఏదో విధంగా దెబ్బతీసి తాము ప్రయోజనం పొందాలను కొన్నప్పుడు,రెండవది తాము ఆత్మ రక్షణ లో పడి నైతిక బలం కోల్పోయి తమ కోటలకు బీటలు వారే ప్రమాదం ఏర్పడినప్పుడు ఇటువంటి వినాశకాల విపరీత బుద్దులు వుడతాయి.రాష్ట్ర వ్యాప్తంగా తన పరిపాలన పట్ల పెరుగుతున్న వ్యతిరేకత పట్ల జగన్ శిభిరంలోకలవరం మొదలైంది. తన ప్రభుత్వానికి చరమ గీతం పాడేందుకు ప్రజలు సిద్దపడుతున్నారన్నవిషయం గ్రహించిన జగన్ లో,పార్టీ శ్రేణుల్లోఅక్కసు,అసహనం పెరిగిపోతున్నాయి. నిరాశ, నిస్పృహలు అలుముకుంటున్నాయి.అందుకే ఆ విషయాన్ని గుర్తించిన వైసిపి నాయకులు విజ్ఞత కోల్పోయి మీడియా వ్యవస్థల పై,విలేకర్ల పై దాడులకు తెగబడుతున్నారు. జగన్ ఏలుబడిలో పత్రికా స్వేచ్ఛపై ఎన్నడూ లేనంతగా దాడులు పెరిగిపోయాయి. రాష్ట్ర చరిత్రలో ఈ విదంగా జర్నలిస్టుల పై,పత్రికల పై దాడులు జరగలేదు.విలేకర్ల పై హత్యాయత్నాలకు పాల్పడటం, పత్రికా కార్యాలయాల పై రాళ్ళ దాడులు చేయించడం వంటి ఫ్యాక్షన్ సంస్కృతి గతంలో ఎన్నడూ లేదు.రాష్ట్రంలో పేపర్ ఆఫీసులు,జర్నలిస్టులు పై జరుగుతున్న దాడులను చూస్తే అసలు పత్రికా స్వేచ్ఛ ఉన్నదా అన్న అనుమానం కలుగుతుంది. అనంతవురం జిల్లా రాప్తాడులో సీఎం జగన్ నిర్వహించిన సిద్ధం సభలో వెళ్లిపోతున్న జనం ఫొటోలు తీసినందుకు ఆంధ్రజ్యోతి పత్రిక ఫొటో జర్నలిస్టు పై వైసీపీ మూకలు జెండా కర్రలతో దాడి చేయ్యడం,వెంటాడి కొట్టడం,కింద పడేసి కాలితో తొక్కుతూ చంపే ప్రయత్నం చెయ్యడం దుర్మార్గం వైసిపి నాయకుడు అవినీతి,అక్రమాలు కళ్ళకు కట్టేలా కథనం రాసినందుకు కర్నూలు లో వందల మంది వైసిపి గుండాలు ఈనాడు కార్యాలయం పై దాడి చేసి విధ్వంసం చెయ్యడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం. విలేకర్ల పై భౌతిక దాడులు చెయ్యడం అనాగరికం. ప్రజాస్వామ్యం లో నిజాలను ప్రజలకు తెలియజేసే బాధ్యత జర్నలిస్టులదే అలాంటి వారిపై అమానుషంగా దాడి చేయడం వైసిపి విష సంస్కృతికి నిదర్శనం.గతంలో ఎన్నడూ లేని విధంగా పాత్రికేయులపై వైసీపీ ప్రభుత్వ హయాంలో దాడులు తీవ్రం అయ్యాయి. ఆంధ్రజ్యోతి ఫొటో జర్నలిస్టు పై వైసిపి గుండాలు దాడి చేసిన తీరు వాళ్ళ ఉన్మాదానికి పరాకాష్ట .ప్రశ్నించడం ప్రజాస్వామ్య హక్కు, జర్నలిస్టుల విధి,వాళ్ళ బాధ్యత, అధికారంలో ఉన్నవారు హక్కులను కాపాడాలి. కానీ దానిని విస్మరించి విచక్షణ కోల్పోయి. దాడులకు తెగబడటం దారుణం. పత్రికా విలేకరులకే స్వేచ్ఛలేక పోతే సామాన్యుల పరిస్థితి ఏమిటి ?

ప్రభుత్వ నిర్వాకాన్ని ప్రశ్నిస్తే,విమర్శిస్తే,నిరశిస్తే తట్టుకోలేక విశక్షణా రాహిత్యంతో ప్రజాస్వామిక హక్కుల పీక నులిమి వేయడానికి సిద్దపడింది జగన్ ప్రభుత్వం. ప్రశ్నించే గొంతులను,మీడియాను ఏదో ఒక విధంగా అణచి వెయ్యడమే ఎజెండాగా పెట్టుకొన్నారు. మీడియా తమ ఫీఠాలకు బీటలు బారుస్తుందన్న భయంతో , తమతప్పులు ఎత్తి చూపే మీడియా ఉండకూడదు. తమ తప్పులు రాసే కలాలు ఉండకూడదు, ప్రశ్నించే గొంతులు ఉండకూడదు అన్న విధంగా వ్యవహరిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు మెరుగైన సేవలందించి వారి అభిమానం పొందాల్సిన వారు పగ, ప్రతీకారాలతో,అధికార బలంతో మీడియాను అణచి వేసి తానూ బలపడాలను కోవడం చేతకాని తనం అవుతుంది. ప్రజల పక్షాన నిలుస్తున్న మీడియా పై దాడులు చేసే పాపకార్యానికి వూనుకోవడం బాధాకరం. ప్రజలకు దన్నుగా నిలుస్తున్న మీడియా పై దాడి చేస్తున్నారు . పత్రికా స్వేచ్ఛను,భావ ప్రకటనా స్వాతంత్రాన్ని కబళించే కుట్రలకు పాల్పడుతున్నారు.తమకు ఎదురు రావడమే మహాపరాధమన్నట్లు వ్యవహరిస్తూ రాజ్యాంగం ప్రసాదించిన మౌలిక హక్కులను కాల రాస్తున్నారు. పత్రికలు తీవ్రంగా విమర్శించి నప్పుడే పత్రికా స్వాతంత్రానికి నిజమైన గౌరవం దక్కినట్లు అన్నారు మహాత్మాగాంధి.ఆ స్ఫూర్తి పత్రికల తో పాటు ఎలక్ట్రానిక్ ప్రసార మాధ్యమాల్లో పరిమళించి నప్పుడే భావ ప్రకటనా స్వేచ్ఛ గుబాళిస్తుంది.అత్యున్నత రాజ్యాంగం గల దేశం మనది.అది వ్యక్తి స్వేచ్ఛకు బరోసాగా నిలుస్తుంది. మీడియా గొంతు నులిమెందుకు జీఓ 2340 జారీ చేసింది జగన్ ప్రభుత్వం.నిజం మాట్లాడినా,నిజాలు రాసినా,చూపినా ఏకంగా అక్రమ కేసులు పెడుతూ.దాడులకు దిగుతున్నారు. పత్రికా స్వేచ్ఛస్వాతంత్రాల పై కత్తి కట్టి మీడియా స్వాతంత్రానికి సమూలంగా గోరీకట్టే నిరంకుశ దొరణిని తుంచి వెయ్యకపోతే ప్రజాస్వామ్యం మనుగడ సాగించదు.నిరంకుశానికి, అహంకారానికి చిరునామాగా నిలిచిన జగన్కి అసలు ప్రజాస్వామ్య లక్షణాల పొడ గిట్టదు. కానీ ప్రభుత్వ అవినీతి, అక్రమాలు ఎత్తిచూపడం మీడియా వృా ఎత్తి ధర్మం, అవి పట్టించుకోకుండా మీడియా మౌనంగా వుంటే ప్రభుత్వ చేస్తున్న నేరాల్లో, ఘోరాల్లో పాలు పంచుకున్నట్లే అవుతుంది.

ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల సభల్లో ఫొటోలు తీసే ఆస్కారం లేకపోతే ఇక ఎన్నికలు ఎందుకు? ప్రభుత్వం ఎందుకు? జగన్ తనది రాచరిక పాలన అనుకొంటున్నారా ? ఆయన పెత్తందారులను మించిపోవడమే కాదు నియంతలా వ్యవహరిస్తున్నారు,మీడియా,ప్రతిపక్షాలు తనకు,తన ప్రభుత్వానికి భజన చేయాలని భావిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో అదెలా సాధ్యం?మీ సొంత మీడియా ప్రతిపక్షం పై,ఇతర మీడియా వ్యవస్థల పై నిత్యం విషం కక్కడం లేదా ? తమ లోపాలను ఎత్తిచూపితే సవరించు కోవడం విజ్ఞులు లక్షణం. అలా కాకుండా మమ్మల్నే ప్రశ్నిస్తారా?ఫొటోలు తీస్తారా? అంటూ దాడులకు తెగబడతారా? ఉన్నది ఉన్నట్లు చూపిస్తే,ఉన్నది ఉన్నట్లు రాస్తే ఉలుకెందుకు? వాస్తవాలను విస్మరించి అంతా బ్రమ్మాండం అని,ఇతరులు కూడా ఆదే నమ్మాలని,తన మీడియా చెప్పేవే వాస్తవాలని,అవే చూడాలని,అవే చదవాలని జగన్ ముతా భావిస్తుందా? ప్రతి పక్షాన్ని,నచ్చని మీడియాను అణచివేత కోసమే అధికారంలోకి వచ్చినట్లు కనిపిస్తుంది తప్ప,ప్రజలను ఉద్ధరించడానికి వచ్చినట్లు లేదు. పాలనా వైఫల్యాలను,అక్రమాలను,అవినీతిని దాచిపెట్టి జనాన్ని కుడి, ఎడమల దగా చెయ్యాలన్న దురుద్దేశ్యంతో మీడియా పై దాడులు చేస్తున్నారు.తప్పును తప్పుగా చెప్పకూడదు,చూపకూడదు అంటే ఇక ప్రజాస్వామ్యం ఎందుకు? మీరు ఏం చేసినా నోరు ఎత్తవద్దని హుకూం జారీ చేస్తే మీడియా చెతులు కట్టుకుని నిలబడలా?నిజాలు ప్రజల ముందుంచడం మీడియాది నేరమా? ప్రభుత్వ వైఫల్యాలు లేనప్పుడు,మీ పరిపాలన బ్రమ్మాండం అయినప్పుడు మీడియా అంటే అంత అసహనం ఎందుకు?మీడియా నోరు,కళ్ళుచెవులు మూస్తే ప్రజలకు దిక్కెవ్వరు? ఒక పక్కన అంతా బ్రమ్మాండం అని చెప్పుకుంటూ,సిద్ధం అంటూ సవాళ్లు వేస్తూ,చేతులు మడత వేస్తూ మీడియాకు ఎందుకు భయపడుతున్నారు? అవినీతి డబ్బుతో రాజకీయ ప్రయోజనాలకోసం రూ1246 కోట్ల విలువైన మీడియా సామ్రాజ్యం స్థాపించి నచ్చని మీడియా పై, ప్రతిపక్షం పై మీరు విషం కక్కువచ్చా? మీ సొంత మీడియాలో నిరాధారా ఆరోపణలతో కధనాలు రాయవచ్చు,చూపవచ్చా?. కానీ మీ ప్రభుత్వంలో జరుగుతున్న తప్పులను, అక్రమాలను,అవినీతిని ఇతర మీడియా సంస్థలు రాయకూడదు,చూపకూడదా? పత్రికలూ,కొన్ని టీవీ చానల్స్ ప్రజాహితం కోసం, ప్రజల్ని చైతన్యం చేయడం కోసం పనిచేస్తాయి. కావునా పత్రికా స్వేఛ్ఛ కు సంకెళ్లు వేస్తే వుట్టగతులు ఉండవ నే విషయాన్ని జగన్ గుర్తించాలి. అన్యాయాలకు,అవినీతికి,అరాచకానికి ,చేతకాని తనానికి భజన చేయడానికి మీడియా మీ గడిలో బానిస కాదు? అసమర్ధ పాలనతో మసక బారిన ప్రతిష్టను కాపాడుకోవడానికి, రాష్ట్రాన్నిఅధోగతి పాలు చేసిన పాపం తనకు చుట్టుకో కుండా వుండేందుకు మీడియా పై,విలేకర్లు పై దాడులకు తెగబడటం జగన్ పాలనలో పరాకాష్టకు చేరింది.

# జనగణనలో కులగణనతోనే జన సంక్షేమం

జనగణన ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుకు దిక్సూచిగా పనిచేస్తుంది. ప్రజాస్వామ్య దేశాల్లో సామాన్యుని సాధికారిత యువజన సాధికారిత మహిళా సాధికారిత సాధనకు జనగణన సమాచారాన్ని సమకూరుస్తుంది.భారత దేశంలో ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి బృహత్తర జనగణన నిర్వహిస్తారు. 2021 లో జరుగవలసిన జనగణన పదే పదే వాయిదా పడుతుంది.కోవిడ్ కారణంగా భారత్ లో జనగణన వాయిదా పడినప్పటికి. అమెరికా' చైనా' బ్రిటన్ 'బంగ్లాదేశ్ నేపాల్ దేశాలు మహమ్మారికి వెరువకుండ జనగణన కార్యక్రమాన్ని పూర్తి చేసి అభివృద్ధి ప్రణాళికలను అమలు చేస్తూ ముందుకు వెళుతున్నాయి. భారత దేశములో జనగణన చేపట్టాలన్న స్వచ్ఛంధ సంస్థల పౌర సమాజం చేస్తున్న ఆందోళన ఒత్తిడిని ప్రభుత్వం పెడచెవిన పెట్టడం శోచనీయం. మేము ఎంతో మా వాటా అంత అన్న నినాదంతో బి' సి వర్గాలు చేస్తున్న పోరాటాలు దేశ వ్యాప్తంగా రాజ్యాదికారంలో బలహీన వర్గాల వాటా కోసం ఉద్యమాలు ఉధృతంగా సాగుతున్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసే దాకా వెనక బడిన వర్గాల కుల గణన వాయిదా వేయాలని ప్రభుత్వం భావించడమే జనగణనలో అసాధారణ జాప్యానికి కారణమనే వాదనలు సామాజిక రాజకీయ వేత్తలు వ్యక్తం చేస్తున్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర భారత్ లో జరిగిన అభివృద్ధి ఫలాలు ప్రజా సంక్షేమ ఫలాలు అన్ని వర్గాలకు సరైన విధంగా ఆశించిన స్థాయిలో అందని అంశాలు బయటపడతాయనే ఆందోళన జనగణన వాయిదాకు కారణం కావచ్చును అనే వాదనలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వం జనగణన కార్యక్రమాన్ని వాయిదా వేయడం వల్ల దేశములో పేదరికం' నిరుద్యోగం ఆర్థిక అసమానతలు 'వలసలు ' ఆకలి చావులు 'బాలకార్మికులు గ్రామీణ పట్టణ వ్యత్యాసాలు విధ్య వైద్య సౌకర్యాలు అవస్థాపన సౌకర్యాలు ప్రాంతీయ అసమానతల వ్యాప్తిని తీవ్రతను అంచనా వేయలేక పోవడం వల్ల అభివృద్ధి మందగిస్తుంది.జనగణన సమాచారం ఆధారంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ నిధులు ఇతర వనరుల కేటాయింవు నియోజక వర్గాల హద్దుల నిర్ణయం ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన ఆర్థిక.వికేంద్రీకరణ స్థానిక సంస్థల సాధికారిత సహజవనరుల వినియోగం వనరుల కేటాయింవు పంపిణీ ఏవిధంగా జరుగుతుంది అనే సమాచారం తెలుస్తుంది. గ్రామ పట్టణ మున్సిపల్ వార్డ్ స్థాయిలో విధ్య వైద్య తాగు నీరు రవాణా రోడ్లు మౌలిక సదుపాయాల కు సంబంధించిన సమాచారం జనగణన ద్వారా తెలుసుకోగలరు. 1990 సంవత్సరంలో భారత్ లో లింగ నిష్పత్తి దెబ్బతింటుందని జనగణన ద్వారానే తెలిసింది. గర్భములో పెరిగేది ఆడ పిల్ల అని తెలియగానే బ్రూణ హత్యాలకు పాల్పడటం వల్ల స్త్రీ పురుష నిష్పత్తి లో అసమానతలు చోటుచేసుకున్నాయి . ప్రభుత్వం ఆడ శిశువుల హననాన్ని నిషేధించింది. భేటీ బచావో భేటీ పడావో వంటి కార్యక్రమాలకు దేశములోఆర్థికంగా పారిశ్రామికంగా వెనుకబడిన జిల్లాల గుర్తింవు స్వచ్ఛ బారత్ కార్యక్రమాలకు జనగణన ప్రేరణగా నిలిచింది. జాతీయ స్థాయిలో ప్రభుత్వ పంపిణీ వ్యవస్థకు పేదలకు ఉచిత ఆహార పంపిణీ గ్యాస్ కనెక్షన్ ఆహార భద్రత చట్టానికి జనగణన వల్ల వచ్చిన సమాచారం చాలా ఉపయోగపడ్డది.కుల గణన ఒక ప్రజాస్వామిక అవసరం . భారత దేశ జనగణన బ్రిటిష్ వారు పన్నుల వసూలు కొరకు 1866 లో చేశారు. బ్రిటిష్ వారు 1931 వరకు కులాల వారి జనగణన పద్ధతిని కొనసాగించారు జనాభాలో కుల గణన చివరిసారి బ్రిటిష్ వాళ్ళ హయంలోనే జరిగింది. నేటి వరకు భారత ప్రభుత్వం దగ్గర బ్రిటిష్ వారు చేసిన కుల గణన సమాచారమే అందుబాటులో వుండంవెనక బడిన కులాల అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి వున్న నిర్లక్ష్యానికి నిదర్శనం. దేశం లోని వివిధ రకాల సామాజిక కులాల సంక్షేమ కోసం అమలవుతున్న పథకాలు రాజ్యాంగ నిర్మాణ అనంతరం అమలు అవుతున్న రిజర్వేషన్స్ గత 90 యేళ్ల నాటి కులాల డాటా ( సమాచారం) నే ప్రాతిపదిక కావడం శోచనీయం.హరిజన గిరిజనులకు వారి జనాభా ఆధారంగా రిజర్వేషన్స్ అమలు చేయాలన్న రాజ్యాంగ నియమావళి మాత్రమే అమల్లో ఉంది. ,1931 నాటి జనగణన ప్రకారం బి'సి కులాల జనాభా62 శాతం ఉన్నట్లు మండల్ కమిషన్ తేల్చింది.జనగణన ద్వార దేశ మానవ వనరుల అభివృద్ధి సామాజిక 'ఆర్థిక రాజకీయ సాంస్కృతిక పరిస్థితులు మానవాభివృద్ధి కి వనరులకు మధ్య సమతుల్యత . ఏర్పడే అవకాశం ఉంది.

దేశ వ్యాప్తంగా జనగణన లో కుల గణన చేయాలన్న డిమాండ్ ఊపదుకుంది. కుల గణన చేపట్టటానికి జనగణన అంశాలలో కులగణన అంశాన్ని అధనంగా చేర్చితే సరిపోతుంది.అనేక పార్టీలు సామాజిక కుల సంఘాలు కుల ఆధారిత జనగణన కొరకు ఒత్తిడి చేశాయి.2011 జనాభా లెక్కల సందర్భములో బలంగా చేసిన డిమాండ్ ను 2018 లో కులగణనకొరకు ప్రభుత్వం ఒప్పుకుంది. కేంద్ర ప్రభుత్వం సుప్రీమ్ కోర్ట్ కు కులగణన సమాచారాన్ని ఇవ్వలేమని పాలన పరమైన చిక్కులు సంక్లిష్టత ఉందని కుల గణన సమాచారాన్ని బయటకు చెప్పడం సున్నిత అంశమని అనాసక్తి వ్యక్తం చేసింది. కులగణన ద్వారా దేశములో కులతత్వం పెరుగుతుందనికుల వ్యవస్థ సుస్థిరతకు దోహద పడుతుందనే బావన కలుగుతుందని సాకులు చెబుతుంది.కేంద్ర ప్రభుత్వ వైఖరి బి ,'సి వర్గాలకు ఆశనిపాతంగా పరిణమించింది. సార్వత్రిక ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఆయా నియోజక వర్గాల్లో కులం ఆధారంగా జనాభా కుల ఓటర్ల ఆధారంగా అభ్యర్థులకు టిక్కెట్లు కేటాయిస్తున్నారు. అప్పుడు కులతత్వం అడ్డు రాధా? కులగణనచేస్తేనే కుల వ్యవస్థ బలపడుతుందా? రాజకీయ పార్టీలు అవలంభిచే దంద్వ వైఖరి సరైంది కాదు. కులాల ఆధారంగా జనాభా లెక్కలు జరిగితే రిజర్వేషన్ పరిధి 50 శాతం పైగా పెంచాలన్న డిమాండ్ ఉద్రుత మౌతుంది .విధ్య వైద్య రాజకీయ రంగాల్లో మరింత ప్రాతినిధ్యం పెంచాలన్న డిమాండ్ పెరుగుతుందన్న అక్కసు ప్రభుత్వానికి వుంది.అక్స్ ఫామ్ నివేదిక 2020 ప్రకారం దేశ జనాభాలో 10 శాతం దగ్గర74.3శాతం సంపద40 శాతం జనాభా దగ్గర22.9 శాతం మరో 50 శాతం జనాభాకు కేవలం2.8 శాతం సంపద వుందని పేర్కొంది2018 సావిత్రి భాయి వూలే జె 'ఎన్ యు' దళిత స్టడీస్ సంస్థ జరిపిన అధ్యయనంలో సంపద యాజమాన్యం అసమానతలు సామాజిక పరమైన అంశాలు అధ్యయనంలో ఇలాంటి వాస్తవాలు బయటపడ్డాయి. సుప్రీమ్ కోర్ట్ పలు సందర్భాల్లో కొత్తగా రిజర్వేషన్స్ ఇవ్వాలంటే విశ్వసనీయమైన గణాంకాలు వుండాలని ఇది రాజ్యాంగ అనివార్యం అని ప్రభుత్వానికి సూచించింది.
కేంద్ర హోం మంత్రిత్వ శాఖ' సెన్సెస్ కమిషనర్ కేంద్ర గణాంక కార్యాలయం
జాతీయ గణాంక కమీషన్ల సమన్వయంతో జనగణనలో బాగంగా కులగణన చేపట్టడానికి కార్యాచరణ ప్రణాళికను అమలు చెయ్యాలి.ప్రభుత్వం ఆధునిక డిజిటల్ టెక్నాలజీ కృత్రిమ మేదాను ఉపయోగించి కులాల వారి డాటా సమాచారాన్ని సేకరించాలి.జాతీయ గణాంక కమీషన్కు చట్టబద్ధత స్వతంత్ర ప్రతపత్తి కలిపించాలి.జనగణన కులగణను నిర్దిష్ట కాల వ్యవధిలో నిర్వహించే విధంగా చట్టం చెయ్యాలి.

నేదునూరి కనకయ్య, 9440245771

# బిజినెస్

## ఈ ఆర్థిక ఏడాదిలో జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 28% వృద్ధి

బెంగళూరు : జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు జరిగిన సమావేశంలో, డిసెంబర్ 31, 2023తో ముగియనున్న మూడవ త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు సంబంధించి ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను ఆమోదించింది.
బ్యాంకు పనితీరుపై , జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఎండి మరియు సిఈఓ అజయ్ కన్వాల్ మాఈట్లాడుతూ , మేము మా షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు ప్రయాణంలో ఒక కొత్త మైలురాయిని సూచిస్తూ, జాబితా చేయబడిన సంస్థగా మా మొదటి త్రైమాసిక ఫలితాలను ప్రకటించాము. కస్టమర్లు మరియు ఎంఎస్ఎంఈల ద్వారా మా ఉత్పత్తులు మరియు సేవలకు బలమైన అంగీకారంతో మధ్యస్థ భారతదేశం అందించిన భారీ సామర్థ్యాన్ని మా వృాఎద్ధి ప్రతిబింబిస్తుంది. పటిష్టమైన రిస్క్ మేనేజ్మెంట్, డిజిటల్ మరియు కస్టమర్ సర్వీస్పై మా నిరంతర దృాఎష్టి ఈ ప్రయాణంలో మాకు అద్భుతంగా సహాయపడిందని తెలిపారు

JANA
Jana Small Finance Bank
likho apni kahaani

### టాప్ 10 ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్లలో
## బజాజ్ అలయన్జ్ లైఫ్ ఇన్సూరెన్స్

LIFE GOALS. DONE.
BAJAJ | Allianz
Bajaj Allianz Life Insurance Co. Ltd.

పూణే దేశంలోని ప్రముఖ ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్లో ఒకటైన బజాజ్ అలియాంజ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, దాని పరివర్తన ప్రయాణం ద్వారా తన వ్యాపార పారామితులను మెరుగుపరుచుకుంటూనే ఉంది. 2024 ఆర్థిక ఫలితాలు జీవిత బీమా పరిశ్రమలోని ఇతర ప్రైవేట్ ప్లేయర్లతో పోలిస్తే దాని అత్యుత్తమ పనితీరును ప్రదర్శిస్తాయి. 2024 కోసం కంపెనీ యొక్క వ్యక్తిగత రేటింగ్ పొందిన కొత్త వ్యాపారం గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 24% పెరిగింది. ఇది పరిశ్రమ సగటు చూపిన వృాఎద్ధికి దాదావు మూడు రెట్లు. బజాజ్ అలయన్జ్ లైఫ్ ఇన్సూరెన్స్ మూడు సంవత్సరాల వ్యక్తిగత రేటెడ్ కొత్త వ్యాపారం లో 39% కాంపౌండ్ వార్షిక వృాఎద్ధి రేటు ( ప్రైవేట్ జీవిత బీమా సంస్థ యొక్క బలమైన వృాఎద్ధి పథాన్ని మరింత పునరుద్ఘాటిస్తుంది

## సరికొత్త శాంసంగ్ గెలాక్సీ ఫిట్3 వచ్చేసింది




గురుగ్రామ్ దేశం లోని అతిపెద్ద వినియో గదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ , గెలాక్సీ ఫిట్3ని విడుదల చేయబోతు నట్లు వెల్లడించింది, ఇది శాంసంగ్ యొక్క అధునాతన ఆరోగ్య-పర్యవేక్షణ సాంకేతికతను ప్రజాస్వామీకరించే దాని సరికొత్త ఫిట్నెస్ ట్రాకర్. ప్రతి ఒక్కరూ తమ ఉత్తమ అనుభూతిని పొందేలా మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించేలా చేస్తుంది. గెలాక్సీ ఫిట్3 అనేది శాంసంగ్ యొక్క తాజా వెరబుల్ డివైజ్. ఇది విస్తృాఎత స్థాయి డిస్ప్లేతో అల్యూమినియం బాడీని కలిగి ఉంది, వినియోగదారులు తమ ఆరోగ్యం మరియు సంరక్షణ డేటాను - రోజువారీ వ్యాయామాల నుండి ప్రశాంతమైన నిద్ర వరకు - నేరుగా వారి మణికట్టు నుండి, రోజంతా ట్రాక్ చేయడానికి అనుమతిస్తుంది.
ఈ కొత్త వెల్నెస్ యుగంలో, వినియోగదారులు తమ ఆరోగ్యంపై మరింత సమగ్రమైన అవగాహనను కోరుకుంటున్నారు. వారి వెల్నెస్ ప్రయాణంలో వారికి సహాయపడటానికి, అధునాతన ఆరోగ్య పర్యవేక్షణ సాధనాలను అందించడానికి శాంసంగ్ కట్టుబడి ఉంది అని శాంసంగ్ ఇండియా ఎంఎక్స్ బిజినెస్ సీనియర్ డైరెక్టర్ ఆదిత్య బబ్బర్ అన్నారు. మా సరికొత్త ఫిట్నెస్ ట్రాకర్గా, గెలాక్సీ ఫిట్3 రోజువారీ వెల్నెస్ను ప్రోత్సహించే మరియు ప్రతి ఒక్కరూ తమ ఉత్తమమైన అంశాల దిశగా పని చేయడానికి ప్రేరేపించే వనరులను అందించడంలో మా నిబద్ధతను నొక్కి చెబుతుంది అని అన్నారు

## ఏఐసీటీఈతో సర్వీస్నౌ భాగస్వామ్యం




ప్రముఖ డిజిటల్ వర్క్ఫ్లో కంపెనీ సర్వీస్నౌ, తమ సర్వీస్నౌ ప్లాట్ఫారమ్ పై మొదటి సంవత్సరంలో 10,000 మంది విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ)తో ఈరోజు అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకం చేసింది. ఈ ఎంఓయూ మూడు సంవత్సరాలలో 25,000 మంది విద్యార్థులను నైపుణ్య వంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో చేసుకున్న వ్యూహాత్మక భాగస్వామ్యంలో మొదటి అడుగు.
భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నైపుణ్యాలు మరియు సామర్థ్యాలను అందిస్తూనే, ప్రపంచ మరియు కేంద్రీకృాఎత అభ్యాసాన్ని విద్యార్థులకు ఈ భాగస్వామ్యం అందిస్తుంది. ఈ ఎంఓయూ నౌ లెర్నింగ్ ప్లాట్ఫారమ్లో సర్వీస్నౌ అడ్మినిస్ట్రేటర్ మరియు డెవలపర్ కోర్సులను అందుబాటులోకి తీసుకురావటం ద్వారా నిరంతర విద్యా మార్గాన్ని సృాఎష్టిస్తుంది. ముఖ్యముగా, విద్యార్థులు అభివృాఎద్ధి చెందుతున్న ఏఐ సాంకేతికతలకు పరిచయం చేయబడతారు, సంభావ్య ఉద్యోగులందరికీ అవసరమైన, విలువైన పరిజ్ఞానం అందిస్తారు. ఇది వేగవంతమైన డిజిటల్ కెరీర్ మార్గాలకు దారితీసే డొమైన్ నిర్దిష్ట నైపుణ్యాల ద్వారా సంపూర్ణం గా విద్యార్థులకు అభివృాఎద్ధిని అందించే ఏఐసీటీఈ యొక్క దృాఎష్టికి అనుగుణంగా ఉంది.

## భారతీయ పర్యాటకులకు దుబాయ్ ఐదేళ్ల బహుళ-ప్రవేశ వీసా



దుబాయ్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకానమీ అండ్ టూరిజం విడుదల చేసిన తాజా సమాచారం ప్రకారం, జనవరి మరియు డిసెంబర్ 2023 మధ్య భారతదేశం నుండి 2.46 మిలియన్ల ఓవర్నైట్ సందర్శకులను దుబాయ్ స్వాగతించింది. ఇది కోవిడ్ మహమ్మారి పూర్వ కాలంతో పోల్చితే చెప్పుకోదగిన 25% వృాఎద్ధిని ప్రదర్శిస్తుంది. అసాధారణమైన 34% ఇయర్ ఆన్ ఇయర్ వృాఎద్ధితో, ఇండియా నుండి పర్యాటకులు దుబాయ్ సందర్శించారు. సేవా అభ్యర్థనను స్వీకరించి, అంగీకరించిన తర్వాత రెండు నుండి ఐదు పనిదినాలలోవు జారీ చేయబడిన వీసా, దాని హోల్డర్ని 90 రోజుల పాటు దేశంలో ఉండడానికి అనుమతిస్తుంది, అదే వ్యవధికి ఒకసారి పొడిగించవచ్చు, మొత్తం బస 180 రోజులకు మించకుండా ఉండేలా ఈ వీసా జారీ చేస్తారు. దుబాయ్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకానమీ అండ్ టూరిజం, ప్రాక్సిమిటీ మార్కెట్స్ రీజినల్ హెడ్ బాదర్ అలీ హబీబ్ మాట్లాడుతూ : భారత దేశంతో దాని దీర్ఘకాల సంబంధాన్ని విలువైనదిగా దుబాయ్ భావిస్తుంది. ఐదు సంవత్సరాల బహుళ ఎంట్రీ వీసా కార్యక్రమం భారత్తో ఇప్పటికే ఉన్న సంబంధాలను మరింతగా పెంచుకునే దిశగా వేసిన వ్యూహాత్మక అడుగును సూచిస్తుంది. ఈ చారిత్రాత్మక మైలురాయి భారతీయ పర్యాటకులకు సుదీర్ఘమైన మరియు మరింత సుసంపన్నమైన అనుభవానికి తలుపులు తెరవడమే కాకుండా, పెరిగిన ఆర్థిక సహకారానికి వేదికను అందిస్తుంది.. అని అన్నారు.

## జీ సినిమాలో సినిమాగా అహ నా పెళ్లంట వెబ్ సిరీస్




హైదరాబాద్ : ఈ లీవు సంవత్సరాన్ని మరింత స్పెషల్గా మార్చేందుకు ఫిబ్రవరి 29న ప్రేక్షకులకు అదిరిపోయే సర్ప్రైజ్ ఇవ్వడానికి జీ సినిమాలు సిద్ధంగా ఉంది. సరికొత్త సూపర్హిట్ సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తు న్న జీ సినిమాలు జీ 5 ఒరిజినల్ వెబ్ సిరీస్ -అహ నా పెళ్లంట మొత్తం సీజన్ని సినిమాగా అందించనుంది. జీ5లో అత్యధికంగా వీక్షించిన తెలుగు సిరీస్ అహ నా పెళ్లంట ఫిబ్రవరి 29 గురువారం మధ్యాహ్నం 12 గంటలకు, మీ జీ సినిమాలులో!
ఓటీటీ జీ5 వేదికగా వీక్షకులను ఆకట్టుకున్న సూపర్ హిట్ వెబ్ సిరీస్ అహ నా పెళ్లంట బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు జీ సిని మాలు వేదికగా ప్రసారం కానుంది. ఓ మధ్య తరగతి కుటుంబానికి సంబంధించిన కథను ఓ పెద్ద ట్విస్ట్తో చెప్పే కథే అహ నా పెళ్లంట.
జీ5 ఒరిజినల్ వెబ్ సిరీస్ అహ నా పెళ్లంటలో హీరో రాజ్ తరుణ్ తల్లిగా ప్రముఖ నటి ఆమని నటించగా, నటుడు హర్షవర్ధన్ తండ్రి పాత్రలో నటించారు. భావోద్వేగాల సమ్మేళనంగా రూపొందిన ఈ సినిమాకు సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించారు.

## బిలాస్పూర్ ఎయిమ్స్లో పవర్గ్రిడ్ విశ్రమ్ సదన్కు శంకుస్థాపన



బిలాస్పూర్ ఎయిమ్స్ పవర్గ్రిడ్ విశ్రమ్ సదన్కు రాజ్యసభ భ్యులు ఎపి. నడ్డా శంకుస్థానపన చేసారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రి డాక్టర్. మన్సుఖ్ ఎల్. మాండవ్య రసాయన మరియు ఎరువులు, ఎస్హెచ్ అనురాగ్ సింగ్ ఠాకూర్, కేంద్ర సమాచార మరియు ప్రసార శాఖమరియు యువజన వ్యవహారాలు క్రీడల మంత్రి, శ్రీ జైరాం ఠాకూర్, హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు మరియు మాజీ ముఖ్యమంత్రి, . ఆర్.కె.త్యాగి, పవర్గ్రిడ్ సీఎండీ, డాక్టర్ యతీంద్ర ద్వివేది, డైరెక్టర్ (పర్సనల్) పవర్గ్రిడ్, డాక్టర్ (ప్రొఫె.) వీర్ సింగ్ నేగి, ఎయిమ్స్ బిలాస్పూర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, పవర్గ్రిడ్ మరియు ఎయిమ్స్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

### సోహమ్ అకాడమీ సహకారంతో
## సింక్రోనీ తొలి రోబోటిక్స్ హ్యాకథాన్



హైదరాబాద్ - సోహమ్ అకాడమీ సహకారంతో ప్రీమియర్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ సింక్రోనీ, తమ సిటిజెన్షిప్ టీం ప్రారంభించిన వినూత్న కార్యక్రమంలో వినూనుత్నమైన రోబోటిక్స్ హ్యాకథాన్ను నిర్వహించింది.
ఈ హ్యాకథాన్ లో హైదరాబాద్ మరియు సమీప జిల్లాల్లోని 10 పాఠశాలల నుండి 7 మరియు 8 తరగతులకు చెందిన 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారి సృాఎజనాత్మకత మరియు ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఇది వేదికను అందించింది. సాంప్రదాయ పాఠశాల ప్రాజెక్ట మాదిరిగా కాకుండా, ఈ ఈవెంట్ కార్న్డోర్డ్ మరియు పాప్సికల్ స్టిక్లను మించిపోయింది.
హెచ్ ఆర్ - ఆసియా డైవర్సిటీ రిక్రూట్మెంట్ సిఓఈ లీడర్ , విపి ,కామేశ్వరి గంగాధరభట్ల, మయాట్లాడుతూ ఈ భవిష్యత్ ఇంజనీర్లు మరియు ఆవిష్కర్తలకు సాధికారత కల్పించడం ద్వారా, మేము కేవలం రోబోలను నిర్మించడం మాత్రమే కాదు; మానవాళికి ఉపయోగపడే సాంకేతికత తో ఉజ్వల భవిష్యత్తును మేము నిర్మిస్తున్నాము అ అన్నారు. ఈ రోబోటిక్స్ హ్యాకథాన్, ఈ విద్యార్థులు వాస్తవ ప్రపంచంలో వైవిధ్యం కోసం సాంకేతికతను ఎలా ఉపయోగిస్తున్నారో వెల్లడించింది. ఇంత చిన్న వయస్సులో వారి అంకితభావాన్ని చూడటం ఆనందంగా గా ఉంది. వారికి స్టీమ్ ఫీల్డ పట్ల ముందుగానే అవగాహన కల్పించటం ద్వారా, ఈ హ్యాకథాన్ ఆవిష్కరణల భవిష్యత్తును రూపొందించింది. ఇది పోటీ గురించి మాత్రమే కాదు; ఈ విద్యార్థులు రోబోటిక్స్ ప్రపంచంలోకి లోతుగా డైవ్ చేయడానికి ఇది ఒక అవకాశంగానూ నిలిచింది. వారు ప్రదర్శించిన అంకితభావం మరియు చాతుర్యం స్టీమ్ ఫీల్డను గురించి ముందుగా తెలుసుకోవటం వల్ల కలిగే లాభాల శక్తికి నిదర్శనాలు. చిన్న వయస్సులోనే సాంకేతికతకు తలువులు తెరవడం ద్వారా, మేము నిజంగా ఆవిష్కరణల పథాన్ని రూపొందిస్తున్నాము అని అన్నారు.

### 200 మిలియన్ డాలర్ల పెట్టుబడితో
## మాల్ట్ స్పిరిట్ డిస్టిలరీ ఏర్పాటు

వైన్ మరియు స్పిరిట్స్ పరిశ్రమలో గ్లోబల్ లీడర్ పెర్నోడ్ రికార్డ్ ఇండియా మహారాష్ట్రలోని నాగ్పూర్లో మాల్ట్ స్పిరిట్స్ డిస్టిలరీని ఏర్పాటు చేయడానికి మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. పారిశ్రామిక ప్రాంతంలోని బుటిబోరిలో ఉన్న ఈ డిస్టిలరీ భారతదేశంలోని అతిపెద్ద మాల్ట్ స్పిరిట్ డిస్టిలరీలలో ఒకటిగా ఉంటుంది. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 'మేక్ ఇన్ ఇండియా' విజన్కు మద్దతుగా ఈ దశాబ్దంలో పెర్నోడ్ రికార్డ్ ఇండియా ద్వారా ఏ200 మిలియన్ల డాలర్ల వరకు పెట్టుబడి పెట్టబడుతుంది. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ దేవేంద్ర ఫడ్నవీస్ మరియు పరిశ్రమల మంత్రి ఉదయ్ సమంత్, మహారాష్ట్ర ఎక్సైజ్ మంత్రి శ్రీ శంభురాజ్ దేశాయ్ మరియు పరిశ్రమలు మరియు గనుల శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ హర్షదీప్ కాంబ్లే సమక్షంలో ఎంఓయూపై సంతకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పెర్నోడ్ రికార్డ్ ఇండియా సీఈవో జీన్ టౌబౌల్,పెర్నోడ్ రికార్డ్ ఇండియా నేషనల్ కార్పొరేట్ అఫైర్స్ హెడ్ ప్రసన్న మోహిలే, పెర్నోడ్ రికార్డ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్స్ సీనియర్ వీపీ గగన్దీప్ సేథి తదితరులు పాల్గొన్నారు.




ఈ సందర్భంగా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ, ఏ రాష్ట్రమైనా అభివృాఎద్ధి చెందాలంటే మౌలిక సదుపాయాల కల్పన మొదటి మెట్టు. పెర్నోడ్ రికార్డ్ ఇండియా ఈ ప్రాంతం మరియు దేశం యొక్క ఆర్థిక మరియు నైపుణ్యాభివృాఎద్ధిలో పెట్టుబడి పెట్టాలనే మా విజన్ను విశ్వసిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. ఈ డిస్టిలరీ పునాది బలమైన ఉపాధి అవకాశాలను సృాఎష్టించడంలో మరియు అనుబంధ పరిశ్రమలు మరియు సేవల వృాఎద్ధికి సహాయం చేస్తుంది. మరియు ముఖ్యంగా ఈ ప్రాంతంలోని వేలాది మంది రైతులు స్థిరమైన ఆదాయాన్ని పొందేందుకు మరియు వ్యవసాయ వైవిధ్యం మరియు స్థిరత్వాన్ని తీసుకురావడానికి ఇది సహాయపడుతుందని వివరించారు.

## క్లిక్స్ కేపిటల్ జజ్బాను కొత్త మార్కెటింగ్ ప్రచారం




న్యూఢిల్లీ, : భారతదేశంలో అత్యంత వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న కొత్త-యుగం ఎన్బిఎఫ్సిలలో ఒకటైన క్లిక్స్ కేపిటల్ కొత్త ప్రచార 'హర్ జజ్బే కే లియే'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. వ్యాపార రుణాలు, పాఠశాల ఫైనాన్సింగ్, ఆస్తిపై రుణం మరియు ఆరోగ్య సంరక్షణ పరికరాల ఫైనాన్స్ ద్వారా ఉద్వేగభరితమైన వ్యాపార యజమానులు, వ్యవస్థాపకులు మరియు నిపుణులు తమ వెంచర్లకు మరియు సమాజానికి మద్దతు ఇవ్వాలనే ఆకాంక్షలకు మద్దతు ఇవ్వడానికి ఆర్థిక అవసరాలకు తరచుగా ప్రాప్యత అవసరమని గుర్తిస్తూ,క్లిక్స్ కేపిటల్ ఈ కొత్త ప్రచారం జజ్బే కే లియే'. కంపెనీ తన స్వంత ఛానెల్లలో లింక్డ్ఇన్, ట్విట్టర్ మరియు ఇన్స్టాగ్రామ్లో 3 డిజిటల్ ఫిల్మ్లను ప్రారంభించింది. డిజిటల్ ఫిల్మ్లు కాన్సెప్ట్వలైజ్ చేయబడ్డాయి మరియు హౌస్ ఆఫ్ ఓమ్నిఫిక్ ద్వారా క్లిక్స్ క్యాపిటల్తో కలిసి నిర్మించబడ్డాయి. ఈ ప్రచారం ద్వారా, ఆర్థికంగా వెనుకబడినప్పటికీ నైపుణ్యం కోసం ప్రయత్నిస్తున్న వ్యవస్థాపకులు మరియు చిన్న వ్యాపార యజమానుల పోరాట స్ఫూర్తికి కంపెనీ సెల్యూట్ చేస్తుంది.

## అమెజాన్ ఇండియాతో గేమ్ సహేలీ ఎంఓయు




హైదరాబాద్ : దేశంలో, ముఖ్యంగా టైర్-2, టైర్-3 నగరాల్లో మహిళా పారిశ్రామికవేత్తల డిజిటల్ వృాఎద్ధికి సహకరించడానికి మరియు ప్రోత్సహించడానికి 'గ్లోబల్ అలయన్స్ ఫర్ మాస్ ఎంటర్ప్రెన్యూర్షిప్ (గేమ్)తో అమెజాన్ ఇండియా అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకం చేసింది. మరియు అంతకు మించి. ఈ భాగస్వామ్యం ద్వారా, అమెజాన్ ఇండియా వారి డిజిటల్ వ్యవస్థాపక ప్రయాణంలో సుమారు 25,000 మంది మహిళా పారిశ్రామికవేత్తలు మరియు చేతివృాఎత్తుల వారికి మద్దతునివ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. వ్యాపార సామర్థ్యాన్ని పెంపొందించడంలో ఇన్పుట్లను అందిస్తోంది, డిజిటల్ మార్కెటింగ్ నైపుణ్యాల అంతరాలను తగ్గించడం మరియు వాటిని సేకరించిన బ్రాండ్లుగా సమగ్రపరచడానికి వీలు కల్పిస్తోంది. ప్లాట్ఫారమ్ యాక్సెస్ను సృాఎష్టించడం మరియు గ్రామీణ మహిళా పారిశ్రామికవేత్తలు మరియు చేతివృాఎత్తుల వారికి ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడం అనే లక్ష్యంతో, ఈ చొరవ వారు డిజిటల్ ల్యాండ్స్కేప్లో అభివృాఎద్ధి చెందడానికి అవసరమైన మద్దతు మరియు వనరులను అందిస్తుంది.
ఈ సందర్భంగా వ్యాఖ్యానిస్తూ, అమెజాన్ ఇండియాలో సెల్లర్ అక్విజిషన్ అండ్ డెవలప్మెంట్ హెడ్ గౌరవ్ భట్నాగర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఉన్న మహిళా పారిశ్రామికవేత్తలు తమ వ్యాపారాన్ని నిర్మించడానికి అభివృద్ధి చేయడానికి పవర్ ఇ-కామర్స్ను ఉపయోగించుకోవడం నిజంగా స్ఫూర్తిదాయకం. వినూత్న ఉత్పత్తుల ద్వారా, వారు కస్టమర్ ప్రాధాన్యతలను అందజేస్తున్నారు మరియు సామాజిక శ్రేయస్సు మరియు ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా దోహదపడే స్కేలబుల్ ఎంటర్ప్రైజెస్ను ఏర్పాటు చేస్తున్నారు. మా సహేలీ ప్రోగ్రామ్ ద్వారా వారి వ్యవస్థాపక ప్రయాణంలో ఉత్ప్రేరకం అయినందుకు మేము గౌరవించబడ్డాము. మా దృాఎఢమైన నిబద్ధత ప్రపంచవ్యాప్త కస్టమర్ యాక్సెస్ను సులభతరం చేయడంలో ఉంది, తద్వారా డిజిటల్ ఇండియా యొక్క డైనమిక్ ల్యాండ్స్కేప్లో వారి పూర్తి సామర్థ్యాన్ని గ్రహించడానికి ఈ మహిళలకు శక్తినివ్వడంపైనే మాదృాఎష్టి అని వివరించారు.


## దేశాన్ని గ్లోబల్ స్కిల్ హబ్గా మార్చే ప్రయత్నం

### స్కిల్ ఇండియా సెంటర్ ప్రారంభించిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్




సంబల్పూర్... లాభదాయకమైన కెరీర్ అవకాశాలను నిర్మించడానికి ఉద్యోగ మార్కెట్లో కేంద్ర విద్య మరియు నైపుణ్యాభివృాఎద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సంబల్పూర్లో స్కిల్ ఇండియా సెంటర్ను ప్రారంభించారు, ఫిబ్రవరి 23న దెంకనల్లో మరో ప్రారంభోత్సవం జరిగింది. ఈ ప్రయత్నాలు ఒడిషాను కొత్త-యుగం నైపుణ్యాల కేంద్రంగా ఏర్పాటు చేస్తాయి, ఇది ప్రవేశించడానికి సిద్ధమవుతున్న స్థానిక యువతలో విశ్వాసాన్ని నింపుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుఎతూ సైద్ధాంతిక భావనలను వర్తింపజేసే టూల్కి ట్లతో వారిని సన్నద్ధం చేయడం ద్వారా భవిష్యత్ నైపుణ్యాలలో యువ ప్రతిభావంతుల సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడంలో ఎన్ఎస్డిసి అకాడమీ ఫెసిలిటేటర్గా పనిచేస్తుందని అన్నారు. వాస్తవ-ప్రపంచ పరిస్థితులలో, ప్రఖ్యాత సంస్థలతో భాగస్వాములు మరియు ఉద్యోగ నియామకాలను సులభతరం చేయటానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దార్శనికతను సాధించడానికి యువతను సాధికారతతో పాటు నవ భారతం కోసం వారిని సిద్ధం చేయాలనే లక్ష్యంతో దేవ్ఘర్లో స్కిల్ ఇండియా సెంటర్ను ప్రారంభించడం ఆనందంగా ఉంది. ఒడిశాతో సహా భారతదేశంలోని యువతను నైపుణ్యం, రీ-స్కిల్లింగ్ మరియు నైపుణ్యం పెంచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన హరషం వ్యక్తం చేసారు. . స్కిల్ ఇండియా సెంటర్ భారతదేశాన్ని గ్లోబల్ స్కిల్ హబ్గా మార్చడానికి మోడీ హామీతో జతకట్టడం ద్వారా సమగ్ర నైపుణ్య శిక్షణ కార్యక్రమాల ద్వారా యువ పీఠి యొక్క సామర్థ్యాన్ని అన్లాక్ చేస్తుందన్నారు. స్టోరీ బోర్డ్ ఆర్టిస్ట్, గ్రాఫిక్ డిజైనర్, స్టిచర్స్ గూడ్స్ అండ్ గార్మెంట్స్, కట్టర్ గూడ్స్ అండ్ గార్మెంట్స్, హెల్పర్, బారిస్టా ఎగ్జిక్యూటివ్, ఎఫ్ అండ్ బి సర్వీస్ అసోసియేట్ సహా పది కోర్సుల్లో ప్రాక్టికల్, హ్యాండ్-ఆన్ అనుభవంతో కూడిన అకడమిక్ పరిజ్ఞానాన్ని సజావుగా సమీకరించడం ద్వారా ఈ కేంద్రం విద్యార్థులకు శిక్షణ ఇస్తుంది. మరియు ఐటిహెల్ప్డెస్క్ అసిస్టెంట్. ప్లేస్మెంట్లను మరింత సులభతరం చేయడానికి, పరిశ్రమ-నిర్దిష్ట కోర్సులలో విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరచడం, నెట్వర్కింగ్ అవకాశాలను నిర్మించడం మరియు సాంప్రదాయ విద్య మరియు ఆధునిక శ్రామికశక్తి యొక్క డిమాండ్ల మధ్య అంతరాన్ని తగ్గించే అభివృాఎద్ధి చెందుతున్న సాంకేతికతలలో శిక్షణను అందించడంపై కేంద్రం దృాఎష్టి సారిస్తుందని వివరించారు.

### సముద్ర మట్టానికి 4,500 అడుగుల ఎత్తులో
## కస్టమర్ ఆర్డర్ అందించిన అమెజాన్



ఎగువ హిమాలయాలలో, సముద్ర మట్టానికి 4500 అడుగుల ఎత్తులో గజోలిలోని మహర్షి ఆశ్రమం భారతదేశంలోని దాదాపు 60 మంది ధ్యాన అభ్యాసకులకు ప్రశాంతమైన స్వర్గధామం. ఇక్కడి ఆశ్రమంలో ధ్యానాన్ని అభ్యసించేందుకు, అంతర్గత శాంతిని కనుగొనేందుకు ప్రపంచం నలుమూలల నుంచి ప్రజలు వస్తుంటారు. బాహ్య ప్రపంచంతో సంబంధాలు లేకుండా ఉండే ఈ ఆశ్రమం ప్రపంచంలోని ఇతర ప్రాంతాల నుంచి వేరు పడి ఉంటుంది. అభ్యాసకులకు ఇది అనుకూలమైన వాతావరణం అయినప్పటికీ, ఈ ప్రదేశం వారికి రోజువారీ నిత్యావసరాలను పొందడం చాలా సవాలుగా ఉంటుంది. సమీప పట్టణానికి చేరుకునేందుకు కొండ ప్రాంతాలలోని మార్గాల నుంచి సమీప గ్రామమైన గజోలికి 30-40 నిమిషాల ట్రెక్కింగ్ ఉంటుంది. అక్కడి నుంచి సమీపంలోని ఉత్తరకాశీ పట్టణానికి పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ వ్యవస్థ ఉంది. ఆశ్రమ ప్రాంతంలో, చుట్టుపక్కల దుకాణాలు లేదా డెలివరీ ఎంపికలు లేకపోవడంతో ఈ ప్రయాణం కష్టతరమైనది మాత్రమే కాకుండా ప్రయాణానికి చాలా సమయం తీసుకుంటుంది. కానీ 2020లో పరిస్థితులు మారిపోయాయి. గజోలి గ్రామంలోని మహర్షి ఆశ్రమానికి డెలివరీ చేసిన మొదటి మరియు ఏకైక ఇ-కామర్స్ కంపెనీగా ఈమెజాన్ అవతరించింది.
కస్టమర్ అబ్సెషన్ను దృాఎష్టిలో ఉంచుకుని మేము భారతదేశంలో దృాఎఢమైన ఆపరేషన్స్ నెట్వర్క్ను నిర్మించాము అని అమెజాన్ ఇండియాలో అమెజాన్ లాజిస్టిక్స్ డైరెక్టర్ డాక్టర్ కరుణ శంకర్ పాండే తెలిపారు. గత కొన్నేళ్లుగా, మేము మా మౌలిక సదుపాయాలు, డెలివరీ సాంకేతికతను మూడు మైళ్లలో గణనీయంగా పెంచాము. దేశంలోని మారుమూల ప్రాంతాలకు చేరుకునేందుకు మా వినియోగదారుల విభిన్న అవసరాలను తీర్చుకునేందుకు వేగవంతమైన, సురక్షితమైన మరియు స్థితిస్థాపకమైన నెట్వర్క్ను నిర్మించాము. ఉత్తరకాశీలోని సవాళ్లతో కూడిన భూభాగం మరియు ప్రతికూల వాతావరణం రవాణాకు సంప్రదాయకమైన అడ్డంకులు ఉన్నప్పటికీ, ఆశ్రమానికి డెలివరీలను సాధ్యం చేస్తున్న బృాఎందానికి నేను వినయపూర్వకంగా కృాఎతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వినియోగదారులు ఎక్కడున్నా వారికి బట్వాడా చేసే మా సామర్థ్యం మరియు నిబద్ధతను ఇది ఉదహరిస్తుంది అని వివరించారు.

సూర్య
హైదరాబాద్
ఆదివారం
25 ఫిబ్రవరి 2024




# పాక్‌పై ఇరాన్ సర్జికల్ స్ట్రైక్

- గోప్యంగా జరిగిన మిలిటరీ ఆపరేషన్
- ఇందులో ఉగ్రసంస్థ జైష్ అల్ అదిల్ కమాండర్ హతం

ఇరాన్ : బలూచిస్థాన్లోని మిలిటెంట్ గ్రూప్పై ఇరాన్ చేసిన దాడులకు ప్రతీకారంగా పాకిస్థాన్ ( జరిపిన దాడితో రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ తరుణంలో పాక్ భూభాగంలో ఇరాన్ మరోసారి మిలిటరీ ఆపరేషన్ చేపట్టింది. ఈ దాడిలో ఉగ్రసంస్థ జైష్ అల్ అదిల్ కమాండర్ ఇస్మాయిల్ షాభక్ష్ హతమైనట్లు ఆ దేశ అధికారిక మీడియా వెల్లడించింది. అతడి అనుచరులు కొందరిని కూడా అంతమొందించినట్లు పేర్కొంది. గత నెల కూడా ఇరాన్ ఈతరహా దాడులు చేసింది. బలూచిస్థాన్ ప్రాంతంలో ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా జైష్ అల్ అదిల్ ఉగ్రవాద సంస్థకు చెందిన రెండు ప్రధాన కార్యాలయాలపై డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. ఆ మరుసటిరోజే పాక్ ప్రతీకార దాడులు చేపట్టింది. ఇరాన్లోని సిస్థాన్-ఒ-బలూచిస్థాన్ ప్రావిన్స్లోని కొన్ని ప్రదేశాలను లక్ష్యంగా చేసుకొని వైమానిక దాడులు చేసినట్లు ఆ దేశ విదేశాంగ శాఖ ప్రకటించింది. జైష్ అల్ అదిల్ సున్నీ మిలిటెంట్ గ్రూప్. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తూ ఇరాన్లోని సిస్థాన్-బలూచిస్థాన్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఇప్పటికే పశ్చిమాసియాలో హమాస్-ఇజ్రాయెల్ ఘర్షణలతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సమయంలో ఇరాన్-పాక్ ఘర్షణపై ఆందోళన వ్యక్తమవుతోంది



## నేడు మంగళగిరి ఎయిమ్స్

# జాతికి అంకితం

- వర్చువల్‌గా ఆరంభించనున్న ప్రధాని మోడీ
- విశాఖలో నిర్మించిన ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌తో పాటు, మొబైల్ ఫుడ్ ల్యాబ్‌లు ప్రారంభోత్సవం
- మరింత మెరుగైన సేవలు అందిస్తామన్న ఎయిమ్స్ డైరెక్టర్

గుంటూరు.. రాష్ట్ర విభజన చట్టంలో భాగంగా ఏపీ కి కేటాయించిన ప్రతిష్టాత్మకమైన అఖిల భారత వైద్య విద్యా సంస్థ ఏయిమ్స్ ప్రారంభానికి సర్వం సిద్ధమైంది. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ఈ ఆధునిక వైద్య దేవాలయాన్ని రేపు ప్రధాని నరేంద్రమోదీ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించనున్నారు. మంగళగిరితోపాటు రాజ్ కోట, భటిండా, రాయబరేలి, కల్యాణి ఎయిమ్స్ ను సైతం మోదీ జాతికి అంకితం చేయనున్నారు.

**ఎయిమ్స్ ప్రారంభం**

కేంద్ర ప్రభుత్వం మంగళగిరి లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన అఖిల భారత వైద్య విద్యా సంస్థ ఎయిమ్స్ ను ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ జాతికి అంకితమివ్వనున్నారు. అలాగే 9 క్రిటికల్ కేర్ యూనిట్లకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు.అలాగే విశాఖ లో మైక్రో బయాలజీ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ తోపాటు , నాలుగు మొబైలు ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ లను ప్రధాని మోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారు. ప్రధాని మంత్రి కార్యక్రమంలో రేవు గవర్నర్ అబ్దుల్ నజీర్ తోపాటు, కేంద్రమంత్రులు, రాష్ట్రమంతలు పాల్గొననున్నారు.

**రోగుల దేవాలయం**

విభజన చట్టంలో భాగంగా ఏపీలో ఎయిమ్స్ నిర్మించాలని కేంద్రం ప్రభుత్వం తలపెట్టగా..అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం మంగళగిరి సమీపంలో 183 ఎకరాలు కేటాయించింది. రూ.1618 కోట్ల వ్యయంతో అత్యంత ప్రతిష్మాత్మకంగా కేంద్ర ప్రభుత్వమే ఎయిమ్స్ నిర్మించింది. ఇక్కడ వైద్యకళాశాల , మెడికల్ ల్యాబ్, నర్సింగ్ కళాశాల, ఆపరేషన్ థియేటర్లతోపాటు, ఇన్ పేషెంట్, అత్యవసర సేవలు, రెసిడెన్సియల్ బ్లాక్, గెస్ట్ హౌస్ , అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ తోపాటు ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స కాంప్లెక్స్ నిర్మించారు. 2019 మార్చి నుంచే రోగులకు సేవలు అందిస్తున్నారు.

రోజుకు రెండున్నర వేలమంది రోగులు ఇక్కడికి వస్తున్నారు. ఇప్పటికే 15 లక్షల మందికి ఓపీ సేవలు అందగా....మరో 20 వేల మంది ఇన్ పెషెంట్ గా జాయిన్ అయి చికిత్సలు పొందారు. మరో 12 వేల మందికి అత్యవసర చికిత్సలు అందించారు. 2018 నుంచే ఎంబీబీఎస్ సీట్లు భర్తీ చేస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ వైద్యకళాశాలలో 600 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మరో వందమంది వివిధ కోర్సుల్లో పీజీ చదువుతున్నారు. ఈ ఏడాది నుంచే పారామెడికల్ కోర్సులను సైతం అందుబాటులోకి తేనున్నట్లు ఎయిమ్స్ డైరెక్టర్ తెలిపారు. ఎయిమ్స్ భవనాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఇంకా మెరుగైన వైద్య సేవలు అందనున్నాయని తెలిపారు. పేద రోగులంతా ఈ సౌకర్యాలను వినియోగించుకోవాల్సిందిగా కోరారు. అత్యంత క్రిటికల్ చికిత్సలకు సైతం సేవలు అందిస్తున్నట్లు వివరించారు.

**సుందర నిర్మాణాలు**

అత్యంత ప్రశాంత వాతావరణంలో కొండపక్కన ఎయిమ్స్ కు భూములు కేటాయించారు, దీనికి కృష్ణానది నుంచి నిరంతరం నీరు సరఫరా అయ్యేలా ఏర్పాట్లు చేశారు. మొత్తం 183.11 ఎకరాల విస్తీర్ణంలో 960 పడకల ఆసుపత్రి నిర్మించారు. 125 ఎంబీబీఎస్ సీట్లతో వైద్య కళాశాలతోపాటు ఇతర నిర్మాణాల కోసం కేంద్రం రూ.1,618.23 కోట్లు ఖర్చు చేసింది.

విశాఖలో రూ. 4.76 కోట్లతో చేపట్టిన మైక్రోబయాలజీ ఫుడ్ టెస్టింగ్ లేబొరేటరీ, రూ.2.07 కోట్లతో నెలకొల్పిన 4 మొబైల్ ఫుడ్ టెస్టింగ్ లేబొరేటరీలను సైతం ప్రధాని ప్రారంభించనున్నారు. దీంతోపాటు రూ. 22 కోట్లతో చేపట్టనున్న 9 క్రిటికల్ కేర్ బ్లాకులకు శంకుస్థాపన చేస్తారని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది.

## ఎంపీ సీటు కోసమేనా

# మల్లు రవి రాజీనామా..?

- ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా వ్యవహరిస్తున్న మల్లు
- సంచలనంగా మారిన రాజీనామా వ్యవహారం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ సీనియర్ నేతగా సుపరిచితులైన మల్లురవి సంచలనంగా మారారు. ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా వ్యవహరిస్తున్న ఆయన.. తన పదవికి రాజీనామా చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. తన రాజీనామా లేఖను ముఖ్యమంత్రి రేవంత్ కు ఇచ్చారు. ఈ వ్యవహారం ఇప్పుడు సంచలనంగా మారింది. ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి హోదాలో ఉండి కూడా మల్లు రవి రాజీనామాకు కారణం ఏమిటి? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. ప్రత్యక్ష ఎన్నికల్లో గెలువునకు దూరంగా ఉంటున్న ఆయన తాజాగా తన లక్ ను చెక్ చేసుకోవాలన్న ఆలోచనతోనే తాజా రాజీనామా వెనుక కారణంగా చెబుతున్నారు.తెలంగాణలో మారిన కాంగ్రెస్ పరిస్థితిని అందివుచ్చుకొని పూర్వ వైభవం కోసమే రాజీనామా నిర్ణయాన్ని తీసుకున్నట్లుగా చెబుతున్నారు. మరికొద్ది వారాల్లో వెలువడే సార్వత్రిక ఎన్నికల్లో నాగర్ కర్నూలు కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేయాలన్నది మల్లు రవి లక్ష్యమని చెబుతున్నారు. ఇందుకోసమే తన ప్రస్తుత పదవికి రాజీనామా చేసినట్లుగా చెబుతున్నారు. అయితే..ఆయన రాజీనామా లేఖపై ముఖ్యమంత్రి రేవంత్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఇప్పుడు చర్చగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ చేతికి ఇచ్చిన రాజీనామా లేఖను ఆయన ఆమోదిస్తారా? లేదంటే తన దగ్గరే అలా ఉంచేసుకుంటారా? అన్నది మరో ప్రశ్న. రాజీనామా లేఖను తీసుకున్నరేవంత్.. ప్రస్తుతానికి మల్లు రవి రాజీనామాపై పెద్దగా స్పందించరని చెబుతున్నారు. నాగర్ కర్నూలు టికెట్ ను ఆయనకు ప్రకటించే అవకాశాలు ఎక్కువంటున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయన గెలువు అవకాశాలు ఉన్నట్లుగా చెబుతున్నారు. నాగర్ కర్నూలులో విపక్ష బీఆర్ఎస్ కు బలమైన అభ్యర్థి లేకపోవటం.. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తున్న సానుకూలతల్ని మల్లురవి సొంతం చేసుకోవాలని భావిస్తున్నట్లు చెబుతున్నారు. ఈ కారణంతోనే ఆయన రాజీనామా నిర్ణయాన్ని తీసుకున్నట్లుగా చెప్పక తప్పదు.

## మూడేళ్లు సర్వీసు దాటిన అధికారులపై

# ఈసీ బదిలీ వేటు

- అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఈసీఐ సంచలన నిర్ణయం
- ఎన్నికల నిబంధనల్లో భాగంగా నిర్ణయమని ప్రకటన
- పోస్టింగ్‌లు ఒకే పార్లమెంటు పరిధిలో ఉండకూడదని ఆదేశాలు
- ఎన్నికలతో సంబంధం ఉన్న వారితో పాటూ పర్యవేక్షణ స్థాయిలో ఉన్న అధికారులకూ వర్తింపు
- ఉద్దేశపూర్వకంగా బదిలీలు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సందర్భంగా అధికారుల బదిలీలపై భారత ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నిబంధనల్లో భాగంగా మూడేళ్లు సర్వీసు దాటిన అధికారులు.. ఒకే పార్లమెంటు నియోజకవర్గంలో ఉండకూడదని ఈసీఐ స్పష్టం చేసింది. ఈ తరహా కేసులను తీవ్రంగా పరిగణిస్తామని రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేసింది. మార్గదర్శకాల ప్రకారం అధికారుల పోస్టింగ్.. రెండు వేర్వేరు జిల్లాలకు జరిగినా, ఒకే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉండకూడదని స్పష్టం చేసింది. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగా బదిలీలు చేస్తే తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది. సదరు అధికారులు ఎన్నికల విధులకు ఆటంకం కలిగించకుండా ఈసీఐ పటిష్టమైన చర్యలు చేపడుతుందని తెలిపింది. అధికారుల బదిలీలు రెండు వేర్వేరు పార్లమెంటు నియోజకవర్గాల్లో ఉండేలా చూడాలని రాష్ట్రాలకు సూచించింది. ఎన్నికల నిబంధనల మేరకు బదిలీ చేసినట్టు మభ్యపెట్టకుండా యథాతథంగా అమలు చేయాలని తేల్చి చెప్పింది. ఇప్పటివరకూ చేసిన అన్ని బదిలీలకూ ఈ ఆదేశాలు వర్తిస్తాయని పేర్కొంది. ఎన్నికలతో సంబంధం ఉన్న వారితో పాటూ పర్యవేక్షణ స్థాయిలో ఉన్న అధికారులు ఒకే ప్రాంతంలో మూడేళ్లుగా ఉంటే.. బదిలీ చేయాల్సిందేనని ఈసీఐ తేల్చి చెప్పింది. ఎన్నికల్లో సమాన అవకాశాలు లేకుండా చేసే వారిపట్ల ఏమాత్రం ఉపేక్షించేది లేదని తెలిపింది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు పూర్తైన 5 రాష్ట్రాల్లో సీనియర్ స్థాయిలోని అధికారులపైనా బదిలీ వేటు వేసినట్టు స్పష్టం చేస్తూ.. భారత ఎన్నికల సంఘం నోట్ విడుదల చేసింది.

# బీఆర్ఎస్‌కు భారీ షాక్

- కాంగ్రెస్‌లోకి క్యూ కడుతున్న నేతలు
- తాజాగా కాంగ్రెస్ కండువా కప్పుకోనున్న గ్రేటర్ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన శోభన్ రెడ్డి. తార్నాక డివిజన్ కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో ఫిబ్రవరి 25న ఆదివారం కాంగ్రెస్ లో చేరనున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని డిప్యూటీ మేయర్ కార్యాలయ సభ్యులు వెల్లడించారు. కాగా కొద్దీ రోజులుగా బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం పట్ల అసంతృప్తితో ఉన్న డిప్యూటీ మేయర్ పార్టీ మారేందుకు సిద్ధమయ్యారు. ఈమేరకు రాజీనామా లేఖను పార్టీ అధినేతకు పంపించారు. పార్టీలో ఉద్యమకారులకు మనగాడలేదంటూ రాజీనామా లేఖలో మోతే దంపతుల ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ మేయర్ శ్రీలతతో పాటు మరో ఆరుగురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ లో చేరనున్నట్లు తెలుస్తోంది. ఇక మాజీ హైదరాబాద్ మేయర్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీ చేరనున్నట్లు తెలుస్తోంది. ఆయన కోడలు రంగారెడ్డి జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితా రెడ్డితో కలసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసుకున్నారు. త్వరలో వీరిద్దరూ బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ చేరనున్నట్లు తెలుస్తోంది. వీరితో మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి సైతం సీఎం రేవంత్‌ను కలుసుకున్నారు. ఇక ఇప్పటికే పట్నం మహేందర్ రెడ్డి సతీమణి వికారాబాద్ జెడ్పీ ఛైర్మన్ పట్నం సునీతారెడ్డి కాంగ్రెస్ గూటికి చేరారు. మరోవైపు మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ దళిత నాయకుడు డీ రాజేశ్వర్‌రావు కాంగ్రెస్ గూటికి చేరారు. శనివారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పార్టీలో చేరుతున్నట్టు ప్రకటించారు. చాలకాలం పాటు ఆయనకు ఎమ్మెల్సీగా కొనసాగిన అనుభవం ఉంది. దివంగత నేత రాజశేఖర్‌రెడ్డికి అత్యంత ఆత్మీయుడిగా పేరు గడించారు. వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్సీగా చేశారు. గత ప్రభుత్వంలో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఫాలోవర్‌గా ఉన్నారు. స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు రాజేశ్వర్. ఈక్రమంలోనే త్వరలో మరింత మంది కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు క్యూ కట్టనున్నారు.



## రేవంత్ దూకుడు...

# ఆపరేషన్ హైదరాబాద్

- ఇష్టారాజ్యంగా వ్యవహరించిన అధికారులపై దృష్టి
- వేలాది కోట్ల విలువైన భూములు.. చెరువుల్ని చెరబట్టించిన వారికి చుక్కలు చూపిస్తామంటూ హెచ్చరికలు
- పాలన మీద మరింత పట్టు సాధించే దిశగా చర్యలు
- హైదరాబాద్ రూపు రేఖలు మార్చి తనదైన ముద్ర వేసేలా వ్యూహాత్మకంగా ముందుకు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః పాలన మీద మరింత పట్టు సాధించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త ఆపరేషన్ ను షురూ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయ లాంటి హైదరాబాద్ లో కీలకమైన నాలుగు అంశాల మీద ఫోకస్ చేశారు. ఎంత చెప్పినా తీరు మార్చుకోని అధికారులకు షాకుల మీద షాకులు ఇచ్చేందుకు వీలుగా ఈ కొత్త ఆపరేషన్ షురూ చేస్తున్నట్లుగాచెబుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ వేలాది కోట్లు విలువైన భూములకు.. చెరువుల్ని చెరబట్టించిన వారికి చుక్కలు చూపించటంతో పాటు వారికి సహకరించిన అధికారులకు భారీ షాకులు ఇచ్చేందుకు రెఢీ అవుతున్నారు. తాజాగా నిర్వహించిన రివ్యూలో ఈ విషయాల్ని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. రాబోయే 15 రోజుల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరించిన అధికారులపై దాడులు ఖాయమని.. వారిని ఇంటికి పంపేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లుగా తేల్చేశారు. ఓవైపు చర్యల కత్తికి పదును పెట్టటమే కాదు.. మరోవైపు హైదరాబాద్ రూపురేఖలు మార్చేందుకు అవకాశం ఉన్న అంశాలపై మరింత దూకుడు పెంచాలనిడిసైడ్ అయ్యారు.

ఇందులో భాగంగా కొత్త మెట్రో మార్గాలకు త్వరలోనే శంకుస్థాపన కార్యక్రమాన్ని పెట్టుకోవాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాల్నిజారీ చేసినట్లుగా తెలుస్తోంది.అంతేకాదు.. హైదరాబాద్‌లో విలువైన ఆస్తుల జాబితా సమర్పించాలని జీహెచ్ఎంసీ.. హెచ్ ఎండీ వర్గాలను ఆదేశించటంతో పాటు.. మహానగరంలోని 3500 చెరువుల డేటా ఆన్ లైన్ నుంచి ఎందుకు తొలగిస్తున్నారు? అంటూ సూటి ప్రశ్నలతో అధికారులకు చెమటలు పట్టించారు. చెరువుల వద్ద సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అంతేకాదు.. హైదరాబాద్‌లో విలువైన ప్రభుత్వ ఆస్తుల జాబితాను సమర్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రారంభోత్సవాలను రానున్న వారంలో పెట్టుకోవాలని చెప్పారు. రాబోయే 15 రోజుల్లో హెచ్ఎండీ.. జీహెచ్ఎంసీల్లో విజిలెన్సు దాడులు జరుగుతాయని.. ఇష్టారాజ్యంగా వ్యవహరించిన అధికారులు ఇంటికి వెళ్లటం ఖాయమని స్పష్టం చేయటం గమనార్హం.

అంతేకాదు.. వాటర్ వర్క్స మీదా సీఎం ఫోకస్ చేవారు. ఆన్ లైన్ లో లేకుండా ఇచ్చిన అనుమతుల జాబితాను తయారు చేయాలని.. బిల్డింగ్ పర్మిషన్ల ఫైళ్లు క్లియర్ గా ఉండాల్సిందేనని చెప్పినట్లుగా తెలుస్తోంది. మొత్తంగా చూస్తే.. హైదరాబాద్ రూపురేఖల్ని మార్చేందుకు.. ఏళ్లకు ఏళ్లుగా నగరానికి శాపంగా మారుతున్న అంశాలపై సీఎం రేవంత్ స్పెషల్ నజర్ వేసినట్లుగా తెలుస్తోంది.

# రవాణా శాఖ మీద డ్రైవ్ చేస్తున్నాం

- మంత్రులు, ఎమ్మెల్యేలు, ఐఏయస్, ఐపియస్‌ల డ్రైవర్లకు డ్రైవింగ్ టెస్ట్ పెడతాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ చిట్ చాట్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో రవాణా శాఖ మీద డ్రైవ్ చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఐఏయస్, ఐపీయస్ ల డ్రైవర్లకు డ్రైవింగ్ టెస్ట్ పెడతామని స్పష్టం చేశారు. ఈ మేరకు శని వారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. అనుభవం లేని డ్రైవర్లతో ఈ మధ్య కాలం లో విఐపిలు రోడ్డు ప్రమాదం లో చనిపోతున్నారు,విఐపి లందరికి అందరికి లెటర్లు పంపిస్తాం, సుదూర ప్రాంతాలకు కేవలం సెలెక్టెడ్ డ్రైవర్లను నియమించుకోవాలి, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్టీసీకి 6 వేలకోట్లు అప్పులు ఉన్నవి. మహాలక్ష్మి ద్వారా మహిళలు పెద్ద ఎత్తున బస్ లలో ప్రయాణం చేస్తున్నారు, మహిళలు రాష్ట్రంలో అన్ని దేవాలయాలకు వెళ్తున్నారు, దీనితో ప్రభుత్వానికి ఆదాయం పెరిగింది, మహాలక్ష్మి మొదలైన తర్వాత రోజు 50 లక్షల మంది బస్ లలో ప్రయాణం చేస్తున్నారు. ఇప్పుడిప్పుడే లాభాల బాట పడుతుంది. కొత్త బస్ లను కొనుగోలు చేశాం. మేడారం జాతరలో రవాణా శాఖ కట్టు దిట్టంగా వ్యవహరించింది,ఆటో డ్రైవర్లకు 12వేలు ఇస్తామని హామీ ఇచ్చాము అమలు చేస్తాం, 2023 అక్టోబర్ లో జీహెచ్ఎంసీలో 450 , రూరల్ లో 3030 ఆటోలు కొన్నారు, కులగణన విషయంలో ప్రభుత్వం చిత్త శుద్దితో ఉంది, బీహార్ తరహాలో అమలు చేసే యోచనలో ఉన్నాం, తెలంగాణలో 1కోటి ఇండ్లు ఉన్నవి లక్ష మంది తో టీం ఏర్పాటు చేస్తామని చెప్పారు. త్వరలో అన్ని పార్టీలతో సమావేశం ఏర్పాటు, కమీషన్ ను ఏర్పాటు చేసే ఆలోచన ఉన్నాం, కులగణన చేసి రాష్ట్రంలో అన్నింటిలో రిజర్వేషన్ అమలు చేస్తాం, లిక్కర్ కేసులో కవితకు నోటీసులు ఎలక్షన్ , అందరికి భవిషత్తులో డ్రైవింగ్ లైసెన్స్ కు సంబంధించి అన్ని టెస్ట్ లు పాస్ అయితేనే లైసెన్స్ ఇష్యూ చేస్తాం, విజయవంతం గా నడవడానికి డ్రైవర్ల, కండక్టర్ల కృషి అని మంత్రి పొన్నం తెలిపారు.

## 5 రాష్ట్రాల్లో ఆప్-కాంగ్రెస్ సీట్ డీల్...

# బీజేపీకి చెక్ పెట్టేనా?

ఢిల్లీ: ఢిల్లీలోని ఇండియా బ్లాక్ భాగస్వామ్య పక్షాలైన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), కాంగ్రెస్ మధ్య లోక్సభ ఎన్నికల కోసం సీట్ల పంపకాల ఒప్పందం శనివారం ఖరారైంది. ఆప్ నాలుగు స్థానాల్లో పోటీ చేయనుండగా, కాంగ్రెస్ మూడు స్థానాల్లో అభ్యర్థులను నిలబెడుతుందని కాంగ్రెస్ ఎంపీ ముకుల్ వాస్నిక్ ఢిల్లీలో ప్రకటించారు.న్యూఢిల్లీ, సౌత్ ఢిల్లీ, వెస్ట్ ఢిల్లీ, ఈస్ట్ ఢిల్లీలో ఆప్ అభ్యర్థులు పోటీ చేయనుండగా, చాందినీ చౌక్, నార్త్ ఈస్ట్ ఢిల్లీ, నార్త్ వెస్ట్ ఢిల్లీలో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేయనున్నారు.అంతకుముందు, ఆప్ కాంగ్రెస్కు ఏడు లోక్సభ సీట్లలో ఒకదానిని మాత్రమే ఆఫర్ చేసింది. ఇది ఆప్-కాంగ్రెస్ మధ్య చర్చలను ప్రతిష్టంభనకు గురిచేసింది. 2014, 2019లో జరిగిన రెండు లోక్సభ ఎన్నికలలో, బీజేపీ దేశ రాజధానిలోని మొత్తం ఏడు స్థానాలను గెలుచుకుంది, ఓట్ల శాతం 50 శాతానికి మించిపోయింది.హర్యానా (కురుక్షేత్ర)లో ఒక స్థానానికి, గుజరాత్లో (భరూచ్, భావ్నగర్) రెండు స్థానాల్లో ఆప్ పోటీ చేయనుంది. గోవాలో ఆప్ అభ్యర్థులు ఎన్నికలకు దూరంగా ఉండనున్నారు. గతంలో దక్షిణ గోవా నియోజకవర్గానికి పార్టీ ఒక అభ్యర్థిని ప్రకటించింది, అయితే వారు ఆ స్థానంలో పోటీ చేయడం లేదని ప్రకటించింది. పంజాబ్, చండీగఢ్లోని మొత్తం 14 లోక్సభ స్థానాలకు అరవింద్ కేజ్రీవాల్ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తామని ప్రకటించడంతో ఇరు పార్టీల మధ్య సయోధ్య కుదిరింది.ఈ వారం ప్రారంభంలో కాంగ్రెస్, సమాజ్వాదీ పార్టీలు కూడా ఉత్తరప్రదేశ్లో సీట్ల పంపకానికి సంబంధించిన ఒప్పందాన్ని ఖరారు చేసుకున్నాయి. కాంగ్రెస్ 17 లోక్సభ స్థానాల్లో పోటీ చేయనుండగా, మిగిలిన 63 స్థానాల్లో అఖిలేష్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్వాదీ పార్టీ (), ఇండియా కూటమిలోని ఇతర భాగస్వామ్య పార్టీల అభ్యర్థులు బరిలో ఉంటారు.

మహారాష్ట్రలో ఇండియా బ్లాక్ సీట్ల పంపకంపై కూడా త్వరలో నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. కాంగ్రెస్, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యుబీటీ), ఎన్సీపీ-శరద్చంద్ర పవార్ మధ్య చర్చలు జరుగుతున్నాయని, సీట్లపై త్వరలో తుది నిర్ణయం ప్రకటిస్తామని మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నానా పటోలే శుక్రవారం తెలిపారు. ఇదిలా ఉండగా, పశ్చిమ బెంగాల్లోని మొత్తం 42 లోక్సభ స్థానాల్లో పోటీ చేసే పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని తృణమూల్ కాంగ్రెస్ నేత డెరెక్ ఓబ్రెయిన్ అన్నారు, కాంగ్రెస్, టీఎంసీ మధ్య క్రియాశీల చర్చలు జరుగుతున్నాయని నివేదికలు సూచిస్తున్నాయి.

# మీ ఇంట్లో గొడవైతే.. నన్ను అనొద్దు

- మహిళలతో ప్రధాని సరదా సంభాషణ
- అమూల్ బనస్ డైరీ ప్లాంట్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ
- రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద దేశవ్యాప్తంగా లబ్ధిదారుల ఎంపిక
- గిర్ ఆవుల వల్ల తమకు ఆదాయం లభిస్తోందన్న మహిళలు



వారణాసి: ప్రధాని నరేంద్రమోదీ శుక్రవారం తన సొంత నియోజకవర్గం వారణాసి లో పర్యటించిన విషయం తెలిసిందే. నూతనంగా నిర్మించిన అమూల్ బనస్ డైరీ ప్లాంట్ను ప్రారంభించిన ఆయన.. స్థానికంగా పాల వ్యాపారం సాగిస్తున్న కొంతమంది మహిళలతో ముచ్చటించారు. పశువుల పోషణ, దాని వల్ల ఆర్థికంగా వారికి చేకూరుతున్న ప్రయోజనాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని వారితో సరదాగా మాట్లాడారు. గిర్ ఆవుల పెంపకంతో మా కుటుంబ ఆదాయం పెరిగింది. మేం స్వావలంబన సాధించాం. ఈ ఆవులు మా కుటుంబంలో భాగమయ్యాయి అని మహిళలు సంతోషంగా చెప్పారు. దీనికి ప్రధాని స్పందిస్తూ.. పాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని మహిళల ఖాతాలోనే జమ చేయాలనేది మా ఆలోచన. మీకు ఇప్పుడు ఆదాయం వస్తోంది కదా.. ఇంట్లో మీరు దాదాగిరి చేస్తున్నారా? అయితే, దీని వల్ల మీ ఇంట్లో ఏదైనా గొడవ జరిగితే మాత్రం.. మోదీ వల్లే అని అనకూడదు అంటూ సరదాగా అన్నారు.

ఆవులతో సెల్ఫీ తీసుకున్నారా? అని మోదీ అడగ్గా.. ఆ పని ఎప్పుడో చేశామంటూ మహిళలు బదులిచ్చారు. ఆ దృశ్యాలను ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పంచుకున్నారు. మహిళా సాధికారతకు మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుంది. గిర్ ఆవులు వచ్చిన తర్వాత వారణాసి తల్లులు, సోదరీమణుల జీవితాలు మారాయని తెలిసి ఎంతో సంతృప్తిగా ఉంది అని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారాయి.

గుజరాత్కు చెందిన మేలు జాతి రకమైన గిర్ ఆవులు భారత్తో పాటు అమెరికా, మెక్సికో వంటి దేశాల్లోనూ చాలా పాపులర్. రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద కేంద్ర ప్రభుత్వం వీటిని దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన కొంతమంది మహిళలకు అందిస్తోంది. తాజాగా ప్రధాని ముచ్చటించిన మహిళలు ఈ పథకం కింద గిర్ ఆవులను పోషిస్తున్న వారే.

## కలవపూడి శివకు టికెట్ ఇవ్వకపోవడంపై సర్వత్రా నిరసన?



పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో, ప్రతినిధి: మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేటుకూరి శివ రామరాజు(కలవపూడి శివ) కు కాకుండా సిట్టింగ్ ఎమ్మెల్యే రామరాజుకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం టికెట్ ప్రకటించడంపై జిల్లాలో నిరసన వ్యక్తం అవుతుంది. మంచికి మారుపేరు మంచినీ ఆస్వాదించే మంచితనం పరుల మేలుకోరి అజాత శత్రువు గా ఉండే కలవపూడి శివ రెండుసార్లు తెలుగుదేశం పార్టీ శాసనసభ్యునిగా పనిచేసే ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కలవపూడి శివకు ఉండి నియోజకవర్గ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకుండా నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా అధిష్టానం పోటీ చేయించింది.

అయితే కలవపూడి శివ పేరు ప్రతిష్టలతోనే ఉంది నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి రామరాజు గెలుపొందారు. కానీ పార్లమెంట్ సభ్యునిగా కలవపూడి శివ పరాజయం పాలయ్యారు. చంద్రబాబు నాయుడు అరెస్టు సందర్భంగా కలవపూడి శివ వైసిపి అధినేత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీరుకు నిరసనగా చేపట్టిన నిరసన కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని కలవపూడి శివ పై వైసీపీ శ్రేణులు దాడులు కూడా చేశారు. అయితే తెలుగుదేశం పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయంపై ఉండి నియోజకవర్గంలో కలవరం రేపే విధంగా రాజకీయాలు తయారయ్యాయి. భవిష్యత్తులో కలవపూడి శివ తీసుకునే నిర్ణయాన్ని బట్టి ఉండి నియోజకవర్గం టిడిపి గెలువు అవకాశాలు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే టిడిపి అధిష్టానం కలవపూడి శివ విషయంలో ఏమి నిర్ణయం తీసుకుంటుందో ఎదురుచూడాల్సిందే.

# జనసేన ప్రచార రథాలు ప్రారంభించిన నాగబాబు



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ తరవున ప్రచారం నిర్వహించేందుకు ఎన్ఆర్ఐ కొట్టే ఉదయ్ భాస్కర్ సమకూర్చిన ప్రచార రథాలను జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు ప్రారంభించారు. శనివారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 25 వాహనాలకు జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కొట్టే ఉదయ్ భాస్కర్ ను అభినందించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు ప్రజలకు చేరువ చేస్తూ వచ్చే ఎన్నికల్లో జనసేన, టీడీపీ కూటమి విజయానికి దోహదపడాలని ఈ సందర్భంగా నాగబాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ భాస్కర్ సోదరులు కొట్టే వెంకట్రావు, జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

**తాడేపల్లిగూడెం సభ నిర్వహణకు జనసేన తెలుగుదేశం సమన్వయ కమిటీ**

ఈ నెల 28వ తేదీన తాడేపల్లిగూడెంలో నిర్వహించే జనసేనతెలుగుదేశం బహిరంగ సభను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయ కమిటీ ఏర్పాటైంది. 10మంది సభ్యులతో ఈ కమిటీ ఉంటుంది. ఈ కమిటీలో తెలుగుదేశం నుంచి ప్రత్తిపాటి పుల్లారావు, కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, ఎం.వి.సత్యనారాయణ రాజు, జనసేన నుంచి కొటికలపూడి గోవిందరావు, కందుల దుర్గేష్, బొలిశెట్టి శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, చాగంటి మురళీకృష్ణ, రత్నం అయ్యప్ప ఉన్నారు.

# న్యాయవాదులకు వృత్తిపరమైన స్వతంత్రత ముఖ్యం

- జిల్లా స్థాయి కోర్టుల ప్రాధాన్యత పెరగాలి
- సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్ నరసింహ
- కోర్టుల్లో మౌలిక సదుపాయాలు మెరుగు పడాలి
- కక్షిదారుల ప్రయోజనాలు, ఆకాంక్షలు నెరవేర్చేలా కోర్టులు పనిచేయాలి
- హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్
- బొబ్బిలిలో కోర్టు భవనాల సముదాయానికి శంకుస్థాపన చేసిన న్యాయమూర్తులు
- రూ.31.20 కోట్లతో ఆధునిక వసతులతో కోర్టు కాంప్లెక్స్ నిర్మాణం



విజయనగరం, సూర్య బ్యూరో ప్రతినిధి : న్యాయవ్యవస్థ స్వతంత్రతతో పాటు న్యాయవాద వృత్తిపరంగా స్వతంత్రత కలిగి వుండటం అంతే ముఖ్యమని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం నరసింహ అన్నారు. న్యాయ వ్యవస్థ స్వతంత్రత గురించే మాట్లాడు తున్నామని న్యాయవాదులు స్వతంత్రముగా, పటిష్టంగా, శక్తి వంతంగా వుండటం ఎంతో అవసరం అని పేర్కొన్నారు. న్యాయవాదులు ప్రభుత్వ అనుకూల, వ్యతిరేక వర్గాలుగా విడిపోవడం బార్ ను బలహీనం చేస్తుందన్నారు. బొబ్బిలిలో రూ.31.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న కోర్టు భవనాల సముదాయానికి రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ తో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛారణ ల మధ్య భూమి పూజచేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరసింహ మాట్లాడుతూ జిల్లా కోర్టులపై దృష్టి సారిస్తున్నామనీ రాజ్యాంగ మౌలిక స్వరూపం లో జిల్లా కోర్టులు కూడా భాగమేనని ఇటీవల తాను ఒక తీర్పు సందర్భంగా పేర్కొన్నట్టు చెప్పారు. జిల్లా కోర్టులను బలోపేతం చేయడం ద్వారా, వాటిలో ఆధునిక వసతులు కల్పించడం ద్వారా మాత్రమే కొత్తగా ఈ వృత్తిలోకి వచ్చే న్యాయవాదులను జిల్లా కోర్టులకు ఆకర్షించ గలమని చెప్పారు. ప్రస్తుతం ఈ వృత్తిలోకి వచ్చే వారంతా హైకోర్టు, సుప్రీంకోర్టు లలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారని పేర్కొన్నారు. బొబ్బిలి అంటే పౌరుషం గుర్తుకు వస్తుందని పేర్కొంటూ న్యాయవాదులకు ఆ పౌరుషం కలగాలంటే వృత్తిలో అంకిత భావం ఉండాలన్నారు. ధర్మ సంస్థాపన చేసే యజ్ఞశాల కోర్టు అని పేర్కొన్నారు.

**ఆకాంక్షలు నెరవేర్చేలా కోర్టులు పనిచేయాలి :** రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ పై ప్రజలు పెట్టుకున్న ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా న్యాయాధికారులు, న్యాయవాదులు కృషి చేయాలని చెప్పారు. యీ భవనం ద్వారా వసతులు సమకూరిన తర్వాత ఇక్కడి ప్రజలకు కోర్టుల ద్వారా మెరుగైన సేవలు అందించాలని కోరారు. న్యాయానికి ఆలయం వంటి ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఇంతటి సుదూర ప్రాంతాలకు సుప్రీం కోర్టు న్యాయమూర్తి వంటి స్థాయిలో వారు రావడం గొప్ప విషయ మన్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు. దుర్గా ప్రసాదరావు మాటాడుతూ యీ ప్రాంత కోర్టుల్లో భూతగాదాలకు సంబంధించిన కేసులే అధికంగా వచ్చేవని పేర్కొన్నారు. జిల్లా పోర్టు ఫోలియో జడ్జి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, జిల్లా జడ్జి బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి, అడ్వకేట్ జనరల్ సుబ్రహ్మణ్యం శ్రీరామ్, జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ బి. సహదిత్ వెంకట్ త్రివినాగ్, ఎస్.పి.దీపిక, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాలకృష్ణశర్మ, న్యాయాధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# సిద్ధం సభలకు అనూహ్య ప్రజాదరణ

- రెట్టింపు ఉత్సాహంతో పార్టీ నేతలు, కార్యకర్తలు
- అద్దంకి వద్ద పచ్చికలగుడిపాడు సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు,అభిమానులు హాజరు
- అద్దంకి సిద్ధం సభను విజయవతం చేస్తాం
- నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎంపీ అభ్యర్థి పేర్లు త్వరలో ప్రకటన
- మీడియా సమావేశంలో రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి



నెల్లూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలనుద్దేశించి ప్రసంగించే సిద్ధం మహాసభలకు ప్రజల నుండి అనూహ్య రీతిలో స్పందన లభిస్తోందని, మార్చి 3న అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గం, కొర్సిపాడు మండలంపిచ్చికల గుడిపాడు గ్రామం , జాతీయ రహదారి పక్కన జరగనున్న చివరి సిద్ధం మహాసభకు 15 లక్షల మంది వరకు హాజరు కానున్నారని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి. విజయసాయి రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం నెల్లూరు పార్టీ కార్యాలయంలో నెల్లూరు, ప్రకాశం, తిరుపతి పార్లమెంటు నియోజక వర్గాల పరిధిలో 21 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సమన్వయకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి,పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో సభ ఏర్పాట్లు, ఇతర అంశాలపై ఆయన చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాప్తాడు లో జరిగిన సిద్ధం సభకు 10 లక్షల మంది హాజరయ్యారని తెలిపారు. భీమిలి, ఏలూరు, రాప్తాడులో జరిగిన సిద్ధం సభలు విజయవంతంగా పూర్తయ్యాయని అన్నారు. ఊహించని విధంగా ప్రజల నుంచి స్పందన లభించిందని అన్నారు. శనివారం బాపట్ల, పల్నాడు, గుంటూరు పార్లమెంటు నియోజక వర్గాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించామని మొత్తం 6 పార్లమెంటు నియోజక వర్గాలకు సంబంధించి అద్దంకి సిద్ధం మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్చి 3 తేదీన జరగనున్న సిద్ధం సభలో సాయంత్రం 3 గంటలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని అన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల పది నెలల కాలంలో ప్రజలకు అందించిన సుపరిపాలన, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి అమలు చేసిన పథకాలు, అందించిన భరోసా అలాగే రానున్న 5 సంవత్సరాల్లో ఏమేమి చేస్తామన్నది ప్రజలకు సవివరంగా వివరిస్తారని అన్నారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి పేర్లు త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపారు. అలాగే నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా శతర్ చంద్రారెడ్డి పోటీ చేస్తారన్నది సోషల్ మీడియాలో జరిగిన అసత్య ప్రచారం మాత్రమేనని అటువంటిదేమీ లేదని కొట్టిపారేశారు. పార్లమెంట్ అభ్యర్థిని ఒకటి రెండు రోజుల్లో ప్రకటిస్తామని, అలాగే పార్టీ జిల్లా అధ్యక్షుడిని కూడా త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. ఎన్నికల ముందు కొందరు పార్టీలను వీడడం, మరికొందరు పార్టీల్లో చేరడం సర్వసాధారణమని, దీనిని బూతద్దంలో చూడకూడదని అన్నారు. పార్టీలను వీడడానికి, కొత్త పార్టీల్లో చేరడానికి అనేక కారణాలు ఉంటాయని అన్నారు. వైఎస్సార్సీపీ విధివిధానాలకు కట్టుబడి ఉంటుందని అన్నారు. బడుగు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల పార్టీ వైఎస్సార్సీపీ అని అన్నారు. అలాగే అగ్రవర్ణాల్లోని పేదల ఆర్థిక, సామాజిక, రాజకీయ ప్రయోజనాలనూ కాపాడుతోందని విజయసాయి రెడ్డి అన్నారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి,రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, మేకపాటి విక్రం రెడ్డి, కిలివేటి సంజీవయ్య,అన్న రాంబాబు, నాగార్జున రెడ్డి,ఎమ్మెల్సీలు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, పార్టీ సమన్వయకర్తలు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇన్చార్జిలతో ఎంపీ విజయసాయిరెడ్డి సమీక్ష :** పల్నాడు జిల్లా మేదరమెట్లలో మార్చి నెల మూడో తేదీ జరగనున్న నాల్గవ సిద్ధం సభ సన్నాహ ఏర్పాటలో భాగంగా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సమన్వయకర్తలు, పరిశీలకులు, ముఖ్య నాయకులతో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైస్సార్సీపీ కార్యాలయంలో రీజనల్ కో-ఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు వీ. విజయ సాయిరెడ్డి, రాష్ట్ర మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, రీజనల్ కో-ఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలు సమీక్ష సమావేశం నిర్వహించారు. మేదరమెట్లలో జరగనున్న నాల్గవ సిద్ధం సభను పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు చేపట్టవలసిన కార్యక్రమాల పైన జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం క్షుణ్ణంగా చర్చించారు. అనంతరం రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ భీమిలి, ఏలూరు, రాప్తాడులలో జరిగిన మూడు సిద్ధం సభలకు భిన్నంగా మేదరమెట్ల సిద్ధం సభను నిర్వహించేందుకు అనుచరులు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని ఇందులో భాగంగానే శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా మంత్రి, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ సమన్వయకర్తలు, పార్టీ పరిశీలకులు, ముఖ్య నాయకులతో, చర్చించామన్నారు. వచ్చే వారంలో నెల్లూరు పార్లమెంటు స్థానానికి పోటీ చేసే అభ్యర్థిని ప్రకటిస్తామని ఎంపీ విజయసాయిరెడ్డి తెలియజేశారు. అదేవిధంగా జిల్లా పార్టీకి పూర్తిస్థాయి అధ్యక్షుడిని రెండు మూడు రోజుల్లో నియామకం చేయడం జరుగుతుందని ఎంపీ విజయసారెడ్డి తెలిపారు. రాజ్యసభకు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని పార్టీలో ఎవరు కూడా దూషించలేదని, ఆయన పైన ఎటువంటి ఆరోపణ కూడా చేయలేదని ఎంపీ విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న వివిధ కథనాలను ఆయన కొట్టి పారేశారు. సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, మేకపాటి విక్రమ్ రెడ్డి, కిలివేటి సంజీవయ్య, నల్లపరెడ్డి, ప్రసన్న కుమార్ రెడ్డి, అన్న వెంకట రాంబాబు, కేపీ.నాగార్జున రెడ్డి, ఎమ్మెల్సీలు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, మేరుగ మురళీ, సమన్వకర్తలు మేకపాటి రాజగోపాల్ రెడ్డి, మహ్మద్ ఖలీల్ అహ్మద్, దద్దాల నారాయణ యాదవ్, తాటిపర్తి చంద్ర శేఖర్, బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగా రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ ఆనం విజయ కుమార్ రెడ్డి, ఆదిశంకర విద్యాసంస్థల చైర్మన్ వంకీ పెంచలయ్య, మన్నేమాల సుకుమార్ రెడ్డి, వీరి చలపతిరావు, మోయిళ్ల గౌరీ, మంగళ్లపూడి శ్రీకాంత్ రెడ్డి తదితరులు నాయకులు పాల్గొన్నారు.


# ఎన్నికల సమయంలో లీగల్ సెల్ కీలకంగా వ్యవహరించాలి

- అధికారం కోసం దింపుడు కళ్ళెం ఆశతో చంద్రబాబు అండ్ కో ఎంతకైనా తెగిస్తారు
- ఎన్నికల కమిషన్ వద్ద తప్పుడు ఫిర్యాదులు పదే పదే చేస్తుంటారు
- ఇప్పటికే ఓటర్ల జాబితా విషయంలో టిడిపి అదే పనిచేసింది
- ఇకపై కూడా పార్టీ లీగల్ సెల్ అప్రమత్తంగా ఉండి ఎదుర్కోవాలి
- పార్టీ లీగల్ సెల్ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : అధికారం కోసం దింపుడు కళ్ళెం ఆశతో చంద్రబాబు అండ్ కో ఎంతకైనా తెగిస్తారని, ఎన్నికల కమీషన్ కు తప్పుడు ఫిర్యాదులతో తప్పుదోవ పట్టిస్తుంటారని, వాటన్నింటిని పార్టీ లీగల్ సెల్ సమర్ధవంతంగా ఎదుర్కోవాలని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. రానున్న 50, 60 రోజులు చాలా కీలకమైనవని , లీగల్ సెల్ అప్రమత్తంగా ఉండాలని కోరారు. తాడేపల్లిలోని పాతూరు రోడ్డులో శనివారం జరిగిన పార్టీ లీగల్ సెల్ సమావేశానికి లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ రెడ్డి అధ్యక్షత వహించారు. పార్టీ అభ్యర్దులకు నామినేషన్లు, ఇతర డాక్యుమెంట్స్ వాటిపై అవగాహన కల్పించడం, లీగల్ గా పార్టీ నేతలకు, కార్యకర్తలకు అవసరమైన చోట్ల న్యాయసహాయం అందించడం వంటి కార్యక్రమాలను బాధ్యతాయుతంగా అందించాలని సజ్జల కోరారు. చంద్రబాబు లాంటి వ్యక్తులు అరాచకాలు సృష్టించడం, విప్రచారం, మాయోపాయాలు వంటి వాటితో అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తుంటారని అన్నారు. 2014,గత ఎన్నికల సమయంలో కూడా అవన్నీ మనకు అనుభవమే అని కాని వారిపట్ల నిరంతరం అప్రమత్తత అవసరమన్నారు. ముఖ్యంగా బూత్ లెవల్ లో టిడిపి, చంద్రబాబు అండ్ కో చేసే కుట్రలు ముందే పసిగట్టాలి. వారి కుట్రలను భగ్నం చేయాలని, ఇందులో మీదే కీ రోల్ ప్రత్యర్ధులు ఏమేం చేయడానికి అవకాశం ఉందో నిరంతరం వాటిని గమనించి అలెర్ట్ గా ఉండాలి అన్నారు. ఈ విషయంలో పార్టీ యావత్తు మీమీద అంటే లీగల్ సెల్ పై డిపెండ్ అయి ఉందనే విషయం గుర్తించాలన్నారు.ఆ కీలకమైన బాధ్యత మీపై ఉందనేది గుర్తెరిగి ప్రవర్తించాలని తెలియచేశారు. వైయస్ జగన్ చేపట్టిన పథకాలు, సంక్షేమం,అభివృద్ధి ఇలా అన్నింటిలోను ప్రజల ఆదరణ పొందింది. ప్రజలకు ప్రభుత్వం అవసరమైనప్పుడల్లా అందుబాటులో వచ్చేలా జగన్ వ్యవస్థను నెలకొల్పారు. ప్రజలు కూడా జగన్ కి కృతజ్ఞతలు తెలియచేయడానికి ప్రతి ఓటర్ లోక్ సభకు, శాసనసభకు రెండు బటన్లు ఫ్యాన్ పై నొక్కేందుకు సిద్ధంగా ఉన్నారు. తిరిగి వైయస్సార్ సిపినే అధికారంలోకి రాబోతోంది. వైయస్సార్ సిపి విజయం ఖాయం అయింది. దీనిని ఎవరూ ఆపలేరు. అయినా అప్రమత్తత అవసరమన్నారు. చంద్రబాబు అధికారం కోసం లెఫ్ట్, రైట్, కాంగ్రెస్,బిజెపి వీలుంటే నక్సలైట్లను సైతం కలువుకు వెళ్లేలా చంద్రబాబు పొత్తుల కోసం వెంపర్లాడుతున్నారు. డెస్పరేట్ మూడు లో అరాచకాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో 87 శాతం మందికి జగన్ కి ప్రవేశపెట్టిన పథకాల వల్ల లబ్ది కలిగిందన్నారు. ఇదే సమయంలో చూస్తే చంద్రబాబుకు తన 14 ఏళ్ల పాలనలో చెప్పుకోవడానికి ఒక్క పథకం కూడా లేదన్నారు. జగన్ సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు పరిపాలనను డోర్ స్టెప్ వద్దకు అవినీతికి తావులేని పాలన పారదర్శకమైన పాలన తెచ్చారన్నారు. ఏ పథకం కావాలన్ని మధ్యవర్తి అవసరం లేని పాలన తీసుకువచ్చారన్నారు. చంద్రబాబు పాలన అంతా దోపిడీ మయం అందుకే తన పాలనలో ప్రజలను దోచుకున్న జన్మభూమి కమిటీలను తిరిగి తెస్తాననే విధంగా చెప్పుకోలేని పరిస్థితి ఉందన్నారు.చంద్రబాబు జగన్ గారి పాలనను పథకాలను విమర్శించలేక విప్రచారం చేస్తూ పొత్తులతో అధికారంలోకి రావాలనే కుట్రలు చేస్తున్నాడని విమర్శించారు. జగన్ మాటకు కట్టుబడి ప్రజలకు మేలు చేసేలా విశ్వసనీయతతో వ్యవరిస్తారని అధికారం అంటే బాధ్యత అనేది ఆయన ఆలోచన అన్నారు. బాధలలో ప్రజలకు అండగా ఉంటే ఏమి జరుగుతుందో కుప్పం ప్రజలు చేసి చూపించారన్నారు. చంద్రబాబు ప్రాతినిద్యం వహించే కుప్పంలో సైతం స్దానిక సంస్థల్లో వైయస్సార్ సిపి విజయం సాధించడం రాష్ట్ర వ్యాప్తంగా 175 స్దానాలలో విజయానికి నాంది పలికిందన్నారు. వైనాట్ 175 అనే స్లోగన్ సరదాగా ఇచ్చింది కాదన్నారు. కుప్పంలో పార్టీ విజయమే ఇందుకు నిదర్శనం అన్నారు. గతంలోలా రాజకీయాలు లేవని ఇప్పుడు రాజకీయాలు మారాయన్నారు. రాష్ట్రం విభజించబడ్డాక రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకువెళ్లాలంటే ఏం చేయాలో అవన్నీ జగన్ పాలనలో చేసిచూపించారన్నారు. సమావేశంలో పార్టీ శాసనమండలి సభ్యులు, పార్టీ విప్ లేళ్ళ అప్పిరెడ్డి తదితరులు హాజరయ్యారు.

# ఏకంగా తాడేపల్లి ప్యాలెస్ కిందే భూకంపం



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీ-జనసేన పార్టీల అధినేతల ఉమ్మడి అభ్యర్థుల జాబితా ప్రకటనతో ఏకంగా తాడేపల్లి ప్యాలెస్ కిందే భూకంపం వచ్చిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు అన్నారు. రాష్ట్రంలో ఎండలు పెరిగినప్పటికీ తాడేపల్లి కొంపలో మాత్రం ఎన్ని ఎయిర్ కూలర్లు వేసినా, అక్కడున్న నాయకుల కు చెమటలు ఆగడంలేదని, తెలుగుదేశం-జనసేన పొత్తు ప్రకటించింది మొదలు నేటి అభ్యర్థుల ప్రకటన వరకు జగన్మోహన్ రెడ్డి, వైసీపీనేతలు ఎందుకంతగా మితిమీరి స్పందిస్తున్నారో తెలియడంలేదని నక్కా ఆనంద్ బాబు అన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. టీడీపీ-జనసేన కలిసే పోటీచేస్తాయని తొలినుంచీ చెబుతూనే ఉన్నాం. ఇరుపార్టీ లు పొత్తుకు సిద్ధమైనప్పట నుంచీ వైసీపీ ఏదోరకంగా తమమధ్య విబేధాలు సృష్టించడానికి చేయాల్సిన కుట్రలన్నీ చేశారు. తాజాగా టీడీపీ-జనసేన అభ్యర్థుల ప్రకటన తర్వాత కూడా సజ్జల రామకృష్ణారెడ్డి పాతపాటే మాట్లాడితే వై.వీ. సుబ్బారెడ్డి, మంత్రులు అంబటి, రోజా సహా వైసీపీనేతలంతా ఒకరి తర్వాత ఒకరు తమకొచ్చిన వణుకుడు రోగంతో మాట్లాడారని, 175 స్థానాలు గెలుస్తామని గొప్ప లు చెబుతున్న వైసీపీనేతలు టీడీపీ-జనసేన పొత్తుని చూసి ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు.

# ఆదర్శ మంగళగిరికోసం అంతా కలసిరండి!

- క్రిస్టియన్లు, ముస్లింలకు అండగా నిలుస్తా
- తటస్థ ప్రముఖులతో యువనేత లోకేష్ భేటీ
- కాజలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన యువనేత



మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : మంగళగిరిని రాష్ట్రంలోనే నెం.1గా తీర్చిదిద్దడానికి అన్నివర్గాల ప్రజలు కలిసి రావాలని మంగళగిరి టిడిపి అభ్యర్థి నారా లోకేష్ పిలుపునిచ్చారు. మంగళగిరి పరిధిలో పలువురు తటస్థ ప్రముఖులను యువనేత నారా లోకేష్ శనివారం రాత్ర కలుసుకున్నారు. తొలుత తాడేపల్లి 8వవార్డుకు చెందిన పాస్టర్ కోలా న్యూమన్ ను ఆయన నివాసానికి వెళ్లి కలిశారు. న్యూమన్ కుటుంబసభ్యులు యువనేతకు సాదర స్వాగతం పలికారు. వందేళ్ల చరిత్ర కలిగిన క్రైస్తవ ప్రార్థన మందిరం చర్చికి న్యూమన్ పాస్టర్ గా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా యువగళం పాదయాత్ర నిర్వహిస్తున్న సమయంలో క్రిస్టియన్ మైనార్టీల సమస్యలను తాను అధ్యయనం చేశానని చెప్పారు. పాస్టర్లకు గుర్తింపు కార్డులు మంజూరు చేయడంతో పాటు క్రిస్టియన్ మైనార్టీలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటుచేస్తామని చెప్పారు. మంగళగిరి నియోజకవర్గాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దాలని తాను నిర్ణయించానని, ఇందుకు తనకు సహకారం అందించాలని కోరారు. తర్వాత లోకేష్ తాడేపల్లికే చెందిన పటాన్ అబ్బాస్ ఖాన్ ఇంటికి వెళ్లారు. గత ప్రభుత్వంలో దుల్హాన్, రంజాన్ తోఫా వంటి పథకాలను అమలుచేస్తే వైసిపి ప్రభుత్వం వచ్చాక రద్దుచేశారని గుర్తుచేశారు. టిడిపి-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మైనారిటీ సోదరులను కడుపులో పెట్టుకుని చూసుకుంటుందని, గత ప్రభుత్వంలో అమలుచేసిన సంక్షేమ పథకాలన్నింటినీ పునరుద్ధరిస్తామని చెప్పారు. అనంతరం మంగళగిరికి చెందిన ప్రణవి ఆర్థో కేర్ సెంటర్ అధినేత తోట శ్రీనివాస రాఘవను వారి నివాసంలో కలుసుకున్నారు. మంగళగిరి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్యసేవల కోసం ఎన్టీఆర్ ఆరోగ్య రథాలను ఏర్పాటుచేశామని, రాబోయే రోజుల్లో వైద్యసేవలను విస్తృతం చేసేందుకు మీవంతు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. చివరగా మంగళగిరికి చెందిన మరో ప్రముఖుడు కొటికలపూడి శ్రీనివాసరావును వారి నివాసంలో కలుసుకున్నారు. శ్రీనివాసరావు సెంట్రల్ వాటర్ కమిషన్ లో కీలక బాధ్యతలు నిర్వర్తించడమేగాక వివిధ రాష్ట్రాల్లో పనిచేశారు. మంగళగిరి సర్వతోముఖాభివృద్ధికి మీలాంటి పెద్దల సలహాలు, సూచనలు అవసరమని, రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. ప్రముఖులను కలిసిన తర్వాత కాజ గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని యువనేత లోకేష్ ప్రారంభించారు. అనంతరం కాజ కి చెందిన వైసిపి నేత పల్లా వెంకటేశ్వర రావు, ఆయన తో పాటు 65 వైసిపి కుటుంబాలు టిడిపిలో చేరారు. వారందరికీ పసువు కండువా కప్పి పార్టీలోకి నారా లోకేష్ ఆహ్వానించారు.

# వైసీపీకి ఎంపీ రఘురామకృష్ణరాజు రాజీనామా



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : నరసాపురం ఎంపీ రఘురామకృష్ణరాజు వైసీపీకి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు జగన్కు పంపించారు. ఈ లేఖలో ఆయన జగన్పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పార్లమెంటరీ సభ్యత్వం నుంచి నన్ను అనర్హుడిగా చేయడానికి మీరు చేసిన ప్రయత్నాలు ఇప్పటి వరకు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. వైసీపీ ప్రాథమిక క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నా. వెంటనే ఆమోదించాలని కోరుతున్నా. అందరం ప్రజల తీర్పు కోరాల్సిన సమయం ఆసన్నమైంది. నరసాపురంలో నా నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన లేఖలో పేర్కొన్నారు.

## చంద్రబాబును కలిసిన మైనారిటీ
# హక్కుల పరిరక్షణ సమితి నేతలు

- తిరస్కార పత్రం జగ్గూభాయ్ రిపోర్ట్ కార్డ్ 2019-2024 కరపత్రం ఆవిష్కరణ
- టీడీపీకే తమ మద్దతు అని నేతల స్పష్టీకరణ



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకే తమ సంపూర్ణ మద్ధతని మైనారిటీ హక్కుకల పరిరక్షణ సమితి నేతలు స్పష్టం చేశారు. ముస్లింలపై దమనకాండను సాగించిన వైసీపీ ప్రభుత్వానికి ఎన్నికల్లో బుద్ధి చెప్తామన్నారు. ఉండవల్లిలో శనివారం చంద్రబాబును కలిసి తిరస్కార పత్రం జగ్గూభాయ్ రిపోర్ట్ కార్డ్ 2019-2024 కరపత్రాన్ని ఆవిష్కరింపజేశారు. మైనారిటీ హక్కుకల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన ఫారూఖ్ షిబ్లీకి చంద్రబాబు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. 49 నియోజకవర్గాల్లోని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యుల సమావేశంలో టీడీపీకి మద్ధతు ప్రకటించాలని నిర్ణయించామని నేతలు వివరించారు. టీడీపీ విజయానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ముస్లింల హక్కుల కోసం పోరాడుతున్న తమపై అక్రమ కేసులు పెట్టి ప్రభుత్వం వేధిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం రాగానే ముస్లింలకు వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన సంక్షేమ పథకాలు అన్నీ పునరుద్ధరిస్తామని, ముస్లింల అభివృద్ధికి టీడీపీ కట్టుబడి ఉందని చంద్రబాబు అన్నారు. ముస్లింలపై పెట్టిన అక్రమ కేసులు అధికారంలోకి రాగానే మాఫీ చేస్తామన్నారు.

# రాజమండ్రి రూరల్ టికెట్ నాదేనని చంద్రబాబు చెప్పారు : గోరంట్ల బుచ్చయ్య చౌదరి

రాజమండ్రి : ఇవాళ టీడీపీ, జనసేన కూటమి సీట్ల పంపకంపై తొలి ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. టీడీపీ 94 అసెంబ్లీ స్థానాలు... జనసేన 24 అసెంబ్లీ స్థానాలు, 3 లోక్ సభ స్థానాల్లో పోటీ చేయనున్నట్టు ఈ ప్రకటనలో వెల్లడించారు. టీడీపీ 94 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను కూడా ప్రకటించింది. అయితే ఈ జాబితాలో పలువురు సీనియర్లు కనిపించక పోవడం చర్చనీయాంశం అయింది. సీటుపై స్పష్టత లేని టీడీపీ సీనియర్లలో రాజమండ్రి రూరల్ సిట్టింగ్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి కూడా ఉన్నారు. ఇవాళ చంద్రబాబు, పవన్ సంయుక్త ప్రకటన చేసిన అనంతరం గోరంట్ల కీలక వ్యాఖ్యలు చేశారు. రాజమండ్రి రూరల్ సీటు తనదే అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన గెలుపు తథ్యమని అన్నారు. రాజమండ్రి రూరల్ టికెట్ నాకే ఇస్తామని చంద్రబాబు చెప్పారు అని గోరంట్ల వెల్లడించారు. జాబితాలో తన పేరు ఉంది కాబట్టే పవన్ కల్యాణ్ జనసేన తరఫున రాజమండ్రి రూరల్ టికెట్ ప్రకటించలేదని వివరించారు. జనసేన నేతలను ఒప్పించిన తర్వాతే సీటు ప్రకటించాలన్న ఉద్దేశంతోనే ఇవాళ్టి జాబితాలో రాజమండ్రి రూరల్ ను ఆపారని తెలిపారు.




# బిబిసి పీఠంపై భారతీయుడు

## అనూహ్యంగా తెరమీదకు వచ్చిన డాక్టర్ సమీర్ షా

## నియమాకానికి ఆమోదం తెలిపిన ఎలిజిబెత్ క్వీన్

**ఇప్పటికే వివిధ దేశాల్లో భారత సంతతి వ్యక్తులు ఉన్నత స్థానాలను అధిరోహించడం జరిగింది. దిగ్గజ సాఫ్ట్‌వే ర్ సంస్థలకు బాస్ నుంచి మొదలుకొని దేశాల ప్రధానులు, అధ్యక్షులు, ఉపాధ్యక్షులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఇదే కోవలో తాజాగా మరో ఎన్నారై వ్యక్తికి కీలక బాధ్యతలు దక్కే అవకాశం ఉంది. యూకే ప్రభుత్వం బీబీసీ కొత్త ఛైర్మ న్‌గా బ్రాడ్‌కాస్టింగ్‌లో 40ఏళ్ల అనుభవం ఉన్న టెలివిజన్‌ఎగ్జిక్యూటివ్‌సమీర్ షా ను నామినేట్ చేసింది. పార్లమెంటరీ కమిటీ ఆమోదిస్తే ఎన్నారై సమీర్ షా బీబీసీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపడతారు. కాగా, ఇంతకుముందు ఛైర్మన్‌గా పనిచేసిన రిచర్డ్ షార్ప్ ఈ ఏడాది ఏప్రిల్లో తన పదవికి రాజీనామా చేశారు. అప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగానే ఉంది. ఇప్పుడు రిషి సునాక్ ప్రభుత్వం దీన్ని ఎన్నారై సమీర్ షాతో భర్తీ చేయాలని నిర్ణయించింది.**













స్వతంత్ర టెలివిజన్ మరియు రేడియో నిర్మాణ సంస్థ అయిన జునిపెర్ సిఈఓ మరియు యజమాని, డాక్టర్ సమీర్ షా 2007 మరియు 2010 మధ్య బిబిఇ నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్గా పనిచేశారు. అతను కమాండర్ ఆఫ్ ది మోస్ట్ ఎక్సలెంట్ ఆర్డర్ ఆఫ్ ది బ్రిటీష్ తో సత్కరించబడ్డాడు.

### చదువు సంధ్యలు

బ్రిటిష్ బ్రాడ్కాస్టింగ్ కార్పొరేషన్ (బీబీసీ) నూతన ఛైర్మన్గా తొలిసారిగా భారతీయ మూలాలున్న డాక్టర్ సమీర్ షా ఎంపికయ్యారు. 72 ఏళ్ల సమీర్ భారత్లోని ఔరంగాబాద్లో జన్మించారు. తర్వాత 1960లో బ్రిటన్కు వలస వెళ్లారు. టీవీ ప్రొడక్షన్, పాత్రికేయరంగంలో నాలుగు దశాబ్దాల అనుభవం గడించిన సమీర్ గతంలో బీబీసీ నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్గా సేవలందించారు. బీబీసీలో సమకాలీన, రాజకీయ వ్యవహారాల విభాగం చీఫ్గానూ పనిచేశారు. బ్రిటన్ రాజు చార్లెస్-3 ఈవారమే సంబంధిత ఎంపిక ప్రక్రియకు ఆమోద ముద్ర వేయడంతో గురువారం ఆయన నియా మకాన్ని అధికారికంగా ప్రకటించారు. మార్చి నాలుగో తేదీ నుంచి నాలుగేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగే సమీర్ దాదాపు రూ.1.68 కోట్ల వార్షిక వేతనం అందుకో నున్నారు. బ్రిటన్ టెలివిజన్ రంగానికి చేసిన విశేష కృా షికిగాను 2019లో దివంగత బ్రిటన్ రాణి ఎలిజబెత్-2 సమీర్ను కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్తో సత్కరించారు.

### బిబిసికి ఆతని సేవలు అవసరం

1998 నుంచి సొంతంగా జ్యూపిటర్ టీవీని ఈయన నడుపుతున్నారు. టీవీ ప్రొడక్షన్ మరియు జర్నలిజంలో 40 ఏళ్లకు పైగా కెరీర్తో, డాక్టర్ షా బీబీసీ ఛైర్గా స్థానానికి తీసుకురావడానికి అనుభవ సంపదను కలిగి ఉన్నారని యుకే సాంస్కృాతిక కార్యదర్శి లూసీ ఫ్రేజర్ తన ఎంపికను ధృవీకరించారు. వేగంగా మారుతున్న మీడియా స్కేప్లో బిబిసి విజయవంతమయ్యేలా చూడాలని అతనికి స్పష్టమైన ఆశయం ఉంది మరియు భవిష్యత్తులో సవాళ్లు మరియు అవకాశాలను ఎదుర్కోవడానికి బిబిసికి అవసరమైన మద్దతు మరియు పరిశీలనను అతను అందిస్తాడనడంలో సందేహం లేదు, ఆమె చెప్పింది. టీవీ ప్రొడక్షన్ మరియు జర్నలిజంలో 40 సంవత్సరాల అనుభవంతో, ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి జాతి సంబంధాల నిపుణుడు, అతను 2021లో జాతి మరియు జాతి అసమానతలపై ప్రభుత్వ కమిషన్ నివేదికకు సహ రచయితగా ఉన్నారు. ఇటీవల, భారత ్దేశం- పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ తర్వాత కమ్యూనిటీ సమూహాలు ఘర్షణ పడినందున, గత సంవత్సరం లీసెస్టర్ నగరంలో జరిగిన అశాంతిని స్వతంత్రంగా సమీక్షించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముగ్గురు సభ్యుల ప్యానెల్లో అతని పేరు ఉంది.

### బిబిసి ఛైర్ పాత్ర

మాజీ ప్రధాన మంత్రి బోరిస్ జాన్సన్తో అతని కమ్యూనికేషన్ పరిశీలనలో ఉన్నందున రాజీనామా చేయవలసి వచ్చిన రిచర్డ్ షార్ప్ స్థానంలో డాక్టర్ షా నియమిస్తారు. బిబిఇ ఛైర్మన్గా, అతను 160, 000 పౌండ్ల వార్షిక వేతనంతో వారానికి మూడు రోజుల పాత్రను పోషిస్తాడు. లైసెన్సు ఫీజు భవిష్యత్తుపై ప్రభుత్వంతో చర్చలకు కూడా నాయకత్వం వహిస్తాడు. అధికారికంగా బాధ్యతలు స్వీకరించే ముందు, హౌస్ ఆఫ్ కామన్స్ మీడియా కల్చర్, మీడియా మరియు స్పోర్ట్ సెలెక్ట్ కమిటీకి చెందిన క్రాస్-పార్టీ ఎంపీలచే డాక్టర్ షాను ప్రశ్నించే ముందస్తు అపాయింట్మెంట్ స్క్రూటినీ నిర్వహించ బడుతుంది. టీవీ ప్రొడక్షన్ మరియు జర్నలిజంలో 40 సంవత్స రాలకు పైగా కెరీర్తో, డాక్టర్ షా బిబిసి ఛైర్ స్థానానికి తీసుకురా వడానికి చాలా అనుభ వాన్ని కలిగి ఉన్నారు అని , నియామక ప్రక్రియ ప్రకా రం ఎంపికను ధృవీ కరిస్తూ.యుకే సంస్కృతి కార్యద ర్శి లూసీ ఫ్రేజర్ చెప్పారు

### షా ఏమంటాడు?

ఈ అద్భుతమైన సంస్థ రాబోయే సంవత్సరాల్లో ఎదుర్కొనే సంక్లిష్టమైన మరియు విభిన్నమైన సవాళ్లను ఎదుర్కో వడంలో సహాయపడటానికి నా కెరీర్లో నేను ఏ విధమైన నైపుణ్యాలు, అనుభవం మరియు పబ్లిక్ సర్వీస్ బ్రాడ్కాస్టింగ్పై అవగాహన కల్పించగలిగితే, అది ఒక గౌరవం. ప్రకటన అనంతరం డాక్టర్ షా అన్నారు. బ్రిటీష్ జీవితంలోబిబిఇ కి గొప్ప స్థానం ఉంది మరియు దేశ వ్యాప్తంగా విస్తృాఎత ప్రేక్షకులను చేరుకోవడం ఒక ప్రత్యేకమైన కర్తవ్యం మరియు పెరుగుతున్న పోటీ మార్కెట్లో దీనిని నెరవేర్చేలా నేను చేయగలిగినదంతా చేస్తాను, అన్నారాయన.

**ఆక్స్ఫర్డ్ యూనివర్శిటీలో క్రియేటివ్ మీడియా విజిటింగ్ ప్రొఫెసర్‌గా**

2002లో రాయల్ టెలివిజన్ సొసైటీకి ఫెలోగా ఎన్నికయ్యాడు మరియు 2019లో ఆక్స్ఫర్డ్ యూనివర్శిటీలో క్రియేటివ్ మీడియా విజిటింగ్ ప్రొఫెసర్ గా నియమించబడ్డాడు మరియు నాటింగ్హామ్ విశ్వవిద్యాలయం అతన్ని సంఘర్షణానంతర అధ్యయనాల విభాగంలో ప్రత్యేక ప్రొఫెసర్షిప్గా నియమించింది. 72 ఏళ్ల వ్యక్తి ఇప్పుడు సంవత్సరానికి 160,000 పౌండ్లు మరియు నాలుగు సంవత్సరాల పదవీకాలవు పాత్రలో పబ్లిక్ బ్రాడ్కాస్టర్ యొక్క మొదటి భారతీయ సంతతికి చెందిన ఛైర్గా మార్చి 4 నుండి మరియు మార్చి 2028 వరకు కొనసాగుతున్నట్లు నిర్ధారించబడ్డాడు.




### ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ పూర్వ విద్యార్థి

అంతేకాకుండా, ఆక్స్ఫర్డ్ యూనివర్శిటీ పూర్వ విద్యార్థి జాతి సంబంధాల నిపుణుడు, అతను 2021లో జాతి మరియు జాతి అసమానతలపై ప్రభుత్వం యొక్క కమీషన్ నివేదికకు సహ రచయితగా పనిచేశాడు. అధ్యక్షుడిగా షా బిబిసి యొక్క బోర్డు బ్రాడ్కాస్టర్ యొక్క స్వాతంత్ర్యాన్ని సమర్థించడం మరియు రక్షించడం మరియు దానిని రూపొందించడంలో బాధ్యత వహిస్తారు. ప్రజా ప్రయోజనాల కోసం నిర్ణయాలు.

### మొదటి భారతీయ సంతతి

బిబియొక్క మొదటి భారతీయ సంతతి ఛైర్మన్గా, డాక్టర్ షా నాయకత్వ పట్టికలో విభిన్న దృక్పథాన్ని తీసుకువచ్చారు. అతని నేపథ్యం మరియు నైపుణ్యం బిబిసి నిర్ణయాత్మక ప్రక్రియలను సుసంపన్నం చేస్తాయని ప్రపంచవ్యాప్తంగా విభిన్న ప్రేక్షకులకు సేవలందించే సామర్థ్యాన్ని మెరుగు ఎరుస్తుందని భావిస్తున్నారు. డా. షా తన కొత్త పాత్రను స్వీకరిస్తూ, ఆవిష్కర ణ, సమగ్రత మరియు పాత్రికేయ సమగ్రతను పెంపొందించడంపై నిశిత దృష్టితో బిబిసి కార్యకలాపాలకు మద్దతునిస్తానని మరియు పరిశీలి స్తానని ప్రతిజ్ఞ చేశాడు. అతని నాయకత్వం డిజిటల్ యుగంలో దాని ఔచి త్యాన్ని ప్రభావాన్ని నిర్ధారిస్తూ, ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధ పబ్లిక్ బ్రాడ్కాస్టర్లలో ఒకదాని యొక్క భవిష్యత్తు పథాన్ని రూపొందించడానికి సిద్ధంగా ఉంది. డా. సమీర్ షా నియామకంతో సంబంధం లేకుండా ప్రతిభ ను మరియు యోగ్య తను సంస్థ గుర్తించడాన్ని ప్రతిబింబిస్తూ, వైవిధ్యం మరియు సమగ్రతకు బిబిసి నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. అతను ఈ చారిత్రాత్మక పాత్రను స్వీకరించినప్పుడు, డా. షా బిబిసి వారసత్వాన్ని నిలబెట్టడానికి ఒక ప్రయాణాన్ని ప్రారంభించాడు, అదే సమయంలో శ్రేష్ఠత, ఔచిత్యం మరియు సమాజానికి సేవ ద్వారా నిర్వచించబడిన భవిష్యత్తు వైవు నడిపించాడు.



### క్వీన్ ఎలిజబెత్ 2 ప్రశంసలు

టెలివిజన్ మరియు వారసత్వ సేవలకు క్వీన్ ఎలిజబెత్2 ద్వారా 2019లో బ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్ తో సత్కరించిన మిస్టర్ షా, మాజీ ప్రధాని బోరిస్తో కమ్యూనికేషన్ తర్వాత రాజీనామా చేయవలసి వచ్చిన రిచర్డ్ షార్ప్ స్థానంలో నియమిస్తారు. జాన్సన్ పరిశీలనలోకి వచ్చారు. బ్రిటీష్ బ్రాడ్కాస్టింగ్ కార్పొరేషన్పై షాకు ఉన్న పరిజ్ఞానం మరియు జాతీయ ప్రసారకర్తగా దాని పాత్రపై అతని నమ్మకం, ప్రసారంలో వైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి అతని విస్తృాతమైన కృషితో పాటుగా బిబిసిప్రతిబిం బించేలా, ప్రాతినిధ్యం వహించే మరియు సేవలందించేలా చేయడంలో అమూల్యమైనదని ప్రభుత్వం పేర్కొంది. బిబిసి నిస్సందేహంగా, ప్రపంచ సంస్కృాఎతికి మేము చేసిన గొప్ప సహకారాలలో ఒకటి మరియు సాఫ్ట్ పవర్పై మా బలమైన కాలింగ్ కార్డులో ఒకటి. నేను పబ్లిక్ సర్వీస్ బ్రాడ్కాస్టింగ్పై ఎలాంటి నైపుణ్యాలు, అనుభవం మరియు అవగాహనను పెంచుకు న్నాను. ఈ అద్భుతమైన సంస్థ రాబోయే సంవత్సరాల్లో ఎదుర్కొనే సంక్లిష్టమైన మరియు విభిన్నమైన సవాళ్లను ఎదుర్కొనేందుకు నా కెరీర్లో సహాయం చేయడం ఒక గౌరవం అని షా అన్నారు బిబిసి నిస్సందేహంగా, ప్రపంచ సంస్కృాతికి మేము చేసిన గొప్ప సహ కారాలలో ఒకటి మరియు సాఫ్ట్ పవర్పై మా బలమైన కాలింగ్ కార్డులో ఒకటి. నేను పబ్లిక్ సర్వీస్ బ్రాడ్కాస్టింగ్పై ఎలాంటి నైపుణ్యాలు, అనుభ ్వం మరియు అవగాహనను పెంచుకున్నాను. ఈ అద్భుతమైన సంస్థ రాబోయే సంవత్సరాల్లో ఎదుర్కొనే సంక్లిష్టమైన మరియు విభిన్నమైన సవాళ్లను ఎదుర్కొనేందుకు నా కెరీర్లో సహాయం చేయడం ఒక గౌరవం అని షా అన్నారు.లైవ్ బ్రాడ్కాస్ట్ సమయం లో బిబిసి రిపోర్టర్కు అంత రాయం కలిగించిన వ్యక్తి అతన్ని ఫ్యాక్టరీ వర్కర్గా తప్పుగా భావించాడు. బ్రిటీష్ జీవితంలో బిబిసికి గొప్ప స్థానం ఉంది మరియు దేశవ్యాప్తంగా విస్తృాఎత ప్రేక్షకులను చేరుకోవడం ఒక ప్రత్యేక కర్తవ్యం మరియు పెరుగుతున్న పోటీ మార్కెట్లో దీనిని నెరవేర్చేలా నేను చేయగలిగినదంతా చేస్తాను అని అతను చెప్పాడు. అతను 2002లో రాయల్ టెలివిజన్ సొసైటీకి ఫెలోగా ఎన్నికయ్యాడు 2019లో ఆక్స్ఫర్డ్ యూనివర్శిటీలో క్రియేటివ్ మీడియా విజిటింగ్ ప్రొఫెసర్గా నియమించ బడ్డాడు మరియు నాటింగ్హామ్ విశ్వవిద్యా లయం అతన్ని సంఘర్షణానంతర అధ్యయనాల విభాగంలో ప్రత్యేక ప్రొఫెసర్షిప్గా నియమించింది.

### పదోన్నతి

అంతేకాకుండా, ఆక్స్ఫర్డ్ యూనివర్శిటీ పూర్వ విద్యార్థి జాతి సంబంధాల నిపుణుడు, అతను 2021లో జాతి మరియు జాతి అసమానతలపై ప్రభుత్వం యొక్క కమీషన్ నివేదికకు సహ రచయితగా పనిచేశాడు. అధ్యక్షుడిగా, షా బిబిసి ర్డు బ్రాడ్కాస్టర్ యొక్క స్వాతంత్ర్యాన్ని సమర్థిం చడం మరియు ప్ర.జా ప్రయోజనాల కోసం నిర్ణయాలు రక్షించడం మరియు దానిని రూపొందించడంలో బాధ్యత వహిస్తారు.

– సేకరణ . శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్

### జర్నలిజంలో నాలుగు దశాబ్దాలకు పైగా




యుకే కల్చర్ సెక్రటరీ లూసీ ఫ్రేజర్, డాక్టర్. షా ఎంపికను ప్రకటిస్తూ, ఆదా ప్రొడక్షన్ మరియు జర్నలిజంలో నాలుగు దశాబ్దాలకు పైగా విస్తరించిన అతని విస్తృాఎత అనుభవాన్ని ప్రశంసించారు. వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న మీడియా ల్యాండ్స్కేప్ అందించిన సవాళ్లు మరియు అవకాశాల ద్వారా బిబిసిని నావిగేట్ చేయగల అతని సామర్థ్యంొ ౖపై ఆమె విశ్వాసం వ్యక్తం చేసింది. బ్రిటీష్ బ్రాడ్కాస్టింగ్ కార్పొరేషన్పై మిస్టర్ షాకు ఉన్న పరిజ్ఞానం మరియు జాతీయ ప్రసారకర్తగా దాని పాత్రపై అతని నమ్మకం, ప్రసారంలో వైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి అతని విస్తృాఎతమైన కృషితో పాటుగా బిబిఇ ప్రతిబింబించేలా, ప్రాతినిధ్యం వహించే సేవలందించేలా చేయడంలో అమూల్యమైనదని ప్రభుత్వం పేర్కొంది. బిబిసి కోసం డా. షా దృష్టి, ప్రసారంలో శ్రేష్ఠతకు కార్పొరేషన్ యొక్క శాశ్వతమైన నిబద్ధతతో సరిపోయింది. సాంకేతిక పురోగమనాలు మరియు మారుతున్న వినియోగదారుల ప్రాధాన్యతల కారణంగా మీడియా పరిశ్రమ అపూర్వమైన మార్పులు మరియు అంతరాయాలను ఎదుర్కొంటున్నప్పుడు అతని నియామకం కీలక సమయంలో వస్తుంది.



# విషాదం.. రోడ్డు ప్రమాదంలో స్టార్ ప్లేయర్ మృతి!

కెన్యా మారథాన్ సెన్సేషన్, స్టార్ అథ్లెట్ కెల్విన్ కిప్టమ్ మరణించాడు. 24 ఏళ్ల వయసులోనే రోడ్డు ప్రమాదంలో కన్నుమూశాడు. ఆదివారం రాత్ర పశ్చిమ కెన్యాలోని ఎల్డోరెట్-కప్తగట్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమా దంలో కిప్టమ్తో ఆయన కోచ్ గెర్వైస్ హకిజిమానా మృతి చెందారు. మరో మహిళ తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. రువాండాకు చెందిన తన కోచ్ తో కలిసి కారులో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. కెల్విన్ అకాల మరణంతో క్రీడా లోకంలో విషాదం నెలకొంది. కెన్యా రాజకీయ నాయకులు, అథ్లెట్లతో పాటు వరల్డ్ స్పోర్ట్స్ స్టార్స్ కెల్విన్ అకాల మరణంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. అతని మరణానికి సంతాపం తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్టు పెడుతున్నారు. 24ఏళ్లకే కెల్విన్ కిప్టమ్ మారథాన్లో సూపర్ స్టార్గా అవతరించారు. మారథాన్ను కేవలం 2 గంటల నిమిషంలోపు పరుగెత్తిన తొలి వ్యక్తిగా వరల్డ్ రికార్డు సృష్టించాడు. గతేడాది అక్టోబర్లో జరిగిన షికాగో మారథాన్ రేసు(42.195 కిలోమీటర్లు)లో కేవలం 2:00.35 నిమిషాలలోపే పూర్తి చేశాడు. దీంతో అప్పటివరకు టాప్లో ఉన్న కెన్యా ఎలియర్ కిప్చోగ్(2:01:09)ను కెల్విన్ అధిగమించాడు. ఈ రికార్డును గత వారమే అంతర్జాతీయ ట్రాక్ ఫెడరేషన్ వరల్డ్ అథ్లెటిక్స్ ధ్రువీకరించింది.




# కుల్దీప్ మాస్ బ్యాటింగ్

రాంచీ వేదికగా ఇంగ్లండ్తో జరుగుతున్న నాలుగో టెస్టులో టీమిండియా పోరాడుతోంది. రెండో రోజు ఆట ముగిసేసరికి తొలి ఇన్నింగ్స్లో 73 ఓవర్లలో భారత్ ఏడు వికెట్లకు 219 పరుగులు చేసింది. ప్రత్యర్థి కంటే 134 పరుగుల వెనుకంజలో ఉంది. క్రీజులో ధ్రువ్ జురెల్ (30; 58 బంతుల్లో), కుల్దీప్ యాదవ్ (17; 72 బంతుల్లో) ఉన్నారు. మొదటి ఇన్నింగ్స్లో ఇంగ్లండ్ 353 పరుగులు చేసింది. ఓవర్నైట్ స్కోరు 302/7 తో శనివారం ఆట ప్రారంభించిన ఇంగ్లండ్ మరో 51 పరుగులు చేసి చివరి మూడు వికెట్లు కోల్పోయింది. స్టార్ బ్యాటర్ జో రూట్ (122; 274 బంతుల్లో) అజేయంగా నిలిచాడు.

రాబిన్సన్ (58; 96 బంతుల్లో)తో కలిసి రూట్ ఎనిమిదో వికెట్కు శతక భాగస్వామ్యాన్ని నమోదు చేశాడు. ఆ తర్వాత జడేజా ఇంగ్లండ్ టెయిలెండర్లను వరుసగా పెవిలియన్కు చేర్చాడు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా నాలుగు వికెట్లు, ఆకాశ్ దీప్ మూడు, సిరాజ్ రెండు, అశ్విన్ ఒక వికెట్ తీశారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్కు ఆదిలోనే షాక్ తగిలింది. కెప్టెన్ రోహిత్ శర్మ (2; 9 బంతుల్లో)ను అండర్సన్ బోల్తాకొట్టించాడు. వన్డౌన్లో వచ్చిన శుభ్మన్ గిల్ (38; 65 బంతుల్లో)తో కలిసి యశస్వీ జైస్వాల్ (73; 117 బంతుల్లో) ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. వీరిద్దరు రెండో వికెట్కు 84 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు.

కానీ అంపైర్ కాల్తో గిల్ పెవిలియన్కు చేరాడు. కాసేపటికే రజత్ పటిదార్ (17; 42 బంతుల్లో), రవీంద్ర జడేజా (12; 12 బంతుల్లో) ఔటయ్యారు. మరోవైపు యశస్వీ జైస్వాల్ సాధికారికంగా బ్యాటింగ్ చేస్తూ 89 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. సర్ఫరాజ్ (14; 53 బంతుల్లో)తో కలిసి ఇన్నింగ్స్ పునర్నిర్మాణం చేయడానికి ప్రయత్నించాడు. కానీ చక్కని బంతితో జైస్వాల్ను షోయబ్ బషీర్ బోల్తాకొట్టించాడు. అదే జోరులో ఇంగ్లండ్ మరో రెండు వికెట్లు తీసింది. దీంతో 177 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. కానీ, కుల్దీప్ యాదవ్తో కలిసి ధ్రువ్ జురెల్ జట్టును ఆదుకున్నాడు. వీరిద్దరు ఎనిమిదో వికెట్కు అభేద్యంగా 42 పరుగులు జోడించారు. బౌలర్ అయిన కుల్దీప్ బ్యాటింగ్లోనూ సత్తాచాటడం విశేషం. క్రీజులోకి రావడంతోనే రివర్స్ స్వీప్తో ఫోర్ బాదాడు. ఆ తర్వాత సాలిడ్ డిఫెన్స్తో వికెట్ల వేటను అడ్డుకున్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ నాలుగు వికెట్లు, టామ్ హర్ట్లీ రెండు, అండర్సన్ ఒక వికెట్ తీశారు.







## స్మృతి మంధానతో షారుఖ్ ఖాన్ అదిరే స్టెప్పులు

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ () రెండో సీజన్ ప్రారంభ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమానికి బాలీవుడ్ తారాలోకం కదిలివచ్చింది. ఆటపాటలతో అభిమానులను అలరించింది. బాలీవుడ్ స్టార్ హీరోలు షారుఖ్ ఖాన్, షాహిద్ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్రా, కార్తిక్ ఆర్యన్, టైగర్ ష్రాఫ్ తమ ప్రదర్శనలతో ఫ్యాన్స్ను ఉర్రూతలూగించారు. ప్రదర్శనలో భాగంగా బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ తన పఠాన్ మూవీలోని సాంగ్కు డ్యాన్స్ వేశాడు. షారుఖ్ ఖాన్తో డబ్ల్యూపీఎల్ మహిళా కెప్టెన్లు కూడా అదిరే స్టెప్పులు వేయడ విశేషం. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్ స్మృతి మంధాన, ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ డ్యాన్స్ ఆకట్టుకుంది. షారుఖ్ ఖాన్ ట్రేడ్మార్క్ ఫోజ్కు అతనితో కలిసి కెప్టన్లందరూ స్టిల్ ఇచ్చారు. ఈ వేడుకకు నటి అర్చనా విజయ వ్యాఖ్యాతగా వ్యవహరించింది. బీసీసీఐ సెక్రటరీ జై షా, ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్, బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా తదితరులు హాజరయ్యారు.కాగా, ఇవాళ జరగనున్న తొలి మ్యాచ్లో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబయి ఇండియన్స్తో రన్నరప్ ఢిల్లీ క్యాపిటల్స్ తలపడుతున్నాయి. టాస్ గెలిచిన ముంబయి కెప్టెన్ హర్మన్ప్రీత్ కౌర్ బౌలింగ్ ఎంచుకుంది.

మంచు ప్రభావం చూపిస్తుందని భావించి తొలుత ఫీల్డింగ్ ఎంచుకున్నట్లు తెలిపింది. గతేడాది మాదిరే మొత్తం ఐదు ఫ్రాంచైజీలు టైటిల్ కోసం ఈ సారీ పోటీపడుతున్నాయి. ముంబయి, ఢిల్లీతో పాటు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ జెయింట్స్, యూపీ వారియర్స్ ఈ సీజన్ కోసం సిద్ధమయ్యాయి. అయితే గత సీజన్ ముంబయికి పరిమితమైన డబ్ల్యూపీఎల్.. ఈ సారి రెండు నగరాల్లో ఆతిథ్యం ఇవ్వనుంది. ముంబైలోని డీవై పాటిల్, బ్రబౌర్న్ మైదానాల్లో తొలి సీజన్ జరిగింది. కానీ, ఈ సారి బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం, ఢిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానం ఆతిథ్యం ఇవ్వనున్నాయి. బెంగళూరు వేదికగా మొదటి 11 మ్యాచ్లు జరగనున్నాయి. ఆ తర్వాత ఢిల్లీ వేదికగా 11 మ్యాచ్లను షెడ్యూల్ చేశారు. మార్చి 17న జరిగే ఫైనల్తో ఈ సీజన్కు తెరపడనుంది.




### క్రికెట్ చరిత్రలో ఫస్ట్ టైమ్...
## జైస్వాల్ హిట్టింగ్కు రికార్డులన్నీ బ్రేక్

రాంచీ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్టులో భారత్పై ఇంగ్లండ్ పైచేయి సాధిస్తుంది. తొలి ఇన్నింగ్స్లో 353 పరుగుల భారీ స్కోరు సాధించిన ఇంగ్లండ్.. బంతితోనూ సత్తాచాటుతోంది. యువ స్పిన్నర్ షోయబ్ బషీర్ స్పిన్ ధాటికి రెండో రోజు ఆట రెండో సెషన్ ముగిసేసరికే టీమిండియా నాలుగు కీలక వికెట్లు కోల్పోయింది. 38 ఓవర్లకు భారత్ స్కోరు 131/4. ప్రస్తుతం క్రీజులో యశస్వీ జైస్వాల్ (54; 96 బంతుల్లో), సర్ఫరాజ్ ఖాన్ (1; 7 బంతుల్లో) క్రీజులో ఉన్నారు. రోహిత్ శర్మ (2; 9 బంతుల్లో), శుభ్మన్ గిల్ (38; 65 బంతుల్లో), రజత్ పటిదార్ (17; 42 బంతుల్లో), రవీంద్ర జడేజా (12; 12 బంతుల్లో) వరుసగా పెవిలియన్కు చేరారు. అయితే ప్రస్తుతం జరుగుతున్న భారత్-ఇంగ్లండ్ టెస్టు సిరీస్లో అరుదైన రికార్డు నమోదైంది. టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు నమోదైన సిరీస్గా 'ఇంగ్లండ్ వర్సెస్ ఆస్ట్రేలియా' యాషెస్ సిరీస్తో సమంగా నిలిచింది. 2023లో జరిగిన యాషెస్ సిరీస్లో ఇంగ్లండ్, ఆసీస్ జట్లు కలిపి 74 సిక్సర్లు సాధించాయి. ఇప్పుడు అదే రికార్డును ప్రస్తుత టీమిండియా-ఇంగ్లండ్ టెస్టు సిరీస్ సమం చేసింది. టెస్టు చరిత్రలో అత్యధిక సిక్సర్లు నమోదైన సిరీస్లు, 74 సిక్సర్లు - భారత్ వర్సెస్ ఇంగ్లండ్ (2024), 74 సిక్సర్లు - ఇంగ్లండ్ వర్సెస్ ఆస్ట్రేలియా (2023), 65 సిక్సర్లు - ఆస్ట్రేలియా వర్సెస్ ఇంగ్లండ్ (2013/14), 65 సిక్సర్లు - భారత్ వర్సెస్ సౌతాఫ్రికా (2019),59 సిక్సర్లు-పాకిస్థాన్ వర్సెస్ న్యూజిలాండ్ (201 4).

# అతని వల్లే ఈ విజయం




వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) రెండో సీజన్లో శుభారంభం అందుకోవడంపై ముంబై ఇండియన్స్ కెప్టెన్ హర్మన్ప్రీత్ కౌర్ సంతోషం వ్యక్తం చేసింది. ఆఖరి బంతికి సిక్స్ కొట్టి విజయాన్ని అందుకోవడం థ్రిల్లింగ్గా ఉందని తెలిపింది. ఢిల్లీ క్యాపిటల్స్తో శుక్రవారం జరిగిన మ్యాచ్లో ముంబై ఇండియన్స్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయానంతరం మాట్లాడిన హర్మన్ప్రీత్ కౌర్.. బ్యాటింగ్ కోచ్ సహకారంతోనే తాను హాఫ్ సెంచరీ సాధించగలిగానని తెలిపింది. 'ఈ మ్యాచ్ గెలిచిన తీరు సంతోషాన్నిచ్చింది. మా ప్రదర్శన మరింత సంతృప్తినిచ్చింది. జట్టులోని ప్రతీ ఒక్కరు సానుకూల దృక్పథంతో ఆడారు.

ఈ విజయం క్రెడిట్ మా బ్యాటింగ్ కోచ్ హిమాన్షు భయ్యాకు ఇవ్వాలనుకుంటున్నా. ఆయన సహకారంతోనే ఈ మ్యాచ్లో నేను హాఫ్ సెంచరీ సాధించాను. ఆస్ట్రేలియా పర్యటన తర్వాత తీవ్ర నిరాశకు గురైన నన్ను ఆయన ఎంతో ప్రోత్సహించారు. దగ్గరుండి ప్రాక్టీస్ చేయించి ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేశారు. మానసికంగా అలిసిపోయిన నాకు బ్రేక్ తీసుకోవడం కూడా కలిసొచ్చింది.ఈ మ్యాచ్ చేజింగ్లో గేమ్ను డీప్గా తీసుకెళ్లాలని భావించాం. నెట్స్లో సంజనా భారీ సిక్సర్లను ప్రాక్టీస్ చేసింది. దాంతో ఆమె ఆఖరి బంతికి సిక్స్ కొట్టగలదని మేం అంతా నమ్మకంతో ఉన్నాం.

సంజనా కారణంగా మాకు బలమైన బ్యాటింగ్ డెప్త్ లభించింది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే మేం చేజింగ్ ఎంచుకున్నాం. ముందుగా బ్యాటింగ్ లేదా బౌలింగ్ చేయడం ముఖ్యం కాదు. పరిస్థితులకు తగ్గట్లు ఆడటం కీలకం'అని హర్మన్ప్రీత్ కౌర్ చెప్పుకొచ్చింది.

# తెలంగాణ టైగర్స్ ఓటమి
## సెహ్వాగ్ టీమ్ ఘన విజయం!




ఇండియన్ వెటరన్ ప్రీమియర్ లీగ్(ఐవీపీఎల్) అరంగేట్ర సీజన్ను తెలంగాణ టైగర్స్ ఓటమితో ప్రారంభించింది. టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ సారథ్యంలోని ముంబై ఛాంపియన్స్తో శనివారం జరిగిన ఆరంభ మ్యాచ్లో యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ సారథ్యంలో బరిలోకి దిగిన తెలంగాణ టైగర్స్ 26 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. గ్రేటర్ నోయిడాలోని షాహిద్ విజయ్ సింగ్ పతీక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ మైదానంలో జరిగిన ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంచై ఛాంపియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 210 పరుగులు చేసింది. ముంబై ఛాంపియన్స్ ఓపెనర్ ఫిల్ మస్టర్డ్(31 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సతో 60), పీటర్ ట్రెగో(44 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సతో 92 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు.



### తెలంగాణ బిడ్డ
## సంచలన విజయం

భారత టేబుల్ టెన్నిస్ స్టార్ ప్లేయర్, తెలంగాణ బిడ్డ ఆకుల శ్రీజ సంచలన ప్రదర్శనతో ఆకట్టుకుంది. టేబుల్ టెన్నిస్ వరల్డ్ టీమ్ ఛాంపియన్షిప్లో చైనాకు చెందిన వరల్డ్ నెంబర్ 2 ర్యాంకర్ను ఓడించింది. మరో భారత ప్లేయర్ ఐహిక ముఖర్జీ సైతం సంచలన విజయాన్ని అందుకుంది. చైనాకే చెందిన వరల్డ్ నెంబర్ వన్ ప్లేయర్ను ఓడించింది. అయితే సీనియర్ ప్లేయర్ అయిన మనిక బాత్రా తన రెండు సింగిల్స్ మ్యాచ్ల్లో ఓడిపోవడం.. నిర్ణయాత్మక చివరి మ్యాచ్లో ఐహిక కూడా పరాజయం పాలవడంతో భారత్కు ఓటమి తప్పలేదు. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో చైనా 3-2తో భారత్పై విజయం సాధించింది. తొలి సింగిల్స్ 155వ ర్యాంకర్ ఐహిక 12-10, 2-11, 13-11, 11-6తో వరల్డ్ నంబర్ వన్ సున్ యింగ్షాపై విజయం సాధించింది. ఈ గెలుపుతో నంబర్ వన్ ర్యాంకర్ను ఓడించిన తొలి భారత క్రీడాకారిణిగా చర్రితకెక్కింది. వరల్డ్ టీమ్ టోర్నీలో సున్కు ఇదే తొలి పరాజయం కావడం విశేషం. మూడో సింగిల్స్లో శ్రీజ 11-7, 11-9, 13-11తో రెండో ర్యాంకర్ వాంగ్ యిదిపై విజయం సాధించింది. కానీ మనిక 3-11, 8-11, 15-13, 7-11తో నాలుగో ర్యాంక్ వాంగ్ మన్యూ చేతిలో 3-11, 6-11, 13-11, 9-11తో సున్ చేతిలో ఓటమిపాలైంది. దాంతో 2-2తో సమమై నిర్ణాయతక మ్యాచ్కు దారి తీయగా.. ఐహిక 9-11, 11-13, 6-11తో మన్యు చేతిలో ఓటమిపాలైంది. దాంతో భారత్కు ఓటమి తప్పలేదు.

### బాబర్ అజామ్ సీరియస్..
## స్టేడియంలోనే మాస్ వార్నింగ్



ఆటను ఆస్వాదించడానికి ప్రేక్షకులు స్టేడియానికి తరలి స్తుంటారు. తమ ఆరాధ్య ఆటగాళ్లను చూడటానికి మరి కొందరు వస్తుంటారు. అయితే వాళ్లలో కొందరు ఆకతాయిలు కూడా ఉంటారు. ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లను లక్ష్యంగా చేసుకుని అవమానించడం, దూషించడం, ట్రోల్ చేయడం చేస్తుంటారు. ఇలాంటి ఘటనలు ఎక్కువగా ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలో జరుగుతుంటాయి. అయితే పాకిస్థాన్ స్టార్ క్రికెటర్ బాబర్ అజామ్ను తమ దేశస్తులే విపరీతంగా ట్రోల్ చేశారు. పాకిస్థాన్ సూపర్ లీగ్లో బాబర్కు ఈ ఛేదు అనుభవం ఎదురైంది. కొందరు ఆకతాయిలు బాబర్ను దారుణంగా ట్రోల్ చేశారు. జింబాబర్.. జింబాబర్.. అంటూ నినాదాలు చేశారు. దీంతో బాబర్ అజామ్ తన కోపాన్ని కంట్రోల్ చేసుకోలేకపోయాడు. తనని ఉద్దేశపూర్వకంగా ట్రోల్ చేస్తున్న ప్రేక్షకులపై స్టేడియంలో బాబర్ సీరియస్ అయ్యాడు. 'ఒరెయ్యి ఇటు రారా.. బాటిల్తో కొట్టేస్తా' అంటూ అక్కడ ఉన్న ఫ్యాన్స్కు సింబాలిక్గా బాబర్ అజామ్ వార్నింగ్ ఇచ్చాడు. అయినప్పటికీ ఆ ప్రేక్షకులు బాబర్ను ట్రోల్ చేయడం కొనసాగించారు. దాంతో వాళ్లను పట్టించుకోవడం మానేశాడు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట్లో వైరల్గా మారింది. జింబాబ్వే జట్టుపై మినహా మిగిలిన దేశాలపై బాబర్ అజామ్ సాధికారికంగా పరుగులు చేయలేడని అతడిపై విమర్శలు వస్తుంటాయి. గతంలో జింబాబ్వేతో పాకిస్థాన్ ఎక్కువగా సిరీస్లు ఆడేది. ఆ మ్యాచ్లో బాబర్ సెంచరీలు, హాఫ్ సెంచరీలు సాధించి తన సగటును పెంచుకున్నాడని, ర్యాంక్లు మెరుగుపర్చుకున్నాడని... బాబర్పై కొందరు విమర్శిస్తుంటారు. అందుకే అతడిని తరుచూ జింబాబర్ అంటుంటారు. కాగా, వన్డే వరల్డ్ కప్ ముగిసిన అనంతరం బాబర్ అజామ్ పాకిస్థాన్ జట్టు కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. మెగాటోర్నీలో జట్టు ఓటమికి బాధ్యత వహిస్తూ అన్ని ఫార్మాట్ల నుంచి సారథిగా తప్పుకుని బ్యాటర్గా కొనసాగుతున్నాడు. అయితే ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్ లీగ్లో పెషావర్ జల్మీ జట్టుకు బాబర్ అజామ్ నాయకత్వం వహిస్తున్నాడు.

# ఇంగ్లండ్ చీటింగ్.. రోహిత్ను చూసి బుద్ధి తెచ్చుకోండి




రాంచీ వేదికగా ఇంగ్లండ్తో జరుగుతున్న నాలుగో టెస్టులో టీమిండియా పోరాడుతోంది. రెండో రోజు ఆట ముగిసేసరికి తొలి ఇన్నింగ్స్లో 73 ఓవర్లలో భారత్ ఏడు వికెట్లకు 219 పరుగులు చేసింది. ప్రత్యర్థి కంటే 134 పరుగుల వెనుకంజలో ఉంది. క్రీజులో ధ్రువ్ జురెల్ (30; 58 బంతుల్లో), కుల్దీప్ యాదవ్ (17; 72 బంతుల్లో) ఉన్నారు. మొదటి ఇన్నింగ్స్లో ఇంగ్లండ్ 353 పరుగులు చేసింది. అయితే టీమిండియా ఇన్నింగ్స్లో యశస్వీ జైస్వాల్ (73; 117 బంతుల్లో) ఔట్ అప్పీలు విషయంలో ఇంగ్లండ్ తీవ్ర విమర్శలు ఎదుర్కొంటుంది. క్రీడాస్ఫూర్తితో ఆడాలని ఇంగ్లిష్ జట్టును నెటిజన్లు విమర్శిస్తున్నారు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను చూసి నేర్చుకోవాలని అంటున్నారు. అసలేం జరిగిదంటే.. 20వ ఓవర్లో రాబిన్సన్ ఆఖరి బంతికి జైస్వాల్ షాట్ ఆడాడు. అయితే బ్యాటుకు ఎడ్జ్ తీసుకుని వికెట్ కీపర్ బెన్ ఫోక్స్ వద్దకు వెళ్లింది. ఫోక్స్ ముందుకు డైవ్ చేసి క్యాచ్ను అందుకున్నాడు. కానీ గ్రౌండ్పై తాకిన తర్వాత బాల్ ఫోక్స్ గ్లవ్స్కు చేరింది. గ్లవ్స్ లోపల భాగం గ్రీన్ కలర్లోనే ఉండటంతో ఔట్ గురించి నిర్ణయం తీసుకోవడానికి అంపైర్లు చాలాసేపు పరిశీలించారు. మైదానంలో ఉన్న గడ్డితో గ్లవ్స్ కలర్ కలిసిపోవడంతో అంపైర్ సమయాన్ని తీసుకున్నాడు. చివరికి నేలపై తాకిన తర్వాతనే బంతిని ఫోక్స్ అందుకున్నాడని స్పష్టమైంది. దీంతో జైస్వాల్ నాటౌట్గా నిలిచాడు. మరోవైపు అంపైర్ నిర్ణయాన్ని ఊహించని ఇంగ్లండ్ షాక్కు గురైంది. అయితే క్యాచ్ను అందుకునే క్షణంలో బంతి నేలకు తాకిన విషయాన్ని ఫోక్స్కు తెలిసినా బయటకు వెల్లడించలేదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

ఇలాంటి సందర్భాల్లో తమకు అనుకూలమైన నిర్ణయాలు రావాలని ఉద్దేశపూర్వకంగానే గ్లవ్స్ లోపల గ్రీన్ కలర్ ఉపయోగిస్తున్నారని, తొండాట ఆడుతున్నారని కొందరు నెటిజన్లు ఆరోపిస్తున్నారు. మరికొందరు ఇవాళ జరిగిన సంఘటనను ఉటంకిస్తూ ఇంగ్లండ్ క్రీడాస్ఫూర్తితో వ్యవహరించాలని కామెంట్లు చేస్తున్నారు. శనివారం ఆటలో స్లిప్లో ఉన్న రోహిత్.. జో రూట్ క్యాచ్ను అందుకున్నాడు.

# భీమా అద్భుతమైన థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్

మాచో హీరో గోపీచంద్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా ఈ సీజన్‌లో చాలా మంది ఎదురు చూస్తున్న సినిమాలలో ఒకటి. ఈ సినిమాకి ఎ హర్ష దర్శకత్వం వహిస్తున్నారు, శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కె కె రాధామోహన్ లావిష్‌గా నిర్మించారు. టీజర్ నుంచి పాటల వరకు సినిమాకు సంబంధించిన ప్రతి ప్రోమోకు అన్ని వైపులా నుంచి చాలా మంచి స్పందన వచ్చింది. రిలీజ్ డేట్ ఎంతో దూరంలో లేకపోవ డంతో మేకర్స్ ప్రమోషన్స్‌లో డోస్ పెంచారు. సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను గ్రాండ్‌గా చేశారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో మాచో స్టార్ గోపీచంద్ మాట్లాడుతూ.. అభిమానులతో కలసి ట్రైలర్



చూడటం చాలా అనందంగా వుంది. నేను ప్రేక్షకులతో పాటే ట్రైలర్ చూశాను. చాలా అద్భుతంగా అనిపించింది. దర్శకుడు హర్ష కథ చేప్పినప్పుడు ఎంత బాగా చెప్పాడో అంత బాగా తీశాడు. ఎక్స్ ట్రార్డినరీగా కథని తెరపైకి తీసుకొచ్చాడు. హర్ష కన్నడలో చాలా మంచి దర్శకుడు. ఈ సినిమాతో తెలు గులో కూడా మంచి పేరు తెచ్చుకుంటాడు. ఈ సినిమా మెటిరిలైజ్ అవ్వడానికి శ్రీధర్ గారు కారణం. మంచి కథని, దర్శకుడిని నాకు పరిచయం ఆయనకి థాంక్స్. ఈ కథని ఇంత అద్భుతంగా రూపొం దించడానికి కారణం నిర్మాత రాధమోహన్ గారు. ఆర్ట్ డైరెక్టర్ చాలా అద్భుతమైన సెట్స్ వేశారు. స్వామి ఎక్స్ ట్రార్డినరీగా కెమరా వర్క్ చేశారు. రవి బస్రూర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇరగదీశాడు. సినిమా అంతా నెక్స్ట్ లెవల్‌లో తీశాడు. హీరోయిన్స్ ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ చాలా చక్కగా నటిం చారు, వారి పాత్రలు కీలకంగా వుంటాయి. నరేష్ గారితో చాలా రోజుల తర్వాత వర్క్ చేశాను. మా మధ్య వచ్చే సన్నివేశాలు ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తారు. చాలా బాగా వచ్చాయి. రఘు బాబు అన్నయ్యతో చాలా సినిమాలు చేశాను. ఇందులో కూడా మా మధ్య సీన్స్ అలరిస్తాయి. ఈ సినిమాకి పని చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. భీమా మార్చి 8న మహా శివరాత్రి రోజున విడుదలౌతుంది. తప్ప కుండా అందరూ థియేటర్స్‌లో చూడండి. చాలా మంచి సినిమా ఇది. తప్పకుండా అందరూ ఎంజాయ్ చేస్తారు' అన్నారు.

# సుందరం మాస్టర్ విజయం



ఆర్ టీ టీం వర్క్స్, గోల్ డెన్ మీడియా పతాకాలపై మాస్ మహారాజా రవితేజ, సుధీర్ కుమార్ కుర్రు నిర్మించిన చిత్రం 'సుందరం మాస్టర్'. ఈ చిత్రంలో హర్ష చెముడు, దివ్య శ్రీపాద ప్రధాన పాత్రలు పోషించారు. కళ్యాణ్ సంతోష్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఫిబ్రవరి 23న విడుదలైంది. ఈ చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చి పెద్ద విజయాన్ని సాధించింది. ఈ సందర్భంగా శనివారం నాడు చిత్రయూనిట్ సక్సెస్ మీట్ను నిర్వహించింది. ఈ ఈవెంట్లో హర్ష చెముడు మాట్లాడుతూ.. ఈ కథను విని మాకు సపోర్ట్ చేసిన రవితేజ గారికి థాంక్స్. ఈ చిత్రాన్ని నిర్మించిన సుధీర్ అన్నకు థాంక్స్. సంధ్యలో సినిమాను చూసి శ్రీ చరణ్ పాకాల ఇచ్చిన ఆర్ఆర్కు ఎమోషనల్ అయ్యాను. ఈ చిత్రం కోసం ప్రతీ ఒక్కరూ ప్రాణం పెట్టి పని చేశారు. సంధ్యలో హౌస్ ఫుల్ చూడటంతో నాకు సంతోషమేసింది. ఫస్ట్ హాఫ్ అంతా నవ్వులతో ఎంజాయ్ చేశారు. సెకండాఫ్ అలా ఎమోషనల్గా కనెక్ట్ అయి చూశారు. ప్రతీ ఒక్కరూ మా సినిమాకు కనెక్ట్ అయ్యారు. ఇంకా చాలా మందికి ఈ సినిమా రీచ్ అవ్వాలి. ఇది మన అందరి విజయం. ఇంత మంచి సక్సెస్ ఇచ్చిన ప్రేక్షకులకు థాంక్స్. ఇక మా టీం అంతా సక్సెస్ టూర్లో అందరినీ కలుస్తామని అన్నారు. దర్శకుడు కళ్యాణ్ సంతోష్ మాట్లా డుతూ.. థియేటర్లో ఆడియెన్స్ రెస్పాన్స్ చూసి ఆనందమేసింది. ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా ఉందని అందరూ కాల్స్, మెసెజ్లు చేసి చెబుతున్నారు. అన్ని వర్గాల వారిని ఆకట్టుకుంటోంది. ఫిలాసఫీని ఇంత సింపుల్గా చెప్పడం బాగుందని ప్రశంసిస్తున్నారు. కలెక్షన్ల పరంగా కూడా ఎంతో సంతోషంగా ఉన్నాం. ఓవర్సీస్ ఏరియాల్లోనూ పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ రేంజ్ ఓపెనింగ్స్ వస్తాయని ఊహించలేదు. సినిమాను ఇంకా చూడని వాళ్లు చూసి మీ మీ అభిప్రాయాలను మాతో పంచుకోండి అని అన్నారు.నిర్మాత సుధీర్ కుమార్ మాట్లాడుతూ.. సినిమా చూసి అందరూ కాల్స్, మెసెజ్లు చేస్తున్నారు. రేపటి నుంచి సక్సెస్ టూర్ పెట్టి ప్రతీ ఊరుకి వెళ్లాలని అనుకుంటున్నాం. జనాల నుంచి ఇంత రెస్పాన్స్ వస్తుందని ఊహించలేదు అని అన్నారు.

# గామి నుంచి క్వెస్ట్ సాంగ్



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మోస్ట్ ఎవెయిటింగ్ మూవీ 'గామి' ప్రచార కార్యక్రమాలు జోరందుకున్నాయి. ఇప్పటికే ఫస్ట్లుక్, క్యారెక్టర్ పోస్టర్స్తో పాటు చిన్న టీజర్ని కూడా విడుదల చేశారు. ఇప్పుడు, మ్యూజికల్ జర్నీ టైం. మేకర్స్ ఫస్ట్ సింగిల్ గమ్యాన్నే పాటని విడుదల చేశారు. స్వీకర్ అగస్తీ స్కోర్ చేసిన 'గమ్యాన్నే' అఘోరా పాత్రలో నటించిన విశ్వక్ సేన్ తన వ్యాధికి మందు వెతకాలనే తపనతో కూడిన అన్వేషణకి సంబధించిన పాట. అతని వద్ద రూట్ మ్యాప్ ఉంది, నివారణను కనుగొనడానికి ఇది సాహసోపేతమైన ప్రయాణం. తనకి మానవ స్పర్శను అనుభవించలేని అరుదైన వ్యాధి వుంది. సనాపతి భరద్వాజ్ పాత్రుడు సాహిత్యం ఆకట్టుకుంది. ఈ పాట వాస్తవానికి వ్యాధి కారణంగా అతను పడే బాధను చూపుతుంది. సుగుణమ్మ, అనురాగ్ కులకర్ణి, స్వీకర్ అగస్తీల అద్భుత గానం మరింత ఆకర్షణీయంగా వుంది.

ఈ పాట ప్రయాణాన్ని చాలా ప్రభావవంతంగా వివరిస్తుంది, విశ్వక్ సేన్ భావోద్వేగాలను అద్భుతంగా పండించారు. హాంటింగ్ ఎఫెక్ట్ ఉన్న ఈ పాటను థియేటర్లలో చూసినప్పుడు మరింత ఎఫెక్టివ్ గా వుంటుంది. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్పై కార్తీక్ శబరీష్ నిర్మించిన ఈ చిత్రంలో వెరీ టాలెంటెడ్ చాందినీ చౌదరి కథానాయిక. ఈ సినిమాకు క్రౌడ్ ఫండ్ చేశారు. సెల్యులాయిడ్ దానిని అందజేస్తుంది.

# సరిపోదా శనివారం పవర్ ప్యాక్డ్ టీజర్

నేచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ సెకండ్ కొలాబరేషన్ లో రాబోతున్న పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం'. 'అంటే సుందరానికీ' చిత్రంలో నాని సాఫ్ట్ పాత్రలో కనిపించగా, ఈ చిత్రంలో మునుపెన్నడూ లేని యాక్షన్-ప్యాక్డ్ క్యారెక్టర్లో ఆశ్చర్యపరచబోతున్నారు. డివివి ఎంటర్టైన్మెంట్స్పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి భారీ బడ్జెట్తో భారీ కాన్వాస్తో ఈ ప్రాజెక్ట్ని నిర్మిస్తున్నారు. నానికి బర్త్ డే విషెస్ తెలువుతూ మేకర్స్ టీజర్ను విడుదల చేశారు. నాని పాత్ర ప్రత్యేక స్వభావాన్ని సూచించే సూర్య వాయిస్ఓవర్తో టీజర్ ప్రారంభమైంది, అతని పాత్ర పేరు సూర్య. ప్రతి మనిషిలాగే, హీరోకి కూడా కోపం వస్తుంది, కానీ అతను దానిని ప్రతిరోజూ చూపించడు. అతనిలో ఉన్న ప్రత్యేకత ఏమిటంటే, అతను జరిగిన సంఘటనలన్నింటినీ పేపర్పై వ్రాసి, శనివారాల్లో తనను ఇబ్బంది పెట్టేవారిని వేటాడడం ప్రారంభిస్తాడు. ఈ గ్లింప్స్ పోలీసుగా కనిపించిన సూర్య, నాని పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలపడంతో ముగుస్తుంది.

మొదటి నుంచి వివేక్ ఆత్రేయ తనదైన కాన్సెప్ట్తో సినిమాలు చేస్తూ తనదైన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఇప్పుడు తొలిసారిగా పక్కా కమర్షియల్ ఎంటర్టైనర్ చేస్తున్నారు. నాని క్యారెక్టర్ని ప్రెజెంట్ చేసిన విధానం, టీజర్ని కట్ చేసిన విధానం ఆకట్టుకున్నాయి. నాని క్యారెక్టర్ డిజైన్ చాలా ఫ్రెష్ గా ఉంది. అతను రగ్గడ్, స్టైలిష్ లుక్లో కనిపించారు. టీజర్లో డైలాగ్స్ లేకపోయినా అతని స్క్రీన్ ప్రెజెన్స్ అద్భుతంగా ఉంది. నానిలోని మాస్ డిస్ట్రాక్టివ్ ఎనర్జీ అందరినీ ఉర్రూతలూగిస్తుంది. అతను సిగరెట్ తాగే విధానం పాత్రకు డైనమిజాన్ని తీసుకొచ్చింది. వెనుక సీటులో అజయ్ ఘోష్ కూర్చొని వుండగా రిక్షా తొక్కే సన్నివేశం చాలా ఎట్రాక్టివ్ గా వుంది. యాక్షన్ బ్లాక్లు ఇంటెన్స్ గా వున్నాయి.



# ముఖ్య గమనిక

## ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు

శివిన్ ప్రొడక్షన్ పతాకంపై రాజశేఖర్, సాయి కృష్ణ సంయుక్తంగా నిర్మించిన చిత్రం ముఖ్యగమనిక. వేణు మురళీధర్. వి. దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో అల్లు అర్జున్ కజిన్ విరాన్ ముత్తంశెట్టి, లావణ్య సాహుకార జంటగా నటించారు. మిగతా పాత్రల్లో చిత్రం భాషా, ఆర్యన్ కృష్ణన్ తదితరులు నటించారు. ఈ చిత్రం సక్సెస్ మీట్ ను శనివారం నిర్వహించారు.

ఈ సంధర్భంగా దర్శకుడు వేణు మురళీధర్. వి. మాట్లాడుతూ... సినిమా విడుదలై మంచి రెస్పాన్స్ వచ్చింది. కొత్త కాన్సెప్ట్ తో తీసినందుకు కొత్త డైరెక్టర్ అయినా బాగా ఆదరిస్తున్నారు. కంటెంట్ బాగుంటే



తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారని మరొసారి రుజువైంది. అందుకే సీడెడ్ లాంటి చోట్ల థియేటర్స్ ను పెంచుతున్నాం. ఇది నాడెబ్యు మూవీ. గతంలో ఈగ అసిస్టెంట్ కెమెరా మెన్, బాహుబలికి సెంథిల్ దగ్గర చీఫ్ అసోసియేట్ గా చేశా. గత 16 ఏళ్లుగా సినీ పరిశ్రమలో వివిధ సినిమాలకి సినిమాటోగ్రాఫర్ పని చేశా. ఈ చిత్ర హీరో విరాన్ ఎంతో సహకరించారు. తొలి చిత్రం అయినా బాగా నటించారు. నన్ను ఈ సినిమాకి దర్శకుడిని చేసిన మా నిర్మాతలు రాజశేఖర్, సాయి కృష్ణ లకు ధన్యవాదాలు.

నిర్మాతలు రాజశేఖర్, సాయి కృష్ణ మాట్లాడుతూ... మా శివిన్ ప్రొడక్షన్ బ్యానర్ లో వచ్చిన తొలి సినిమా ఇది. మంచి కంటెంట్ వున్న సినిమా ఇది. మంచి అప్లాజ్ వస్తోంది. తొలి సినిమానే అయినా దర్శకుడు వేణు మురళీధర్ చాలా బాగా తీశారు. ఇక నుంచి మా బ్యానర్ లో ప్రతి సంవత్సరం ఒక సినిమా వస్తుంది. ఈ సినిమా ఇంత బాగ రావడానికి సహకరించిన టీమ్ మొత్తానికి కృతజ్ఞతలు. హీరోకి ధన్యవాదాలు. నటి ఆర్యన్ కృష్ణన్ మాట్లాడుతూ... ఈ సినిమా విజయం పట్ల చాలా సంతోషంగా వున్నాం. ఈ సినిమా కంటెన్ అందరికీ బాగా నచ్చుతుంది. టీమ్ అంతా ఎంతో డెడికేషన్ తో పనిచేసి ఈ సినిమా చేశాం. అందరూ చూసి సినిమాని సపోర్ట్ చెయ్యండి. ఈ సక్సెస్ మీట్ లో సంగీత దర్శకుడు కిరణ్ వెన్న, ఎడిటర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# వెన్నెల కిశోర్ నో అంటే చారి 111 చేసేవాడిని కాదు

మళ్ళీ మొదలైంది'తో దర్శకుడిగా పరిచయమైన టీజీ కీర్తి కుమార్... ఆ తర్వాత తీసిన సినిమా 'చారి 111'. 'వెన్నెల' కిశోర్ టైటిల్ రోల్ చేశారు. ఆయన సరసన సంయుక్తా విశ్వనాథన్ నటించారు. బర్కత్ స్టూడియోస్ పతాకంపై అదితి సోనీ నిర్మించిన ఈ సినిమా మార్చి 1న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆయనతో ఇంటర్వ్యూ... నేను సహాయ దర్శకుడిగా ఎవరి దగ్గర పని చేయలేదు. ఎడిటర్‌గా నా కెరీర్ స్టార్ట్ చేశా. విజువల్ కమ్యూనికేషన్ కోర్స్ చేశా. టీవీ కమర్షియల్స్, కార్పొరేట్ ఫిలిమ్స్ ఎడిట్ చేశా. కాలేజీ చదివేటప్పుడు పాకెట్ మనీ కోసం టీవీ సీరియల్స్ ఎడిటింగ్ కూడా చేశా. తర్వాత బెంగళూరు వెళ్లి యాడ్ ఫిల్మ్స్ ఎడిటింగ్ చేశా. కొన్ని యాడ్ ఫిల్మ్స్ కూడా డైరెక్ట్ చేశా. సుమారు పదేళ్లు యాడ్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఉన్నాను. ఆ తర్వాత హైదరాబాద్ వచ్చాను. దర్శకుడిగా నా తొలి సినిమా 'మళ్ళీ మొదలైంది'.



నేను దర్శకత్వం వహించిన 'మళ్ళీ మొదలైంది'లో 'వెన్నెల' కిశోర్ కమెడియన్ రోల్ చేశారు. ఆ సినిమా చేసేటప్పుడు 'చారి 111' ఐడియా చెప్పాను. ఆయనతో చాలా రోజుల నుంచి ఇటువంటి సినిమా చేయాలని అనుకుంటున్నాను. ఆయన స్క్రిప్ట్ సెండ్ చేయమని అడిగారు. నేరేషన్ ఇవ్వమనలేదు. స్క్రిప్ట్ చదివిన తర్వాత ఓకే చెప్పారు. చారి 111'కు ఇన్స్పిరేషన్ 'పింక్ పాంథర్', 'జానీ ఇంగ్లీష్' వంటి హాలీ వుడ్ ఫిలిమ్స్. నాకు అటువంటి సినిమాలు ఇష్టం. నేను వెన్నెల కిశోర్ ఫాన్. 'జానీ ఇంగ్లీష్' ఫిల్మ్ చూసినప్పుడు నేను ఇండస్ట్రీలోకి ఎంటరైతే ఆయనతో అటువంటి సినిమా తప్పకుండా చేయాలని అనుకున్నాను. నా ఫస్ట్ సినిమాలో ఆయన కమెడియన్ రోల్ చేశారు. తర్వాత ఆయనతో సినిమా చేశా. ఇటువంటి సినిమాలకు కాస్టింగ్ చాలా ఇంపార్టెంట్. నేను చెప్పిన సినిమాలు చూస్తే లీడ్ యాక్టర్లను మైండ్ లో పెట్టుకుని సినిమాలు చేసినట్టు ఉంటాయి. కిశోర్, మురళీ శర్మ గారిని మనసులో పెట్టుకుని ఈ సినిమా స్క్రిప్ట్ రాశా. తర్వాత విలన్, కాన్ఫ్లిక్ట్ ఇష్యూ వచ్చాయి. లేదండీ. సినిమా జానర్ వచ్చి స్పై యాక్షన్ కామెడీ ఫిల్మ్. ' జేమ్స్ బాండ్' చూస్తే స్పై యాక్షన్. 'జానీ ఇంగ్లీష్' చూస్తే... స్పై యాక్షన్ కామెడీ. నాది రెండో కేటగిరీ సినిమా. కిశోర్ గారిని మైండ్ లో పెట్టుకుని స్క్రిప్ట్ రాశా. ఆయన 'నో' అంటే ఈ ప్రాజెక్ట్ స్టార్ట్ అయ్యేది కాదు. తెలుగులో మెగాస్టార్ చిరంజీవి గారి 'రుద్రనేత్ర' ఉంది కదా! ఆ ఇన్స్పిరేషన్ తో మా సినిమాలో స్పై ఏజెన్సీకి 'రుద్రనేత్ర' అని పేరు పెట్టాను. 'చంటబ్బాయ్' సినిమాను మర్చిపోకూడదు. అందులో చిరంజీవి గారు డిటెక్టివ్. మా సినిమాలో హీరో స్పై రోల్. వెన్నెల కిశోర్ గారు బాస్ ను ఇరిటేట్ చేస్తారు.

# అమెరికా జార్జ్ వాషింగ్టన్ యూనివర్శిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పొందిన వీఎన్ ఆదిత్య

మనసంతా నువ్వే, నేనున్నాను వంటి ప్లెజంట్ లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ మూవీస్ రూపొందించి టాలీవుడ్‌లో దర్శకుడిగా తనకంటూ ఓ ప్రత్యేకత సంపాదించుకున్నారు వీఎన్ ఆదిత్య. దాదాపు పాతికేళ్లుగా సినీ పరిశ్రమలో తన ప్రస్థానాన్ని సాగిస్తున్న వీఎన్ ఆదిత్యకు అమెరికాలోని జార్జ్ వాషింగ్టన్ యూని వర్శిటీ ఆఫ్ పీస్ నుంచి గౌరవ డాక్టరేట్ దక్కింది. బెంగళూర్‌లో జరిగిన అంత ర్జాతీయ పీస్ కాన్ఫరెన్స్ లో అమెరికా జార్జ్ వాషింగ్టన్ యూనివర్శిటీ ఆఫ్ పీస్ వివిధ రంగాలలోని ప్రముఖులకి గౌరవ డాక్టరేట్ లను ప్రదానం చేసింది. అందులో సినిమా రంగం నుండి దర్శకుడు వీఎన్ ఆదిత్య డాక్టరేట్ అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నీతి ఆయోగ్ ఐఈఎస్ సలహాదారు శివప్ప, సెక్రటరీ జనరల్




డాక్టర్ శ్రీనివాస్ ఏలూరి, జార్జ్ వాషింగ్టన్ యూనివర్శిటీ ఆఫ్ పీస్ డైరెక్టర్ నీలమణి, నేషనల్ కమిషన్ సభ్యుడు దినేష్ గురూజీ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ – ఈ డాక్టరేట్ గౌరవాన్ని మా అమ్మగారికి అంకితం ఇస్తున్నా. నేను సినీ రంగంలో కాకుండా విద్యారంగంలో ఉన్నతస్థాయిలో ఉండాలని అమ్మ కోరుకుంది. నేను ఇష్టపడిన సినిమా రంగంలో డాక్టరేట్ పొందడం నాకే కాదు అమ్మకు కూడా సంతోషాన్ని ఇచ్చే విషయం. నాకు గౌరవ డాక్టరేట్ అందించిన అమెరికా జార్జ్ వాషింగ్టన్ యూనివర్శిటీ ఆఫ్ పీస్ వారికి కృతజ్ఞతలు చెబుతున్నా. అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు చిత్ర పరిశ్రమ నుంచి పలువురు శుభాకాంక్షలు చెబుతున్నారు.

# సస్పెన్స్ డ్రామా థ్రిల్లర్ బహుముఖం టీజర్

యంగ్ ట్యాలెంటెడ్ హర్షివ్ కార్తీక్ ప్రధాన పాత్రలో నటించడంతో పాటు రచన, నిర్మాణం, దర్శకత్వం వహించిన చిత్రం బహుముఖం. గుడ్, బ్యాడ్ ది యాక్టర్ అనేది ట్యాగ్‌లైన్. ఈ సస్పెన్స్ డ్రామా థ్రిల్లర్ అట్లాంటా, మాకాన్, కాంటన్ జార్జియా, పరిసర ప్రాంతాలలో అనేక



ప్రదేశాలలో చిత్రీకరించారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ను విడుదల చేయడం ద్వారా మేకర్స్ ఇటీవలే ప్రచార కార్యక్రమాలను ప్రారంభించారు, దీనికి అద్భుతమైన స్పందన వచ్చింది. ఈరోజు చిత్ర టీజర్ను గ్రాండ్ గా లాంచ్ చేశారు. నిర్బంధ కేంద్రంలో కొన్నేళ్ళు గడిపిన తర్వాత, తన్వీర్ తన కౌన్సెలింగ్ సెషన్లలో భాగంగా ప్రతి నెలా సైకోథెరపిస్ట్ దిశను కలుస్తాడు. నటుడిగా తన, తన తల్లి కలను కొనసాగించడానికి ఆమె నుండి సహాయం కోరతాడు. అయినప్పటికీ, తన చుట్టూ ఉన్న వ్యక్తులకు ముప్పు కలిగించే టెర్రిఫిక్ సీక్రెట్స్ తనకి తెలుసు. థ్రిల్లింగ్ రివీల్లు, కథలో ఊహించని మలుపులతో ఈ ఉత్కంఠభరితమైన డ్రామాలో కథ ప్రేక్షకులని అందులో లీనం చేస్తుంది. టీజర్ని బట్టి చూస్తే సినిమాకు బహుముఖం అనే టైటిల్ యాప్ట్. ఈ వీడియో కథానాయకుడి వివిధ షేడ్స్ చూపిస్తుంది. హర్షివ్ కార్తీక్ ప్రధాన పాత్రలో ఆకట్టుకున్నాడు. అతను రచన, దర్శకత్వంతో సహా ఇతర విభాగాలను కూడా అద్భుతంగా నిర్వహించాడు. స్వర్ణిమా సింగ్, మరియా మార్టినోవా తమ పాత్రలలో చక్కగా రాణించారు.



# న్యూ స్టైలిష్ లుక్ లో సంజోష్

సంజోష్ గతంలో రాజేంద్రప్రసాద్ గారి లాంటి విలక్షణ నటుడితో బేవర్స్ సినిమాలో నటించారు. ఆ సినిమాలోని తల్లి తల్లి నా చిట్టి తల్లి పాట ఇప్పటికీ ఎప్పటికీ మంచి ఆదరణ ఉన్న పాట. ఇప్పుడు తన రెండో సినిమాగా సోదరా సినిమాలో నటిస్తున్నారు. ఇప్పటికే ఆ సినిమాకు సంబంధించిన రెండు పాటలు ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. అతి త్వరలో సోదరా సినిమాని ప్రేక్షకులు ముందు తీసుకొస్తున్నారు మేకర్స్. ఈ సినిమాలో సంజోష్ బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు గారితో స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. అదే ఊపులో ఇంకొక రెండు ప్రాజెక్టులు ఒప్పుకున్నట్టుగా వార్తలు హల్చల్ చేస్తున్నాయి. ఈ యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరో తన తదుపరి చిత్రాలకు కథలు ఎలా ఎంచుకోబోతున్నాడు ప్రేక్షకులకు ఎలా దగ్గరవబోతున్నాడు అనేది వేచి చూడాల్సిందే.


**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**